ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

12.6.2025 గురువారం Thursday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 14 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Siddipet Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789




## సర్కారు సంచలన నిర్ణయం

సర్కార్ బడుల్లోనూ కేజీ చదువులు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

02



## టెట్ హాల్ టికెట్లు విడుదల

18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు

02

## మళ్లీ పెరిగిన పుత్తడి ధరలు



02

## కాళేశ్వరంపై అసలు విషయాలు

# బయట పెడతా

### రెండు రోజుల్లో మీడియా సమావేశం

### కాంగ్రెస్‌లోకి కేసీఆర్‌ను రానివ్వను



- తెలంగాణకు ప్రథమ శత్రువు కేసీఆర్ కుటుంబమే
- తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ప్రధాన అడ్డంకి
- హైదరాబాద్‌కు వచ్చాక మంత్రులకు శాఖలు
- మీడియా చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**తానున్నంత వరకూ కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. రాష్ట్రానికి కేసీఆర్ కుటుంబమే ప్రధాన శత్రువు అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరిగిన మంత్రివర్గ విస్తరణపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టం చేశారు. అలాగే కొత్తమంత్రులకు శాఖల కేటాయింపుపై ఎలాంటి చర్చ చేయలేదన్నారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు.**

**న్యూఢిల్లీ, జూన్ 11:** తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు.

మిగతా 2 లో



### కేబినెట్ నిర్ణయం మేరకే

# కాళేశ్వరం

### వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం

- త్వరగా నిర్మించేందుకు కమిషన్ ఏర్పాటు
- వ్యాప్కోస్ సూచన మేరకు స్థల మార్పు
- ప్రాజెక్టుపై అన్ని అంశాలతో కూడిన బుక్ అందజేత
- 50 నిముషాల పాటు విచారించిన కమిషన్
- ఓపెన్ కోర్టు కాకుండా ఇండోర్‌లో విచారణ
- కమిషన్ ముందు సుదీర్ఘంగా వివరణ ఇచ్చిన కేసీఆర్

**హైదరాబాద్, జూన్ 11:** క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే కాళేశ్వరం ఆనకట్టల నిర్మాణం జరిగిందని మాజీ కేసీఆర్ జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు స్పష్టం చేశారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే స్థల మార్పు చేసి, నిర్మాణం జరిగిందని.. అందుకు అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ

మిగతా 2 లో

## ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపు

- వివేక్‌కు కార్మిక, మైనింగ్..
- అడ్లూరికి సంక్షేమం..
- శ్రీహరికి క్రీడలు, యువజనం

04





## మంగ్లీ అరెస్ట్

- బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యం
- రిసార్టుపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు
- 48 మందికి గంజాయి పరీక్షలు.. 9 మందికి పాజిటివ్

02

# అవి పెద్ద స్కాములు

### కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం



- కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు
- ఎంతటి వారున్నా వదలం: పొంగులేటి

**ములుగు, జూన్ 11 :** గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో


మిగతా 2 లో

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

02





## కుల పెద్దల ధనదాహానికి.. 'వార్త' విలేకరి బలి!

చౌలమద్ది 'గుడేటికాపు' కుల సంఘ పెద్ద దాష్టీకం

.. వివరాలు 6లో

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తేయండి

## హైకోర్టును ఆశ్రయించిన నలుగురు అభ్యర్థులు

**హైదరాబాద్, జూన్ 11 :** తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టును పలువురు ఆశ్రయించారు. ఈ మేరకు నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్మూల్యాంకనం చేయాలని లేదా మ-రోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీ-జీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపి-కై-న అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది. గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. బుధవారం విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపి-కై-న అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

# సర్కార్ బడుల్లోనూ కేజీ చదువులు

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, జూన్ 11:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనూ ప్రైవేట్ తరహాలో ఎల్‌కేజీ చదువులు అందుబాటులోకి రానున్నాయి. వాటికి దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే క్రమంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా... ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది. దీంతో ఎంపికచేసిన పలు పాఠశాలల్లో ఈ తరగతులు వెంటనే అమల్లోకి రానున్నాయి. దీంతో తల్లిదండ్రులకు కూడా భరోసా ఏర్పడనుంది.

# టెట్ హాల్ టికెట్లు విడుదల

**హైదరాబాద్, జూన్ 11 :** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ హాల్‌టికెట్లు విడుదలయ్యాయి. జూన్ 18 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం సాయంత్రం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు జర్నల్ నంబర్, పుట్టిన తేదీని ఎంటర్ చేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. నిర్ణీత తేదీల్లో ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు సెషన్- 1; మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు రెండో సెషన్ పరీక్షలు జరుగుతాయి. జూన్ 18, 19, 24 (మొదటి షిఫ్టు), 28, 29, 30 తేదీల్లో పేపర్ -2 పరీక్షలు జరగనుండగా.. జూన్ 20, 23, 24 (రెండో షిఫ్టు), 27 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 15 నుంచి 30 తేదీ వరకు -టె-ట్‌కు దరఖాస్తులు ఆహ్వానించగా 1.83లక్షల దరఖాస్తులు వచ్చాయి. పేపర్ 1కు 63,261మంది, పేపర్-2కు 1,20,392మంది దరఖాస్తు చేసుకోగా.. రెండు పేపర్లకు దరఖాస్తు చేసినవారు 15వేల మంది వరకు ఉన్నట్లు- అధికారులు పేర్కొన్నారు.

# మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి

**రంగారెడ్డి, జూన్ 11 :** సింగర్ మంగ్లీ బర్త్‌డే పార్టీలో విదేశీ మద్యం, గంజాయి లభ్యమయ్యాయి. పుట్టినరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లి శివారులోని రిసార్టులో స్నేహితులకు మంగళవారం రాత్రి ఆమె పార్టీ ఇచ్చారు. ఈ వేడుకలకు సుమారు 50 మంది వరకు మంగ్లీ కుటుంబ సభ్యులు, స్నేహితులు హాజరయ్యారు. వీరిలో సినీ పరిశ్రమకు చెందిన వారు కూడా ఉన్నట్లు సమాచారం. ఈక్రమంలో రాత్రి 2 గంటల సమయంలో ఎస్‌వోటీ పోలీసులు రిసార్టుపై దాడులు చేశారు. పార్టీకి వచ్చిన వారిలో 48 మందికి గంజాయి పరీక్షలు నిర్వహించగా 9 మందికి పాజిటివ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీపై కేసు నమోదు అయింది. అనుమతి లేకుండా బర్త్‌డే పార్టీ నిర్వహించిన కారణంతో పోలీసులు ఆమెపై కేసు నమోదు చేశారు. మంగ్లీ తన పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం రాత్రి చేవెళ్ల త్రిపుర రిసార్ట్‌లో తన స్నేహితులకు పార్టీ ఇచ్చారు. ఈ పార్టీకి చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సెలెబ్రిటీలు కూడా వెళ్లారు. దివి, కాసర్ల శ్యామ్, రచ్చ రవి, సింగర్ ఇంద్రావతి పార్టీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో పోలీసులు రిసార్ట్‌పై దాడులు నిర్వహించారు. దామోదర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుంటూ పట్టుబడ్డాడు. పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ మద్యాన్ని సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతి లేకుండా డీజే ప్లే చేసినందుకు డీజేను సీజ్ చేశారు. అనుమతి లేకుండా బర్త్ డే పార్టీ నిర్వహించినందుకు మంగ్లీపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగ్లీతో పాటు త్రిపుర రిసార్ట్ జీఎం శివరామకృష్ణపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు.

# మళ్లీ పెరిగిన పుత్తడి ధరలు

**న్యూఢిల్లీ, జూన్ 11:** వరుసగా మూడు రోజుల పాటు తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు బుధవారం తిరిగి భారీగా పెరిగాయి. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న ఆందోళలతో పాటు- ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రపంచ వాణిజ్య పరిస్థితులు బంగారం, వెండి వంటి లోహాల ధరలపై భారీగా ప్రభావితం చేస్తోంది. ఈ నేపథ్యంలో నేడు హైదరాబాద్ లో బంగారం ధరల విషయానికి వస్తే.. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములు రూ. 820 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 98,400 వద్ద ట్రేడ్ అవుతుంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.750 పెరిగి 10 గ్రాములకు ధర రూ. 90,200గా, 18 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) రూ.610 పెరిగి రూ. 73,190 వద్ద ట్రేడ్ అవుతుంది. ఇది ఇలా ఉండగా బంగారం ధరలు భారీగా పెరిగిన వెండి ధరలలో మాత్రం ఎటువంటి మార్పు లేకపోవడం సంతోషకరమైన విషయం. హైదరాబాద్ లో కేజీ వెండి ధర నిన్నటి ధరలో ఎటు-వంటి తేడా లేకుండా రూ. 1,19,000 వద్ద ట్రేడ్ అవుతోంది.

# కాంగ్రెస్‌లోకి కేసీఆర్‌ను రానివ్వను

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించలేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు. అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రువులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ లేదని స్పష్టం చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు- తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచుకోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి



తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు. రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెడీగా ఉన్నట్లు తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు. కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు. నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని.. ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని.. తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండిపడ్డారు. తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు. తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని.. 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు. నక్సలిజానికి అంతం ఉండదని.. సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కేబినేట్ నిర్ణయం మేరకే కాళేశ్వరం

మొదటి పేజీ తరువాయి

ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు. విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు- కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కమిషన్‌కు కేసీఆర్ పలు డాక్యుమెంట్లను అందించారు. మొదట దైవసాక్షిగా వాస్తవాలు చెబుతానని కేసీఆర్ చేత ప్రమాణం చేయించిన కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్. మొత్తం 18 ప్రశ్నలను ఘోష్ అడిగారు. రీ ఇంజనీరింగ్, కార్పొరేషన్ ఏర్పాటు-, కేబినెట్ ఆమోదంపై కమిషన్ ప్రశ్నలు వేసింది. రీ ఇంజనీరింగ్ చేయడానికి ప్రధాన కారణాలను కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. ప్రతిదీ కేబినెట్ ఆమోదంతో జరిగిందని కేసీఆర్ వివరణ ఇచ్చారు. కేబినెట్ ఆమోదంతోనే ప్రభుత్వం అన్ని నిర్ణయాలు తీసుకుందన్నారు. స్థల మార్పు నీటి లభ్యత, కాళేశ్వరం నిర్మాణంపై వ్యాప్కోస్ నివేదిక ఇచ్చిందని కమిషన్‌కు చెప్పారు. లైఫ్ లైన్ కాళేశ్వరం పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు. అందులో కాళేశ్వరం ఉద్దేశ్యాలను వివరించారు. నిధుల సమీకరణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని.. బ్యారేజీల్లో నీటి నిలువ అనేది ఇంజనీర్లు తీసుకునే నిర్ణయం తనకు సంబంధం లేదని కేసీఆర్ వెల్లడించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ కోసం మీరేమైనా ఆదేశాలు ఇచ్చారా అని కమిషన్ ప్రశ్నించగా... తాను అలాంటి ఆదేశాలు ఇవ్వలేదని.. బ్యారేజీలు నీటిని ఎత్తిపోయడానికి నిర్మించినవి అని కేసీఆర్ సమాధానమిచ్చారు. ప్రాజెక్ట్ లొకేషన్ మార్పు నిర్ణయం ఎవరిది అంటూ కమిషన్ మరో ప్రశ్న సంధించింది. లొకేషన్ ఎందుకు మార్చాల్సి వచ్చిందో కేసీఆర్ సుదీర్ఘంగా వివరించారు. సీడబ్ల్యూసీ తుమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదని చెప్పిందని.. వ్యాప్కోస్ సర్వే చేసి నివేదిక ఇచ్చిందన్నారు. టెక్నికల్ టీమ్ మూడు బ్యారేజీలు నిర్మించాలని చెప్పిందన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర అంగీకరించలేదని చెప్పారు. టెక్నికల్ టీమ్ ఇచ్చిన నివేదిక మేరకు లోకేషన్ మార్పు జరిగిందన్నారు. నిర్ణయాలన్నీ కేబినెట్ ఆమోదంతోనే జరిగాయని కేసీఆర్ చెప్పారు. విచారణ ముగిసిన తర్వాత బీఆర్కే భవన్ ముందు కార్యకర్తలకు కెసిఆర్ అభివాదం చేశారు. అనంతరం అక్కడ నుంచి కేసీఆర్ వెళ్లిపోయారు. కాగా.. కాళేశ్వరం విచారణలో భాగంగా బుధవారం సిద్ధిపేటలోని ఫాంహౌస్ నుంచి హైదరాబాద్‌లోని బీఆర్కే భవన్‌కు కేసీఆర్ చేరుకున్నారు. విచారణ నిమిత్తం లోపలికి వెళ్లిన కేసీఆర్ తనకు జలుబు ఉందని కమిషన్‌కు చెప్పారు. ఈ క్రమంలో విచారణ విషయంలో కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసీఆర్ ఓపెన్ కోర్టు విచారణను రద్దు చేసింది. కేసీఆర్ అనారోగ్యం కారణంగా బహిరంగ విచారణను రద్దు చేసిన కమిషన్.. ఇండోర్‌లో ముఖాముఖిగా మాజీ



సీఎంను విచారించారు. ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

## పల్లాకు కేసీఆర్ పరామర్శ

**హైదరాబాద్, జూన్ 11:** ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ పరామర్శించారు. కాలు జారి కిందపడటంతో గాయపడి సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో పల్లా చికిత్స పొందుతున్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్‌తో పాటు- మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పలువురు భారాస నేతలు పల్లాను పరామర్శించిన వారిలో ఉన్నారు. కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత కేసీఆర్ నేరుగా యశోదా ఆస్పత్రికి బయలుదేరి వెళ్లారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ పరామర్శించారు. కేసీఆర్ కాళేశ్వరం విచారణ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి సిద్దిపేటలోని ఫాంహౌస్‌కు వెళ్లారు. అయితే అక్కడ ప్రమాదవశాత్తు



ఎమ్మెల్యే జారి పడ్డారు. ఈ క్రమంలో ఆయన తుంటి ఎముకలో గాయమైంది. వెంటనే ఆయనను హుటాహుటిన అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి చికిత్స పొందుతున్నారు.

# కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పెద్ద స్కామ్‌లు

- ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థ బలోపేతం
- కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు
- ఎంతటి వారున్నా వదలం: పొంగులేటి

**ములుగు, జూన్ 11 :** గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేంద్ర కమిషన్ రిపోర్ట్ వచ్చాక చట్టపరమైన చర్యలు తప్పవని, ఎంత పెద్దవాళ్లు ఉన్నా వదలబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే.. అందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయన్నారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని పొంగులేటి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు అంశాల్లో దోచుకోవడం పెట్టుకున్నారు. కాళేశ్వరాన్ని ఎనిమిదవ వింతగా చూపించారు. గొప్ప ప్రాజెక్టుగా చెప్పిన కాళేశ్వరం వాళ్లున్న (బీఆర్ఎస్) సమయంలోనే కూలిపోయింది. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ ఉత్తమ్ కుమార్ రెడ్డిలు కాళేశ్వరంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కాపాడే ప్రయత్నం చేశారు. కాళేశ్వరం



ప్రాజెక్టు కూలిపోవడానికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేసారు. రాష్ట్ర సంస్థలతో విచారణ జరిపితే పొలిటికల్, తప్పుడు ప్రచారాలు జరుగుతాయని కేంద్ర సంస్థతో విచారణ చేపట్టారు. కాళేశ్వరం నిర్మాణంలో ఉన్న లోపాలు బయటపడ్డాయి. ప్రాజెక్టు పేరుతో పింక్ కలర్ కుట్రని ఛేదించేందుకు కమిషన్‌ని నియమించింది. కేంద్ర సంస్థ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా జడ్జితో కమిషన్ వేసి పూర్తి వివరాలు తెలుసుకుంటూ ఉంటే.. దాన్ని తప్పు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. తనకు తాను తెలంగాణ జాతిపితగా చెప్పుకునే పెద్ద మనిషి కూడా విచారణ హాజరు కావాల్సి వచ్చిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. 'కమిషన్ రిపోర్టు ఆధారంగా వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయి. పేదోడు సొమ్ము తిన్న వాళ్లు ఎంత పెద్ద వాళ్లు ఉన్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. కాళేశ్వరం విచారణలో ఎలాంటి రాజకీయ కక్ష వేధింపులు ఉండవు. కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగానే ఇందులో ఎవరి పాత్ర ఉంటే వారిపైనే చర్యలు ఉంటాయి. మిషన్ భగీరథలో దోచుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడికక్కడ భూములు అమ్ముకున్నారు. ఒక్కదాని తర్వాత మరొక దానిపై విచారణలు ఉంటాయి. ఇప్పుడు కాళేశ్వరంపై విచారణ కొనసాగుతుంది. వీటన్నింటితోటే ముడిపడిన అంశం ఫోన్ టాపింగ్. అందులో కూడా విచారణ జరుగుతుంది. అసలైన దోషులు ఎవరో త్వరలోనే తేలుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
12 జూన్ 2025
హైదరాబాద్


# పరిశ్రమలకు బీఆర్ఎస్ మోకాలడ్డు

- గద్వాలలో ఇథనాల్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం దుర్మార్గం
- అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు
- పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**హైదరాబాద్, జూన్ 11:** తెలంగాణలో పరిశ్రమలు ఏర్పాటు కాకుండా భారాస కుట్రలు చేస్తోందని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. యువతకు ఉపాధి అవకాశాలు దొరక్కుండా చేయాలన్నదే వారి దుర్మార్గపు ఆలోచన అని మండిపడ్డారు. గద్వాలలో ఇథనాల్ కంపెనీని అడ్డుకోవడం వెనక బీఆర్ఎస్ ఉందన్నారు. 2025-26 నాటికి పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలపాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా పెద్ద ధన్వాడలో కేంద్రం నిర్ణయం మేరకే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటవుతోంది. భూములను పరిశ్రమ యాజమాన్యమే కొనుగోలు చేసింది. నిర్మాణం పూర్తి చేసి ఉత్పత్తి ప్రారంభమైతే యువతకు ఉద్యోగాలు వచ్చి ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. భారాస మాత్రం రాజకీయ ఎజెండాతో ఫ్యాక్టరీ ఏర్పాటును అడ్డుకుంటోంది. గత ఓటమి నుంచి భారాస గుణపాఠం నేర్చుకుని రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని శ్రీధర్‌బాబు అన్నారు. ఇకపోతే ఏడాదిన్నరలో రాష్ట్రానికి రూ.3లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్షన్నర ఉద్యోగాలు కల్పించాం. పరోక్షంగా మరో లక్ష మంది ప్రయోజనం పొందుతున్నారు. పెట్టుబడులన్నీ కార్యరూపం దాలిస్తే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదని భారాస కలవరపడుతోంది. పరిశ్రమల ఏర్పాటుకు ఆటంకాలు సృష్టిస్తూ భారాస నేతలు రైతులను రెచ్చగొడుతున్నారు. అరాచకం సృష్టించాలని చూస్తే ప్రభుత్వ యంత్రాంగం చూస్తూ ఊరుకోదని మంత్రి శ్రీధర్ బాబు ఘాటుగా హెచ్చరించారు. యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తే వారే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# రాజగోపాల్ రెడ్డి అభిమానుల ఆందోళన

## మంత్రి పదవి రాకపోవడంపై నిరసనలు

## పదవులకన్నా ప్రజలే ముఖ్యమన్న రాజగోపాల్

**నల్గొండ, జూన్ 11:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో ఆయన అభిమానులు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తీరుపై మండిపడ్డారు. కావాలనే పదవి రాకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో చండూరులో ఇద్దరు యువకులు వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుంటే.. తాము వాటర్ ట్యాంక్‌పై నుంచి దూకేస్తామంటూ వారు బెదిరించారు. దీంతో స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వాటర్ ట్యాంక్ వద్దకు చేరుకుని.. వారిని కిందకు దింపేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు తనకు మంత్రి పదవి రాకపోవడంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. కొత్తగా మంత్రి పదవులు పొందిన ఎమ్మెల్యేలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఆయన ఏమన్నారంటే.. తెలంగాణ కేబినెట్‌లో నూతనంగా నియమితులైన మంత్రులను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ప్రజలకు సేవ చేయడంలో వారికి సంపూర్ణ విజయం కోరుకుంటున్నాను. నాకు రాజకీయాలు అంటే పదవులు గానీ, అధికారాలు గానీ కాదు. ప్రజల పట్ల నా నిబద్ధత, తెలంగాణ పునర్నిర్మాణం పట్ల నా కలలే నాకు ప్రేరణగా నిలిచాయి. అదే కారణంగా నేనే తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాను. ఈ రోజు నేను మంత్రిగా లేక పోయినా, పార్టీని బలపరిచే ప్రయత్నాల్లో, ప్రజల మద్దతుతో ముందుకు సాగుతాను. ప్రజల సమస్యలు వినడంలో, వారి హక్కుల కోసం పోరాడడంలో, వారి గొంతుకను ప్రభుత్వం వరకు తీసుకెళ్లడంలో నేను ఎప్పటికీ ముందుంటాను. నా రాజకీయ ప్రయాణం ఇక్కడితో ఆగదు. కొన్నిసార్లు, పదవి లేకుండానే ప్రజల మధ్య పని చేసే అవకాశం ఎంతో శక్తివంతంగా మారుతుంది. అదే మార్గాన్ని నేను ఎంచుకున్నానన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను ఇటీ-వల పునర్వ్యవస్థీకరించారు. ఈ నేపథ్యంలో ముగ్గురు కొత్త వారికి ఆ కేబినెట్‌లో చోటు కల్పించారు. అయితే ఈ కేబినెట్‌లో తమకు చోటు దక్కుతోందంటూ పలువురు సీనియర్ ఎమ్మెల్యేలు ఆశించారు. కానీ వారికి చోటు దక్కలేదు. ఈ నేపథ్యంలో వారంతా తీవ్ర నిరాశ చెందారు. ఆ క్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యురాలు మీనాక్షి నటరాజన్‌తోపాటు- మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు.. సదరు ఆశావాహుల ఇళ్లకు వెళ్లి బుజ్జగించిన సంగతి తెలిసిందే. ఇక ఈ జాబితాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఉన్నారు. ఆయన కూడా తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆయన్ని సైతం పార్టీ పెద్దలు బుజ్జగించినట్లు- సమాచారం. అదీకాక రేవంత్ రెడ్డి కేబినెట్‌లో పలువురు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు ఉన్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణాల దృష్ట్యా వివిధ వర్గాల వారికి ఈ కేబినెట్‌లో చోటు- కల్పించాలని పార్టీ అధిష్టానం నిర్ణయించింది. అందులోభాగంగా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురికి కేబినెట్‌లో చోటు- కల్పించింది. ఇంకోవైపు రేవంత్ రెడ్డి కేబినెట్‌లో మరో మూడు మంత్రి పదవులను భర్తీ చేయాల్సి ఉంది. వాటిని భవిష్యత్తులో భర్తీ చేసే అవకాశముందని పార్టీ వర్గాల్లో ఒక చర్చ అయితే నడుస్తోంది.

# ముగ్గురు కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

## వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖలు

## అడ్లూరికి సంక్షేమం..

## శ్రీహరికి క్రీడలు, యువజనం

హైదరాబాద్,జూన్11(ఆర్ఎన్ఎ): తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయించారు. ఇటీవల ప్రమాణం చేసిన ముగ్గురు మంత్రులకు శాఖలుకేటాయించారు. సిఎం రేవంత్ ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న తరవాత ఈ కేటాయింపు జరిగింది. గడ్డం వివేక్‌కు కార్మిక,మైనింగ్ శాఖలు.. అలాగే వాకాటి శ్రీహరికి పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖలు, అడ్లూరు లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను కేటాయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుందని సమాచారం. ఈ ఉత్తర్వులు జారీ చేసే ముందు సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రుల శాఖ కేటాయింపుపై వీరిద్దరు చర్చించినట్లు- తెలుస్తోంది. ఒక్కో మంత్రికి రెండేసి శాఖలు చొప్పున కేటాయించాలనే ప్రతిపాదనను సీఎస్‌కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసినట్లు- సమాచారం. జూన్ 8వ తేదీ ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి.. తన కేబినెట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ఈ సందర్భంగా కేబినెట్‌లోకి కొత్తగా ముగ్గురు ఎమ్మెల్యేలు గడ్డం వివేక్ (చెన్నూరు), వాకాటి శ్రీహరి (మక్తల్), అడ్లూరి లక్ష్మణ్ (ధర్మపురి) మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే వారికి శాఖలు కేటాయించలేదు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీ పర్యటనలో భాగంగా మంత్రులకు శాఖ కేటాయింపుపై పార్టీ అధిష్టానంతో చర్చించారు. అలాగే రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం మంగళవారం న్యూఢిల్లీ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పదవుల కేటాయింపుపై పార్టీ అగ్రనేతలతో ఉత్తమ్ సైతం చర్చించినట్లు తెలుస్తుంది. అనంతరం కొత్త మంత్రుల శాఖల కేటాయింపు అంశం ఒక కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

# కాళేశ్వరంతో కరువును తరిమిన నేత

- తెలంగాణ దాహాన్ని తీర్చిన దార్శనికుడు
- ఇరిగేషన్‌పై కేసీఆర్‌కున్న అవగాహన మరెవ్వరికీ లేదు
- విచారణల పేరుతో కేసీఆర్ వెంట్రుక కూడా రేవంత్ రెడ్డి పీకలేడు
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జూన్ 11:** కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రం కరువుకు, దాహానికి శాశ్వత పరిష్కారం చూపించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ బలం, జీవన దృక్కోణాన్ని అర్థం చేసుకోవడానికి జోకర్ కాంగ్రెస్ నాయకులకు జీవితకాలం కూడా చాలదు. అల్ప మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ నాయకులు వందజన్మలు ఎత్తినా కూడా కేసీఆర్ సాధించిన విజయాల్లో పదవంతైనా సాధించలేరు అని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వెంట్రుకను కూడా పీకలేడని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ కాళేశ్వరం విచారణకు హాజరయిన సందర్భంగా, బీఆర్కే భవన్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ అంటే ఒక చరిత్ర.. ఇరిగేషన్ విషయంలో కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటే.. హనుమంతుడి ముందు కుప్పిగంతులు లాంటిది. ఇరిగేషన్ మీద కేసీఆర్‌కు ఉన్న అవగాహన బహుషా ఈ దేశంలోని సమకాలీన రాజకీయ నాయకులలో ఎవరికి ఉండదు. చివరకు ధర్మం, న్యాయమే గెలుస్తది. తెలంగాణను సాధించిన నాయకుడిగా, సస్యశ్యామలం చేసిన నాయకుడిగా కేసీఆర్ పేరు చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతది అని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ జీవితం ఒక చరిత్రగా నిలిచిపోతుంది అని కొనియాడారు. గత ప్రభుత్వాలు 60 ఏళ్లలో చేయలేని అనేక కార్యక్రమాలను కేసీఆర్ విజయవంతంగా సాధించారు. ప్రజాస్వామ్య పోరాటంతో, తెలంగాణ ఆర్తితో తెలంగాణ కోసం, కేవలం తెలంగాణ కోసమే కేసీఆర్ పనిచేశారు. ఉద్యమం ద్వారా కోట్లాది మందికి స్వరాష్ట్ర ఆశయాన్ని అందించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి కూలగొట్టడానికి వచ్చాడు తప్ప కట్టడానికి రాలేదు. విధ్వంసకర మైన ఆలోచనలతో పేదల ఇండ్లు కూలగొట్టడం, ప్రాజెక్టులను కూలగొట్టడం.. రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులు తప్ప ఈ సన్నాసికి ఏం చేతకాదు అని అర్థమైతుందని ఘాటు విమర్శలు చేశారు. వంద జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడికి కేసీఆర్ గొప్పతనం అర్థం కాదు. రేవంత్ రెడ్డి గురువు, ఆయన జేజమ్మతో గొడవ పడి ఇక్కడ నుండి తరిమిన వాడే కేసీఆర్. రేవంత్ రెడ్డి అనే చిల్లరగాడు ఏం చేసినా, ఆయన ప్రభుత్వం ఏం చేసినా కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేడు. రేవంత్ రెడ్డిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేదాకా వెంటాడుతాం అని కేటీఆర్ తేల్చిచెప్పారు. ఈ చిల్లర రాజకీయాలను పట్టించుకోవద్దని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఆరు గ్యారెంటీలు, 420 హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉండాలి. రేవంత్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో బట్టలిప్పి నిలబెట్టే రోజులు వస్తాయి. రేవంత్ రెడ్డి లాంటి చిల్లర నాయకుడికి కేబినెట్ అంటే అర్థం కాదు.. కేబినెట్ ఎట్ల పని చేస్తదో తెలియదు. రైతుల ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం ఆయనకు. విచారణల పేరిట రేవంత్ రాక్షసానందం పొందుతున్నారు. నిజం నిలకడగా తేలుతుంది. కొన్ని రోజులు కాళేశ్వరం అని, ఫోన్ ట్యాపింగ్ అని, ఈ ఫార్ములా అని డ్రామాలు ఆడుతున్నారు. మంత్రి వర్గ విస్తరణ చేయలేని సీఎం..చివరకు శాఖలు కేటాయించు కోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణను తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను కమిషన్ ముందు నుంచో బెడితే నీకు పైశాచిక ఆనందం వస్తుంది కానీ.. ఆయన ఖ్యాతి ఇసుమంత కూడా తగ్గదు అని కేటీఆర్ అన్నారు. ఆయన ఎప్పటికీ తెలంగాణ కోసం ప్రాణాన్ని పణంగా పెట్టిన ధీరుడే.. మీరంతా సూర్యుడిని అరచేత్తో ఆపాలనుకునే మూర్ఖులే! అని మండిపడ్డారు. బ్యాగులు మోసే మీకు భగీరథ ప్రయత్నాలు అర్థం కావడానికి ఎన్ని జన్మలైనా సరిపోవు. తెలంగాణ కన్నీళ్లు తుడిచిన కాళేశ్వరాన్ని అర్థం చేసుకోవడానికి మీ తెలివి సరిపోదు! ఎప్పటికీ చరిత్రలో నిలిచిపోయే వాస్తవం.. తెలంగాణని తెచ్చింది కేసీఆర్ నాయకత్వం.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం! అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. చివరకు జై కేసీఆర్.. జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు. ఈ సందర్భంగా కెటిఆర్ వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అనేకులు ఉన్నారు.

# గిరిజన జాతి మరింత జాగృతం కావాలి

## గిరిజన పుస్తకావిష్కరణలో కోదండరామ్




**హైదరాబాద్, జూన్ 11 :** గిరిజన జాతి మరింత జాగృతం కావాలని ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. 1961లో నాటి జనాభా గణన సందర్భంగా రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా ప్రచురించిన పుస్తకాన్ని తెలుగులో ప్రొఫెసర్ జాటోత్ రాజారాం, ఆంగ్లంలో ముదావత్ రామునాయక్ అనువదించారు. '1961లో బంజారా గిరిజనుల జీవనం' పుస్తకాన్ని బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ప్రొఫెసర్ ఎం.కోదండరాం ఆవిష్కరించి మాట్లాడారు. గిరిజనుల అభివృద్ధి కోసం ప్రభుత్వ విధానాల రూపకల్పనకు 1961లో బంజారా గిరిజనుల జీవనం పుస్తకం ఎంతో దోహదపడుతుందన్నారు. బంజారాల జీవితాన్ని ప్రతిబింబించే ఆనాటి గిరిజనుల జీవన స్థితిగతులపై రూపొందించిన ఆంగ్ల మోనోగ్రాఫ్ ను నేటితరాలకు ఉపయోగపడేలా తెలుగులో అనువదించడం అభినందనీయ మన్నారు. గిరిజన జాతి జాగృతం కోసం ఇలాంటి పుస్తకాలు మరెన్నో రావాల్సిన అవసరం ఉందన్నారు. పుస్తక ప్రతులను ప్రభుత్వ అధికారులకు అందజేయాలని, అప్పుడు బంజారా గిరిజనుల జీవనం, వారి సంస్కృతి, సంప్రదాయాలు అందరికీ తెలుస్తాయని అన్నారు. కార్యక్రమానికి తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రతినిధి డి.ఎస్.ఎస్.ఆర్. కృష్ణ అధ్యక్షత వహించగా తెలంగాణ రాష్ట్ర సేవాలాల్ సేన అధ్యక్షుడు అంగోత్ రాంబాబునాయక్, ప్రేమ్‌చంద్ నాయక్ పాల్గొన్నారు.

# కేసీఆర్ నిబద్ధ రాజకీయనేత: హరీష్ రావు



**హైదరాబాద్, జూన్ 11:** తెలంగాణ ప్రజల పట్ల కేసీఆర్ నిబద్ధత అచంచలమైనదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కొనియాడారు. కాళేశ్వరం వంటి పరివర్తన ప్రాజెక్టులను ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ఇతరులు అధికారం వెంటబడితే.. కేసీఆర్ మన జీవితాలను మార్చారు. కాంగ్రెస్ కుట్ర గానీ, విచారణ కమిషన్ గానీ కేసీఆర్ ఘనతను తుడిచిపెట్టలేవు. తెలంగాణ కోసం కేసీఆర్ చేసిన త్యాగాలు సాటిలేనివి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. చివరగా జై తెలంగాణ.. జై కేసీఆర్ అని నినదించారు.

# ట్యాపింగ్ కేసులో ముగిసిన ప్రభాకర్ రావు విచారణ

## దాదాపు 9 గంటల పాటు అధికారుల ప్రశ్నలు

## తెలియదు...జ్ఞాపకం లేదంటూ సమాధానం

## 14న మరోమారు విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్,జూన్11 :** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు విచారణ ముగిసింది. ప్రభాకర్ రావును 9 గంటల పాటు సిట్ అధికారులు విచారించారు. జూన్ 14న మరోసారి విచారణకు రావాలని సిట్ అధికారులు ఆదేశించారు. నేడు సుదీర్ఘంగా ప్రభాకర్ రావుని సిట్ ప్రశ్నించింది. చాలా ప్రశ్నలకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సమాధానాలను దాటవేశారు. కొన్ని ప్రశ్నలకు అధికారికం, వ్యక్తిగతం అంటూ సమాధానాలు ఇచ్చారు. ఇంకొన్ని వాటికి అయితే తెలీదు, గుర్తులేదు అంటూ ప్రభాకర్ రావు సమాధానం ఇచ్చారు. కొంత సమాచారాన్ని ధ్రువీకరించలేను అంటూ సిట్ అధికారులతో చెప్పారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో జూన్ 14న ప్రభాకర్ రావు, ప్రణీత్ రావులను కలిపి సిట్ విచారించనునట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను సిట్ స్వాధీనం చేసుకోలేదు. అయితే కొన్నింటికి రాత పూర్వకంగా సమాధానాలు తీసుకుంది. జూన్ 9న ప్రభాకర్ రావు సిట్ ముందు హాజరైన విషయం తెలిసిందే. సిట్ అధికారులు ఆయనను దాదాపు 8 గంటల పాటు- విచారించారు. ఈ కేసులో ఇప్పటివరకు సేకరించిన ఆధారాలను ముందు ఉంచి ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికలు, అంతకు ముందు జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఆయన వాడిన అధికారిక, అనధికారిక సెల్‌ఫోన్లను తమకు అప్పగించాలని సిట్ అధికారులు మొదటిరోజు ఆదేశించారు. సెల్‌ఫోన్లతో పాటు- ల్యాప్‌టాప్, మ్యాక్ నోట్‌బుక్‌లను సైతం తీసుకురావాలని సూచించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో ఏ1గా ఉన్నారు. కేసు నమోదైన సమయంలోనే ప్రభాకర్ రావు అమెరికా వెళ్లిపోయారు. ఆయన తిరిగి రాకపోవడంతో పోలీసులు పాస్‌పోర్టు రద్దు చేయించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో జూన్ 8న రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు. ఇప్పటికే ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, భుజంగ రావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వారు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్ రావును ప్రశ్నించినట్లు- తెలుస్తోంది.

# చట్టాలను ధిక్కరిస్తే చర్యలు తప్పవు

## పోలీస్ శాఖ ఘాటు హెచ్చరిక

**హైదరాబాద్,జూన్11:** సింగర్ మంగ్లీ పుట్టినరోజు వేడుకల్లో విదేశీ మద్యం, గంజాయి లభ్యమైన విషయం తెలిసిందే. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఈర్లపల్లిలో జరుగుతున్న మంగ్లీ బర్త్‌డే పార్టీపై రాత్రి 2 గంటల సమయంలో చేవెళ్ల పోలీసులు దాడి చేశారు. ఈ క్రమంలో సింగర్ మంగ్లీ, పార్టీ నిర్వాహకుడు, రిసార్ట్ నిర్వాహకుడు, గంజాయి పాజిటివ్‌గా తేలిన ఓ వ్యక్తిపై కేసులు నమోదు చేశారు. తాజాగా దీనిపై తెలంగాణ పోలీస్ తమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ పెట్టింది. చట్టాలను ధిక్కరించి ఎలా పడితే అలా వ్యవ హరిస్తామంటే చూస్తూ ఊరుకోమని స్పష్టం చేసింది. అలా చేస్తే లాఠీలు ఝుళిపించి గాడిన పెడతామని పేర్కొంది. ఎంతటి ప్రముఖులైనా డ్రగ్స్ లాంటి మత్తుపదార్థాలు వాడితే చర్యలు తీసుకుంటామని తెలిపింది. రిసార్ట్‌లో చేవెళ్ల పోలీసులు దాడి చేసిన దృశ్యాలను షేర్ చేసింది.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...

4 హైదరాబాద్ గురువారం 12 జూన్ 2025


# రఘువంశీ హత్యను అంగీకరించిన సోనమ్

## మా సోదరిని ఉరి తీయండన్న సోదరుడు

## రఘువంశీ కుటుంబాన్ని క్షమాపణలు కోరిన గోవింద్





**ఇండోర్, జూన్ 11:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మేఘాలయ హనీమూన్ హత్య కేసు దాదాపు ఓ కొలిక్కి వచ్చింది. తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించానని సోనమ్ అంగీకరించినట్టు సమాచారం. తన భర్త హత్యలో తన ప్రమేయం ఉన్నట్టు సోనమ్ అంగీకరించిందని సిట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో సోనమ్ సోదరుడు గోవింద్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన సోదరే ఈ హత్య చేసినట్టు తాను నమ్ముతున్నానని, ఆమెను ఉరి తీయాలని గోవింద్ వ్యాఖ్యానించాడు రాజా రఘువంశీ కుటుంబ సభ్యులను కలుసుకున్న గోవింద్ వారిని ఓదార్చాడు. వారికి క్షమాపణలు తెలియజేశాడు. ఈ కేసుకు సంబంధించిన ఆధారాలను చూస్తుంటే రాజా రఘువంశీ హత్యలో తన సోదరి ప్రమేయం ఉన్నట్టు అర్థమవుతోందని, ఆమెతో తమ కుటుంబం సంబంధాలు తెంచుకుందని గోవింద్ అన్నాడు. ఈ కేసులో నిందితులుగా ఉన్న వాళ్లందరూ సోనమ్ స్నేహితుడు రాజ్ కుశ్వాహాకు తెలిసిన వాళ్లే అని గోవింద్ ధ్రువీకరించాడు. ఈ కేసులో దోషిగా తేలితే తమ సోదరిని ఉరి తీయాలని గోవింద్ అన్నాడు.కాగా, రాజా రఘువంశీ కేసులో నిందితులందరినీ పోలీసులు బుధవారం షిల్లాంగ్ తీసుకెళ్లారు. అక్కడ సిట్ బృందం వీరిని విచారించింది. వారి ఎదుట సోనమ్ తన నేరాన్ని అంగీకరించినట్టు సమాచారం. దీంతో మెజిస్ట్రేట్ ఎదుట సోనమ్ వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని, దానిని వీడియో టేప్ చేయాలని పోలీసులు భావిస్తున్నారు. సోనమ్ వాంగ్మూలం ఆధారంగా ఈ కేసు దాదాపు కొలిక్కివచ్చేలాగ కనిపిస్తోంది. మేఘాలయ పోలీసులు కేసులో ప్రధాన నిందితురాలైన రాజా రఘువంశీ భార్య సోనమ్‌ను ఉత్తరప్రదేశ్ నుంచి, రఘువంశీపై దాడిచేసి హతమార్చిన కిరాయి హంతకులను మధ్యప్రదేశ్ నుంచి ట్రాన్సిట్ రిమాండ్‌పై షిల్లాంగ్‌కు తీసుకొచ్చి సదార్ పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్నారు. ఈ విచారణ సందర్భంగా తన భర్త రాజా రఘువంశీని తానే హత్య చేయించినట్లు విచారణ సందర్భంగా మేఘాలయా పోలీసులు ఎదుట సోనమ్ ఒప్పుకున్నట్లు తెలిసింది. దీంతో ఆమె వాంగ్మూలాన్ని మెజిస్ట్రేట్ ఎదుట రికార్డ్ చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. కాగా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌కు చెందిన రాజా రఘువంశీ, సోనమ్ రఘువంశీ మే 11న వివాహం చేసుకున్నారు. మే 20న మేఘాలయకు హనీమూన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో మే 23 నుంచి ఆ జంట ఆచూకీ లేకుండా పోయింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులకు జూన్ 2న ఉత్తర కాసీ కొండల్లోని లోతైన లోయలో రాజా రఘువంశీ మృతదేహం కనిపించింది. మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేస్తున్న పోలీసులు నిందితుల నుంచి పలు వివరాలు రాబడుతున్నారు.

## సంపాదకీయం





# బడిగంటలు మోగే వేళ..

# సమస్యల గుదిబండ!

నేటినుంచి బడగంటలు మోగనున్నాయి. పాతవాసనలే ఇంకా గుప్పుమంటున్నాయి. అనేక సమస్యలు ఉన్నా కనీస సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. కిలో రూపాయి బియ్యం, పెన్షన్ల పంపిణీల మీదున్న శ్రద్ధ..పాఠశాలలను బాగుచేసే విషయంలో మాత్రం కానరావడం లేదు. ఈ క్రమంలో గతేడాదికి నేటికి ఏమైనా మార్పులు గోచరించాయా లేదా అన్నది స్కూళ్లకు వెళ్లే టీచర్లను, పిల్లలను అడిగితేనే తెలుస్తుంది. అయితే పాలకుల ప్రకటనల్లో ఉన్న శ్రద్ధ కార్యాచరణలో మాత్రం లేదనే చెప్పాలి. ప్రభుత్వ బడులు బాగా పడ్డాయంటే ప్రైవేట్ స్కూళ్లకు గిరాకీ తగ్గాలి. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకు ఉత్సాహంగా పంపుతున్నారా లేదా అన్నది చూడాలి. దేశ భవిష్యత్ అంతా స్కూళ్లలోనే ఉంది. అవి బాగుపడితేనే దేశం బాగుపడుతుందన్న విషయంలో పాలకులకు పట్టడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడ్డ ప్రభుత్వాలు ఏడాది పూర్తి చేసుకున్నాయి. ఈ యేడాదిలో తము ఏమైనా మార్పు చేసామా లేదా అన్నది వారే చెప్పాలి. వేసవి సెలవులు తరవాత గురువారం పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో స్కూళ్లపై శ్రద్ధ పెడతారా అని తల్లిదండ్రులు ఆశగా చూస్తున్నారు. 12నుంచి స్కూళ్లు ప్రారంభం కాబోతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లను పలుచోట్ల ఇప్పటికే ప్రారంభించారు. ఫీజులను ముందే వసూలు చేసుకుంటున్నారు. కొన్ని స్కూళ్లు ఫీజులను వసూలు చేశాక మెల్లగా నెలాఖరు వరకు ఆన్‌లైన్ క్లాసులంటూ విద్యార్థుల తల్లిదండ్రుకు చెప్పారు. బడిబాట పేరుతో ఆర్భాటాలు చేస్తున్న ప్రభుత్వాలు ప్రైవేట్ స్కూళ్ల పై నియంత్రణ కోల్పోయాయి. బడిబాటను మొక్కుబడిగా గాకుండా పక్కాగా నిర్వహించి, పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించేలా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రైవేట్ యాజమాన్యాలు ఇచ్చే ఆమ్యామ్యాలే వారికి ముఖ్యం కనుక అధికారులు కార్పోరేట్లపై ఈగ వాలకుండా చూసుకుంటున్నారు. నిజానికి వారు చట్టం పరిధిలో ఉన్నారా అన్న అనుమానాలు కూడా కలగమానదు. ఇక సర్కార్ బళ్లల్లో ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు ఏటా ఉండనే ఉంటున్నాయి. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం ప్రభుత్వాలు నడుంబిగించాలి. కేంద్రం కూడా విద్యారంగానికి ఉదారంగా కేటాయింపులు పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతోనే కార్పోరేట్ స్కూల్లకు కళ్లెం వేయగలం. తామంతా సర్కార్ బడుల్లోనే చదివామని, స్కూళ్లను ఆధునీ కరిస్తామని, డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కొంత ఊరటనిచ్చేదిగా ఉన్నా, ఆచరణలో మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో కూడా విద్యాశాఖ మంత్రి లోకేశ్ కూడా పాఠశాలల బలోపేతానికి అనేక హామీలు ఇచ్చారు. తెలంగాణలో పాఠశాలల ఆధునీకరణకు 2వేల కోట్లు కేటాయిస్తామని సిఎం అన్నారు. గతంలో ఎపిలో ఆంగ్ల మాధ్యమం పేరుతో, నాడునేడుతో జగన్ హడావిడి చేసినా.. క్షేత్రస్థాయి లో పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. ఈ క్రమంలో దశలవారీగా స్కూళ్లను ఆధునీకరించాలి. మౌళిక వసతులు కల్పించాలి. విద్యపై పెట్టుబడి దేశ సంపద అన్న సిఎం రేవంత్ మాటను నిలబెట్టుకుని చిత్తశుద్ధితో పని చేయాలి. పాఠశాల విద్యను ఎంతగా బలోపేతం చేస్తే సమాజం అంతగా బలోపేతం అవుతుంది. మంచి సమాజాం ఏర్పడడానికి పునాది పడుతుంది. విద్యకు ఎన్నివేల కోట్లు ఖర్చు చేసినా.. అది భవిష్యత్ పెట్టుబడిగానే చూడాలి. అనవసర పథకాలకు దుబారా చేసేకన్నా విద్య,వైద్యంపై శ్రద్ధ పెట్టి నిధులు కేటయిస్తే మంచిది. ఇలా చేయడం కోసం ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలి. ఆరోగ్యశ్రీ పేరుతో కార్పోరేట్ స్కూళ్లకు వందలకోట్లు తగలెయ్యడం మానకుకోవచ్చు ప్రాథమికి ఆరోగ్య కేంద్రాలను, స్కూళ్లను బలోపేతం చేసేందుకు అడుగులు వేస్తేనే మంచిది. దీంతో కార్పోరేట్ స్కూళ్ల దోపిడీ నుంచి తల్లిదండ్రులు బయటపడగలరు. కార్పోరేట్ స్కూళ్లు ముక్కుపిండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నా నియంత్రణ లేకుండా పోయింది. ఏ అధికారి కూడా వారివైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తున్నా..అడపాదడపా తల్లిదండ్రులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వాలు కిమ్మనకుండా ఉన్నాయి. కెజి టూ పిజి ఉచిత విద్యను అందించడానికి ప్రయత్నాలు సాగాలి. అలాగే పుస్తకాల ముద్రణ ఇంకా కొలిక్కి రాలేదు. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. తెలంగాణలో గత కెసిఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల వేలాది స్కూళ్లు మూతపడ్డాయి. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగానే చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవు తోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట లేకుండా చేయాలి. రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, వికాసానికి సంబంధించిన ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత పరిశోధనలు పరిగణలోకి తీసుకోవాలి. విద్యలో దేశంలోనే కేరళ ముందున్నది. అది కూడా మాతృభాష లోనే ప్రాథమిక విద్యను అందిస్తున్నది. కేరళ ప్రజలే ఎక్కువగా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. మాతృభాషలో బోధన చేస్తూనే ఇంగ్లీష్, హిందీ భాషలు నేర్పితే సరిపోతుంది. ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదంగా..దేశంలో జాతీయో ద్యమంగా సాగాలి. అలాగే ప్రైవేట్ స్కూళ్లపై అజమాయిషీ చేయాలి. డబ్బులు గుంజే విధానాన్ని అరికట్టాలి. వారు చట్టానికి లోబడి ఉండేలా చూడాలి. అంతేగాని వారిని పట్టించుకోకుండా.. వసూళ్లు చేసుకునేలా ప్రోత్సహించడం అరాచకం తప్ప మరోటికాదు. ఫీజుల నియంత్రణపై వేసిన కమిటీలు ఇచ్చిన సూచనలు బుట్టదాఖలు చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. సర్కార్ బడులను నిజగానే బలోపేతం చేసి, బోధానా సిబ్బందిని నియమించి, మౌళిక వసతులు కల్పిస్తే ప్రజలు తప్పకుండా సర్కార్ బడులనే ఆశ్రయిస్తారు. విద్యారంగానికి పూర్వ వైభవం కూడా వస్తుంది.

## యూపీఐ లావాదేవీలపై

# సర్‌ఛార్జీ విధించం

### ఛార్జీలు విధిస్తున్నారంటూ మీడియాకథనాలు

### తోసిపుచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ




**న్యూఢిల్లీ, జూన్ 11:** యుూపీఐ లావాదేవీలపై ఎటువంటి ఛార్జీలు విధించబోమని కేంద్రం తెలిపింది. ఈ లావాదేవీలపైనా మర్చంట్ ఛార్జీల ను ప్రవేశపెట్టాలని కేంద్రం యోచిస్తున్నట్లు- ఆంగ్ల మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై కేంద్రం స్పందించింది. అవన్నీ ఊహాగానాలే అంటూ కొట్టి పారేసింది. అధిక విలువైన డిజిటల్ లావాదేవీలను నిర్వహించేందుకు ఖర్చులు పెరుగుతున్నాయని బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయంటూ పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీంతో వీటికి సహకరించాలనే లక్ష్యంతో ఎండీఆర్ ఛార్జీలను విధించాలని కేంద్రం భావిస్తోందంటూ వార్తలు వచ్చాయి. వ్యాపారుల వార్షిక ఆదాయం ఆధారంగా కాకుండా, లావాదేవీ విలువ ఆధారంగా ఎండీఆర్ విధించేందుకు చర్చలు జరుగుతున్నాయని, యూపీఐ ద్వారా రూ.3,000కు పైబడిన లావాదేవీలపై ఈ ఛార్జీలు విధించే యోచనలో కేంద్రం ఉందనేది ఆ వార్తల సారాంశం. బ్యాంకులు, ఫిన్టెక్ సంస్థలు, ఎన్‌పీసీఐ వంటి వాటాదారులతో సంప్రదింపుల అనంతరం ఒకటి లేదా రెండు నెలల్లో యూపీఐ లావాదేవీలపై రుసుము విధించే విషయంపై నిర్ణయం తీసుకొనే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదంటూ కేంద్రం ఖండించింది. యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ వసూలు చేస్తారంటూ వచ్చిన వార్తలు పూర్తి ఊహాజనితమని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ ప్రచారం తప్పుదారి పట్టించేదిగా ఉందని తెలిపింది. నిరాధారమైన, సంచలనం సృష్టించే ఊహాగానాలు పౌరుల్లో అనవసరమైన అనిశ్చితి, భయాందోళనలకు కారణమవుతాయంటూ ఎక్స్‌లో పేర్కొంది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపింది. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులను ప్రాసెస్ చేసేందుకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది.

## దేశంలో 7వేలకు పైగా

# కోవిడ్ కేసులు

### ప్రధానిని కలవాలంటే కోవిడ్ టెస్ట్ తప్పనిసరి

### అధికార వర్గాల సమాచారం

**న్యూఢిల్లీ, జూన్ 11:** దేశ వ్యాప్తంగా కోవిడ్ కేసులు అమాంతంగా పెరిగిపోయాయి. పదుల్లో ఉండే కేసులు ఇప్పుడు వేలల్లోకి వచ్చేశాయి. అన్ని రాష్ట్రాల్లోకరోనా కేసులు పెరిగిపోయాయి. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కోవిడ్ కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య శాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రి కార్యాలయం కూడా అప్రమత్తం అయింది. ఇకపై ప్రధాని మోడీని కలిసే మంత్రులు, ప్రభుత్వ శాఖ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంవో సూచించినట్లు- అధికారిక వర్గాలు తెలిపాయి. భారత్ లో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కేసుల సంఖ్య 6,815 కు చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో కొత్తగా 324 మందికి ఈ వ్యాధి సోకింది. చికిత్స పొందుతూ ముగ్గురు మరణించారు. మరో 783 మంది కోలుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి దేశంలో 68 మరణాలు నమోదయ్యాయని పేర్కొంది. దేశంలో కోవిడ్ యొక్క కొత్త వేరియంట్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు- కనుగొనబడింది. దేశ వ్యాప్తంగా 163 మంది సోకిన వారిలో కొత్త ఓమిక్రాన్ వేరియంట్ ఎక్స్‌ఎఫ్ జి ఉనికిని కనుగొన్నట్లు- ఇండియన్ జెనోమిక్స్ కన్సార్టియం ప్రకటించింది. గతంలో జెఎన్1 , ఎల్ఎఫ్7 మరియు ఎక్స్‌ఎఫ్ జి వంటి ఓమిక్రాన్ వేరియంట్‌లు భారతదేశంలో వ్యాపిస్తున్నాయని ఐసిఎంఆర్ నిర్ధారించింది. కేరళలో 96 కొత్త కేసులు నమోదు కావడంతో మొత్తం సోకిన వారి సంఖ్య 2,053కు చేరుకుంది. పీఎంవో సూచన మేరకు బుధవారం సాయంత్రం ప్రధాని మోడీని కలవనున్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఏడుగురు ఎంపీలు, ఎమ్మెల్యేలతో సహా ఢిల్లీకి చెందిన దాదాపు 70 మంది బీజేపీ కార్యకర్తలు ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోనున్నట్లు వర్గాలు వెల్లడించాయి. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత ప్రధాని మోడీ అన్ని రాష్ట్రాల పార్టీ నాయకులకు రాత్రి 7:30 గంటలకు విందు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో అందరూ కూడా కోవిడ్ టెస్ట్ చేయించుకున్నట్లు- సమాచారం. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన లెక్కల ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో పాటు- ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## అక్రమ మైనింగ్ కేసులో

# గాలికి ఊరట

### నాంపల్లికోర్టు తీర్పును సస్పెండ్ చేసిన హైకోర్టు

### గాలి సహా నలుగురికి బెయిల్ మంజూరు

**హైదరాబాద్, జూన్ 11:** ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు,ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది. ఈ నలుగురికి నాంపల్లి సీబీఐ కోర్టు విధించిన ఏడేళ్ల జైలు శిక్షను సస్పెండ్ చేసింది. దేశం విడిచి వెళ్లరాదని, రూ.10 లక్షలు సొంత పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. పదిహేనేళ్ల పాటు సుదీర్ఘంగా సాగిన ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో మే 6న నాంపల్లి సీబీఐ కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితులైన బి.వి.శ్రీనివాసరెడ్డి, గాలి జనార్దనరెడ్డి, వి.డి.రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్‌లకు ఒక్కొక్కరికి ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల చొప్పున జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించారు. ఈ తీర్పును వీరు మైకోర్టులో సవాల్ చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టు తాజా తీర్పుతో వీరికి ఊరట లభించింది. ఓఎంసీ కేసులో నిందితురాలైన ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మి పిటిషన్‌పై విచారణను హైకోర్టు 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐకి నోటీసులు జారీ చేసింది.

## ఉగ్రవాదులకు చోటు లేకుంటే

# లాడెన్ ఎలా ఉన్నాడు

### పాక్‌కు విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రశ్న



**బ్రస్సెల్స్,జూన్11 :** యూరోపియన్ యూనియన్ నేతలతో చర్చల కోసం విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ బ్రస్సెల్స్‌లో ఉన్నారు. ఈ పర్యటనలో పాకిస్తాన్ తీరును మరోసారి ఆయన ఎండగట్టారు. కాశ్మీర్‌లో ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్తాన్ మధ్య ఘర్షణను ఉగ్రవాదంపై భారత్ తీసుకుంటున్న చర్యలుగా చూడాలని, కేవలం ఇరు దేశాల మధ్య సరిహద్దు సమస్యగా చూడొద్దని వెస్ట్రన్ దేశాలకు పిలుపునిచ్చారు. యూరోపియన్ న్యూస్ వెబ్‌సైట్ యూరాక్టివ్‌తో మాట్లాడుతూ, యూరప్‌లో మారుతున్న భౌగోళిక రాజకీయాలు, భవిష్యత్తులో మెరుగైన ఈయూ-భారత్ సంబంధాలపై ఆయన మాట్లాడారు. రష్యా-చైనా మధ్య పెరుగుతున్న సంబంధాల మధ్య, భారత్ ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు జరుగుతున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఆపరేషన్ సిందూర్ కింద భారత్ తీసుకున్న చర్యలను రెండు అణ్వాయుధ దేశాల మధ్య సంఘర్షణగా వెస్ట్రన్ మీడియా చిత్రీకరించడాన్ని విమర్శించారు. ఒసామా బిన్ లాడెన్ పాకిస్తాన్ సైనిక పట్టణంఅబోటాబాద్‌లో ఎలా సురక్షితంగా ఉన్నాడు..? అని ప్రశ్నించారు. ఇది కేవలం భారత్ పాకిస్తాన్ సమస్య కాదని, ఉగ్రవాదం గురించి అని, ఉగ్రవాదం చివరకు మిమ్మల్ని కూడా వెంటాడుతుందని హెచ్చరించారు. ఉక్రెయిన్ యుద్ధంలో పాశ్చాత్య దేశాలు విధించిన ఆంక్షలకు భారత్ ఎందుకు మద్దతు తెలపలేదని ప్రశ్నించిన నేపథ్యంలో.. భారత్ ఉక్రెయిన్, రష్యాలతో మంచి సంబంధాలు కలిగి ఉందని చెప్పారు. భారత్‌పై పాకిస్తాన్ దాడులు చేసిన సమయంలో వెస్ట్రన్ దేశాలు పాకిస్తాన్‌కి మద్దతు తెలిపిన విషయాన్ని జైశంకర్ గుర్తు చేశారు. స్వాతంత్య్రం అనంతరం పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్‌లోకి ఆక్రమణదారుల్ని పంపిన సమయంలో ఈ వెస్ట్రన్ దేశాలు పాకిస్తాన్‌కి మద్దతు తెలిపాయని అన్నారు.





# పార్టీకి కట్టుబానిస

# కాంగ్రెస్ శ్రీను



రాజ్యానికే కాదు.. పార్టీలకు కట్టుబానికలు ఉంటారు.. ఎన్ని కష్టాలు.. నష్టాలు ఎదురైనా పార్టీని వీడరు.. పార్టీ ఆదేశాలే పరమావధిగా బతుకుతారు.. పార్టీని నేనే.. నేనే పార్టీని అన్నంతగా ఫిక్స్‌అవుతారు. తనతో పాటు, తన తరువాత వచ్చిన చాలా మంది కార్యకర్తలు పార్టీలు మారుతూ జిల్లా, రాష్ట్ర నాయకులుగా ఎదిగినా, కార్యకర్తగానే పార్టీ జెండా మోస్తుంటారు.. అలాంటి కోవకు చెందిన వ్యక్తే కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లికి చెందిన బెజ్జరపు శ్రీనివాస్. ఆయన ఇంటి పేరుతో కాకుండా కాంగ్రెస్ శ్రీనుగా ప్రజలు పిలుస్తున్నారంటే, ఆయన ఎంతటి కట్టుబానిసో అర్థమవుతుంది.



## పార్టీయే పంచప్రాణాలు

- 26 ఏండ్లుగా కాంగ్రెస్‌జెండా దించలే!
- పార్టీ మారాలని ఒత్తిళ్లు వచ్చినా తలొగ్గలే!
- పార్టీ కోసం గురువుకు ఎదురుదిరిగిన కార్యకర్త
- పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఒత్తిళ్లు, దాడులు
- ఎక్కడా డైలమాలో పడని నిఖార్సైన కాంగ్రెస్‌వాది
- ఇప్పుడైనా అధిష్ఠానం గుర్తింపు ఇస్తుందా!?

**నేటి సాక్షి, మెట్ పల్లి (గోరుమంతుల నరేందర్):**

దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన కాంగ్రెస్ అంటే ఆయనకు ప్రాణం.. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి ఇప్పటికి కళ్లకు కట్టినట్టు వివరిస్తారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా, రాష్ట్ర నాయకులతో పాటు జాతీయ నాయకులు సైతం ఆయనను పేరు పెట్టి పిలవడం ఆయన సొంతం. పార్టీలో చేరిన నుండి వైద్యునిగా ఆయన ప్రజలకు చేసిన సేవలకుగాను ఆయనకు 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సూర్జిత్ సింగ్ బర్నాల చేతుల మీదుగా ఇందిరా గాంధీ సద్భావన అవార్డు అందుకున్నారు. తనతో పాటు, తన తరువాత వచ్చిన చాలా మంది కార్యకర్తలు పార్టీలు మారుతూ జిల్లా రాష్ట్ర నాయకులుగా ఏదిగారు. కానీ, ఆయన మాత్రం కార్యకర్తగానే పార్టీ జెండా మోస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 22 కేసులు నమోదయ్యాయి. అయినా పదవులు రాకపోయేసరికి పార్టీ మారాలని తన రాజకీయ గురువు ఎంత ఒత్తిడి చేసినా మారలేదు. బహుశా ఆయన జీవిత ఘట్టంలో అదో మరపురాని ఆందోళన కలిగించిన సంఘటనగా నిలిచి పోయినా.. పార్టీ కోసం గురువును ఎదిరించడం అప్పుడు నియోజకవర్గంలో సంచలనంగా మారింది అనడంలో సందేహం లేదు. పార్టీ తాను.. తానే పార్టీ అంటూ ముందుకు సాగుతున్న అతను కోరుట్ల నియోజకవర్గంలోని మెట్ పల్లి పట్టణానికి చెందిన బెజ్జరపు శ్రీనివాస్. అతన్ని ముద్దుగా కాంగ్రెస్ శ్రీను అంటారు. అలాగే కోరుట్ల నియోజకవర్గం ప్రతి ఒక్కరి కాంగ్రెస్ శ్రీను అంటేనే గుర్తు పడతారు.

### పదిహేను ఏళ్లుగా ఆధ్యాత్మిక సేవలో



జగిత్యాల జిల్లా నిజామాబాద్ జిల్లా శివారులో ఉన్న కమ్మర్ పల్లి గ్రామ శివారులో ఉన్న పాటి హనుమాన్ దేవాలయం లో ఆయన ధర్మ కర్తగా, భక్తునిగా గత గత పదిహేను సంవత్సరాలుగా సేవలు చేసుకుంటున్నారు. పదిహేను సంవత్సరాల క్రితం ఆ ఆలయానికి భక్తునిగా వెళ్లడం జరిగింది. అక్కడి దేవాలయం ప్రశాంతత ఆయనకు నచ్చడం అలాగే తాను కోరుకున్న కోరికలు నెరవేరడంతో ఆ దేవాలయానికి ప్రతి రోజు వెళ్ళేవాడు.కాని దేవాలయం లో హనుమాన్ కు దుపా దీప నైవేద్యం అందక పోవడం ఆయనను కలచి వేసింది. దీంతో కమ్మర్ పల్లి గ్రామస్తుల సహకారం తో ఆలయ అభివృద్ధి నడుము బిగించారు. ప్రస్తుతం అక్కడ ప్రతి రోజు ఆలయం లో ప్రత్యేక పూజలు జరుగుతుండగా, ప్రతి శనివారం వెయ్యి మందికి అన్నదాం చేస్తున్నారు. నిజామాబాద్, నిర్మల్, జిల్లాల తో పాటు జగిత్యాల, కరీంనగర్ నుండి కూడా ప్రతి శనివారం పెద్ద ఎత్తున భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.





### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో ప్రత్యేక అనుబంధం

26 ఏళ్ల క్రితం ప్రారంభం అయిన శ్రీనివాస్ రాజకీయ జీవితంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో ప్రత్యేక అనుబంధం కొనసాగుతోంది. ఇరవై ఏళ్లు కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ అధ్యక్ష పదవి కాలంలో ఆయనతో ఎన్నో కార్యక్రమలలో శ్రీనివాస్ పాల్గొన్నారు. శ్రీను అంటూ ఇప్పుడు కూడా మంత్రి ఆయనను పిలుస్తూ ఉంటారు.గతంలో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన కిషన్ రైతు ర్యాలీతో పాటు పది సంవత్సరాల క్రితం ఆదిలాబాద్ జిల్లా లో జరిగిన కొరటాల యాత్ర, రెండు సంవత్సరాల క్రితం మహారాష్ట్ర లో జరిగిన జోడో యాత్ర లో శ్రీను మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్నారు. ఇక శ్రీను 2014లో బీసీ అభ్యర్థి గా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం టికెట్ అడగడం కూడా జరిగింది. బీసీ అభ్యర్థిగా తాను నామినేషన్ కూడా వేశారు.పార్టీ ఆదేశాలతో తన నామినేషన్ విత్ డ్రా చేసుకొని పార్టీ గెలుపు కోసం కృషి చేయడం జరిగింది. ఇప్పటికైనా ఇలాంటి సీనియర్ కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తే పార్టీ మరింత ముందుకు సాగుతుంది.

### వైద్యుడిగా చేస్తూనే..


పట్టణానికి చెందిన బెజ్జరపు శ్రీనివాస్ దాదాపు ముప్పై సంవత్సరాల క్రితం కోమిరెడ్డి రాములు పిలుపుతో కాంగ్రెస్ పార్టీలో తన రాజకీయ జీవితాన్ని ప్రారంభం చేశారు. బహుశా కోమిరెడ్డి కుటుంబానికి నమ్మిన బంటు అయిన కార్యకర్తలలో మొదటి వరుసలో శ్రీనివాస్ ఉండడం నియోజకవర్గం ప్రజలకు తెలిసిన విషయం.రాజకీయ ఓనమాలు దిద్దించిన గురువు కోమిరెడ్డి తో ఆయన ప్రయాణం సుదూరం సాగింది.కన్న తండ్రిలా చేతు పట్టుకొని నడిపించిన కోమిరెడ్డి నేడు లేకపోవడం తన దుర దురదృష్టం గా శ్రీనివాస్ భావిస్తారు.

### ఉమ్మడి రాష్ట్రంలో పట్టణ అధ్యక్షునిగా రికార్డ్

పట్టణ అధ్యక్షులుగా బెజ్జరపు శ్రీనివాస్ కంటిన్యూగా ఇరవై సంవత్సరాలు పని చేశారు.బహుశా ఉమ్మడి రాష్ట్రంలో ఆది రికార్డ్ గా ఇప్పటికి నిలిచి ఉండడం జరిగింది.అప్పటి స్థానిక ఎన్నికల్లో రేగుంట నుండి యంపిటిసిగా కాంగ్రెస్ పై పోటీ చేసి ఓడిపోయారు. ఆ తరువాత కోమిరెడ్డి రాములు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా బెజ్జరపు శ్రీనివాస్ ను నియమించారు. అప్పుడు దాదాపు ఇరవై సంవత్సరాలు ఆయన పట్టణ అధ్యక్షులుగా పని చేశారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రి వర్గంలో ఉన్న సీనియర్ మంత్రులు ఇప్పటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమలలో శ్రీనివాస్ కనిపిస్తే ఆప్యాయంగా పలకరించడం జరుగుతుంది.









# కుల పెద్దల ధనదాహానికి.. ‘వార్త’ విలేకరి బలి!

## చౌలమద్ది ‘గుడేటికాపు’ కుల సంఘ పెద్ద దాష్టీకం

- విలేకరికి 42 ఎకరాల భూమి విక్రయం
- ‘బయాన’ కింద కోటి 12 లక్షల చెల్లింపు
- ఇతనికి కాదని.. అదే భూమిని ఇతరులకు 8 కోట్లకు అమ్ముకున్న వైనం
- నా డబ్బులైనా నాకివ్వండి.. లేదా ఆ మేర భూమినైనా ఇవ్వండని 8 ఏళ్లుగా విన్నపాలు
- నువ్వు ‘విలేకరి’వైతేంటీ? ‘కోన్ కిస్కా’గాడివైతే మాకేంటీ.? అంటూ నానా దుర్భాషలు
- ఏం పీక్కుంటవో..పీక్కో..
- ఎవనికి చెప్పుకుంటవో చెప్పుకో.. ఎవ్వడూ ఏం పీకలేరంటూ దూషణలు
- పోలీసులకు చెప్పుకో.. ఎమ్మెల్యే.. ఎంపీ.. మినిస్టర్లకు చెప్పుకున్నా ‘మా-వెంట్రుక’ కూడా పీకలేరని హూంకారింపు
- బయానకు కోటి.. వాటికి వడ్డీ మరో కోటి.. అవి ఇవీ కట్టలేక.. బతుకుబండి లాగలేక.. కుల పెద్దల నుంచి ఇచ్చిన డబ్బులు వాపస్ తెచ్చుకోలేక ‘విలేకరి’ ఆత్మహత్యాయత్నం
- రోడ్డుమీద గిలగిలా కొట్టుకున్నా 108లో ఎక్కించని ‘చౌలమద్ది’ గ్రామస్తులు
- అపస్మారక స్థితిలో ఆసుపత్రిలో చేర్చిన 108 సిబ్బంది
- ‘రెడ్డి’ కుల పెద్దల దాష్టీకంపై సర్వత్రా నిరసనల వెల్లువ
- విలేకరి చికిత్స పొందుతున్న ఆసుపత్రికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**బతకలేక.. చావు’లేఖ’!**



చట్టాలు.. న్యాయశాస్త్రాలు పల్లె ప్రజల చదరిచేరక గ్రామీణ ప్రాంతాల్లో నేరమయ సంఘటనలను ‘కుల సంఘ పెద్దలే శాసిస్తున్నారు. ఒకప్పుడు సామరస్య పూర్వకంగా సమస్యను స్థానికంగానే పరిష్కరించే లక్ష్యంతో మొదలైన ఈ ‘కుల సంఘ-పంచాయతీ’లు క్రమంగా గాడితప్పాయి. కుల సంఘాల నీడలో నోరున్నవాడిదే న్యాయం అన్న రీతిలో ఇప్పుడు సాగిపోతున్నాయి. ‘కుల పెద్దల’ నిర్ణయాలు కొందరి ప్రాణాలను హరిస్తున్న సంఘటనలూ చోటు చేసుకుంటున్నాయి. నేరమయ-ప్రమైన ఘటనల్లోనూ ‘పెద్దలు’ జోక్యం చేసుకోవడంతో ‘మూడోకంటి’కి తెలియకుండానే న్యాయం ‘కుల-పంచాయతీ’ల్లో బందీ అవుతోంది. మొన్న జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూరు గ్రామంలో ఏకంగా ఇండియన్ ఆర్మీ సైనికులకే ‘తాము తాగిన మద్యం’ బిల్లు రూ.63,000 కట్టాలని వాట్సాప్ రశీదు పంపిన విషయం డీజీపీ దాకా వెళ్లింది. ఆ విషయం ఇంకా జనాలు చర్చించుకుంటుండగానే, తాజాగా మెట్‌పల్లి మండలం ‘చౌలమద్ది’లో బుధవారం ‘గుడేటి కాపు’ కుల పెద్దల దాష్టీకానికి ఏకంగా కథలాపూర్ ‘వార్త’ విలేకరి వనతడుపుల నాగేశ్వరవరప్రసాద్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉదంతం కలకలం రేపింది.

*- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)*

### ఇంతకీ ఏం జరిగిందంటే.!

కోరుట్ల పట్టణానికి చెందిన వనతడుపుల నాగేశ్వర వరప్రసాద్(51) అనే పాత్రికేయుడు కథలాపూర్ మండల కేంద్రంలో ‘వార్త’ దినపత్రికలో 25 ఏళ్లుగా పనిచేస్తున్నారు. తన దైనందిన జీవితంలో భాగంగా కుటుంబాన్ని పోషించుకునేందుకు ‘సైడ్ బిజినెస్’గా ‘రియల్ ఎస్టేట్’ పనిని ఎంచుకున్నారు. ఆ క్రమంలో పరిచయమైన ‘చౌలమద్ది’కి చెందిన రేగుంట రాజు (డిష్ రాజు) ద్వారా ‘గుడేటికాపు’(రెడ్డీస్) సంఘానికి సంబంధించిన 42 ఎకరాల భూమి అమ్మకానికి తెచ్చారు. ఆ భూమిని గుంటకు రూ.32 వేల చొప్పున రూ.5,37,60,000కు బేరం కుదుర్చుకున్నారు నాగేశ్వర్. ఇందుకు మొదటి కిస్తుగా రూ.20 లను కుల పెద్దలైన గడ్డం మహేష్ రెడ్డి, బద్దం రాజేశ్వర్ రెడ్డి, రాం రెడ్డి, తీగల లింగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డితో పాటు మరికొందరు కుల పెద్దలకు ముట్టజెప్పారు. ఇక రెండో కిస్తు కింద మరో రూ.40 లక్షలను కూడా చెల్లించారు. ఈ లోపు తాను కొనుగోలు చేసిన భూమిని ప్లాట్లు చేసుకునేందుకు రూ.40 లక్షలు వెచ్చించి చదునూ చేయించారు. ఈ క్రమంలో సదరు భూమికి సంబంధించిన మిగతా సొమ్ము కిస్తుల వారీగా ఇవ్వడంలో జాప్యం జరగడంతో కుల సంఘ పెద్దలు ఇక్కడే ‘కుట్ర పన్నారు’. ఇతనికి అమ్మిన భూమిని.. చదును చేసిన తర్వాత కుట్రపూరితంగా ఇతరులకు ఈయనకు తెలీకుండా బిట్లుబిట్లుగా దాదాపు రూ.7-8 కోట్లకు అమ్మేసుకున్నారు. ఈ విషయం ఆలస్యంగా నాగేశ్వర్ దృష్టికి రావడంతో ‘పంచాయతీ’కి దారితీసింది.

### ఏం పీక్కుంటవో.. పీక్కపో!

నాకు అమ్మిన భూమిని.. నాకు తెలీకుండా.. నన్ను సంప్రదించకుండా.. మూడో కిస్తు సమయం రాకముందే ఇతరులకు ఎలా అమ్ముతారంటూ నాగేశ్వర్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో ‘బేరం’ తీసుకొచ్చిన రేగుంట రాజు.. మహేష్ రెడ్డి బృందం ‘మా వెంట్రుక కూడా పీకలేవు.. నీ దిక్కున్న చోట చెప్పుకపో పీకు’ అంటూ అమ్మనా బూతులు తిట్టడంతో వివాదం ముదిరిపాకాన పడింది. దీంతో ఇరువర్గాలు తమ అనుకూలమైన పెద్దల సమక్షంలో 8ఏళ్లుగా ‘పంచాయతీ’ నడుస్తూనే ఉంది.

### ‘మాజీ’ ఎమ్మెల్యే రెండు నాల్కల ధోరణి

ఈ పంచాయతీలో పోలీసు అధికారులు.. కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పరోక్షంగా జోక్యం చేసుకున్నా ‘చౌలమద్ది కుల సంఘం పెద్దల’ వెంట్రుకను నిజంగానే ఏం పీకలేకపోయారు. కారణం మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు రెండు నాల్కల ధోరణియే కావడం విచారకరం. బాధితుడు ‘వార్త’ విలేఖరి నాగేశ్వర వరప్రసాద్’ పలుమార్లు విద్యాసాగర్ రావును కలిసిన ప్రతీసారి సీఐ.. డీఎస్పీ.. ఎస్పీలకు దగ్గరుండి ఫోన్ చేసి.. మావోడు వస్తుండు.. అతని పని చేసి పెట్టండి.. అని పంపేయడం.. ఆ తర్వాత ‘చౌలమద్ది రెడ్డి కుల పెద్దల’ను పోలీసులు పిలిపిస్తే వారూ ఇదే ఎమ్మెల్యేను కలవడం.. అతను నాలుక మడతెట్టేసి.. అదే పోలీసు అధికారులతో అలా ఎలా చేస్తారు.? మీకేం పనిలేదా? అంటూ కసురుకుని లైట్ తీసుకోమని ‘కులపెద్దలకు’ వత్తాసు పలికి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడంతో ఈ ‘భూ-పంచాయతీ’ ప్రాణాల మీదకు తెచ్చింది.

### అసలుకు వడ్డీలు.. చక్రవడ్డీలతో..

బాగుపడతామని అప్పులు తెచ్చి భూమికొని.. వెంచర్ వేస్తే.. ఆ భూమిని వేరొకరికి గుట్టుచప్పుడు కాకుండా అమ్మేసుకుంటే.. ఆ భూమి కొనేందుకు తెచ్చిన అప్పు తడసిమోపెడైంది. కోటి అప్పు తెస్తే.. వాటికి వడ్డీలే మరో కోటి దాటింది.. ఇప్పుడది.. మరో కోటి భారం వైపు పరుగులు తీస్తోంది. ఇలా రోజురోజుకు బతుకే భారమవుతోందని గ్రహించిన నాగేశ్వర్ ‘బలవణ్మరణం’కే మొగ్గుచూపారు. సూసైడ్ లెటర్ రాసి పెట్టారు.



### ఫైనల్ గా ‘దింపుడు కల్లం’ ఆశ

గురువారం తెల్లవారుజాముననే తానిక బతకడం వేస్టనుకొని స్నానం చేసి.. పూజ చేసుకుని.. గుడికి వెళ్లి.. ‘నా చావుకు చౌలమద్ది ‘గుడేటికాపు’ కుల పెద్దలే కారణమని సూసైడ్ నోట్’ రాసి.. నిద్రమాత్రలు మింగి.. వెంట కొని పెట్టుకున్న పురుగులమందు డబ్బా పట్టుకుని చౌలమద్ది బయలుదేరారు. పొద్దపొద్దున్నే మహేష్ రెడ్డి ఇంటి వద్ద నాగేశ్వర్ పురుగులమందు తాగాడు. ఒక్కసారిగా అక్కడ కలకలం రేగింది. స్థానికులంతా గమనించినా ఏం ఒక్కరూ అడ్డుకోలేదు. కనీసం అతన్ని 108లోకి చేర్చేందుకు ముందుకు రాలేదు. మానవత్వం మంటగలిసింది. కులపెద్దల ఆగ్రహానికి ఊళ్లో ఉన్న మేమెందుకు బలి కావాలని గ్రామస్తులు మౌనంగా ఉండిపోడం విచారకరం.

### అపస్మారక స్థితిలో ఆసుపత్రికి

తొలుత 108 లో మెట్ పల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమించడంతో జగిత్యాల పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. 48 గంటలు గడిస్తే కానీ పరిస్థితి చెప్పలేమని వైద్యులు చెబుతున్నారు.

### కొసమెరుపు ఇంకా దారుణం

కొనుక్కున్న భూమి అతనికి దక్కలేదు.. అతనిచ్చిన కోటీ 12 లక్షలూ తిరిగి వచ్చే పరిస్థితి లేదు. పైన ఇచ్చిన 12 లక్షలు కూడా సూసైడ్ లెటర్ లో రాసిన పెద్దమనుషులు.. కోటి రూపాయలు రిటర్న్ ఇచ్చేందుకు ‘కమీషన్ బేసిక్’లో ఇచ్చినవంట. ఇందులో ఇంకో ట్విస్ట్ ఏంటంటే.. మహేష్ రెడ్డి తనకు అర్జంట్ గా రూ.5 లక్షలు కావాలని.. పెళ్లి ఉందని అప్పు రూపకంగా తీసుకుని బాండ్ పేపర్ కూడా రాసివ్వడం గమనార్హం. చివరికి ఈ సొమ్ము ఇవ్వడానికి కూడా వారు ‘ఛల్ దొబ్బెయ్.. ఎక్కడిరా.. ఎవడ్రా నువ్వు.. అంత మొగోనివా..’ అంటూ పచ్చి బూతులు మాట్లాడి ఇజ్జద్దీయడంతో ‘జీవితంపై విరక్తి’ చెందిన నాగేశ్వర్ చావే శరణ్యమనుకున్నాడు.

### తన చావు కుల సంఘం పెద్దలకు గుణపాఠం కావాలి

తన చావు జనాల సొమ్ముతో జల్సాలకు మరిగిన కుల పెద్దలకు ఒక గుణపాఠం కావాలని..తన చావుకు కారణమైన ‘కులపెద్దల’పేర్లను నాగేశ్వర్ సూసైడ్ నోట్ లో రాసి పెట్టారు.తన మరణాంతరం కుల పెద్దల నుంచి డబ్బులు ఇప్పించి రోడ్డునపడ్డ తన కుటుంబాన్ని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్.. జిల్లా ఎస్పీలను వేడుకోవడం గుండెను పిండేసింది.రోజురోజుకు కులసంఘాల దాష్టికాలు..వీడీసీల ఆగడాలు మరింత శృతిమించుతున్నాయి.ఇలా ఇంకెంతమంది ప్రాణాలను బలిగొంటారో.?

### నాగేశ్వర్ ను చూసి చలించిన విప్ ఆది శ్రీనివాస్

తన నియోజకవర్గమైన వేములవాడ పరిధిలోకి వచ్చే కథలాపూర్ ‘వార్త’ విలేఖరి ‘ఆత్మహత్యాయత్నం’ చేశారన్న సమాచారం అందుకున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హుటాహుటిన జగిత్యాల చేరుకున్నారు. అపస్మారక స్థితిలో చికిత్స పొందుతున్న నాగేశ్వర్ ను విషయం అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఏదో చెప్పేందుకు యత్నించినా మాటలు సరిగ్గా వినిపించలే. తనకు చిరపరిచితుడైన పాత్రికేయుడికి ఇలాంటి దుస్థితి రావడం విచారకరమన్నారు. కుటుంబసభ్యులను ఓదార్చారు. నాగేశ్వర్ సోదరులైన శంకరవరప్రసాద్.. ఈశ్వరవరప్రసాద్ లతో ఆది శ్రీనివాస్ మాట్లాడి తనతో ఏం సహాయం కావాలన్నా అర్ధరాత్రి కూడా అందుబాటులో ఉంటానని మాటిచ్చారు. ఆయన వెంట మేడిపల్లి కాంగ్రెస్ నాయకులు కుందారపు జలంధర్, మకిలి ఇస్మాయిల్ తదితర నాయకులు కార్యకర్తలు ఉన్నారు. వార్త విలేకరి ఆత్మహత్యాయత్నం ఉదంతం జిల్లాలో చర్చానీయాంశమైంది.



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం 12 జూన్ 2025 హైదరాబాద్




# చలరేగిన దక్షిణాఫ్రికా బౌలర్లు

## 4 వికెట్లు కోల్పోయి ఆస్ట్రేలియా

దక్షిణాఫ్రికా జట్టు 2025 ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ను అద్భుతంగా ప్రారంభించింది. లండన్‌లోని లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో బుధవారం, జూన్ 11న ఫైనల్ మ్యాచ్‌లో ఉదయం సెషన్‌లోనే ఆస్ట్రేలియా టాపార్డర్ బ్యాటర్లు ఔటయ్యారు. సఫారీ పేసర్లు మార్కో జాన్సన్, కగిసో రబాడ బంతులకు ఆసీస్ బ్యాటర్ల వద్ద సమాధానం లేకుండా పోయింది. ఆస్ట్రేలియా తొలి సెషన్లోనే నలుగురు స్టార్ బ్యాటర్ల వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.ఆస్ట్రేలియా ప్రస్తుతం లంచ్ సమయానికి 67/4 స్కోరుతో ఉంది. లంచ్ అనంతరం మొదటి రోజు ఆట కొనసాగుతోంది. ప్రస్తుత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్లు ఆస్ట్రేలియా టాపార్డర్ ను సఫారీ పేసర్లు ఓ ఆటాడుకున్నారు. మొదట ఉస్మాన్ ఖవాజా (0) డకౌట్ అయ్యాడు. 20 బంతులాడిన ఖవాజా సఫారీ పేసర్ రబాడ బౌలింగ్ లో ఔటయ్యాడు. వన్ డౌన్ బ్యాటర్ కామెరాన్ గ్రీన్ (4)ను సైతం రబాడ పెవిలియన్ బాట పట్టించాడు. మార్నస్ లాబుషేన్ (17), స్టీవ్ స్మిత్ ఆసీస్ ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కానీ మార్కో జాన్సన్ బౌలింగ్ లో లబుషేన్ ఆడిన బంతిని కీపర్ వీరిన్నే అదుకోవడంతో నిరాశగా వెనుదిరిగాడు. దక్షిణాఫ్రికాకు తలనొప్పిగా మారతాడనుకున్న ట్రావిస్ హెడ్ (11) ను సైతం జాన్సన్ ఔట్ చేశాడు. హెడ్ ఆడిన బంతిని కీపర్ క్యాచ్ అందుకోవడంతో ఆసీస్ 4వ వికెట్ సైతం కోల్పోయింది. లంచ్ సమయానికి ఆస్ట్రేలియా 23.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 67 పరుగులు చేసింది. క్రీజులో స్టీవ్ స్మిత్ (37), వెబ్‌స్టర్ (0) ఉన్నారు.

# ఓపెనింగ్ కోసం రేసులో ముగ్గురు ప్లేయర్లు!





భారత్, ఇంగ్లాండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జూన్ 20న ఆరంభం కానుంది. ఆగస్టు 4 వరకు కొనసాగుతుంది. ఈ పర్యటన కోసం భారత జట్టు ఇంగ్లాండ్‌కు చేరుకుంది. గతంలో, ఇండియా ఎ జట్టు ఇంగ్లాండ్ లయన్స్‌తో ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతున్నప్పుడు, టీమ్ ఇండియా కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్ బ్యాట్ బలహీనంగా ఉన్నట్లు కనిపించింది. కాబట్టి, ఇప్పుడు కెఎల్ రాహుల్ స్థానం కూడా ప్రమాదంలో ఉందని చెప్పడం తప్పు కాదు.గత మ్యాచ్‌లో అభిమన్యు బ్యాట్ నిశ్శబ్దంగా ఉంది, కానీ రెండవ మ్యాచ్‌లో, జట్టు కెప్టెన్ అర్ధ సెంచరీ చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అభిమన్యు ఈశ్వరన్‌ను ఇండియా ఎ జట్టు కెప్టెన్‌గా నియమించారు. రెండవ టెస్ట్ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో, అభిమన్యు 13 బంతుల్లో 11 పరుగులకే ఔటయ్యాడు. రెండవ ఇన్నింగ్స్‌లో, కెప్టెన్ బ్యాట్ నుండి పరుగులు వచ్చాయి. రెండో ఇన్నింగ్స్‌లో అభిమన్యు ఈశ్వరన్ 92 బంతుల్లో 80 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు బలమైన స్థితిలో ఉంది. అతను కొన్ని పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయాడు. కానీ అతని అద్భుతమైన ప్రదర్శన టీం ఇండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో పెద్ద తేడాను కలిగిస్తుంది.నంబర్ వన్ స్థానంలో బ్యాటింగ్ చేసిన అభిమన్యు, కెఎల్ రాహుల్‌తో కలిసి రెండో వికెట్‌కు 88 పరుగులు జోడించాడు. అభిమన్యుకు గతంలో భారత టెస్ట్ జట్టులో అవకాశం లభించింది. కానీ అతనికి చివరి 11 మందిలో అవకాశం రాలేదు. అయితే, రోహిత్ రిటైర్మెంట్ తర్వాత, ఈసారి అభిమన్యు టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. అభిమన్యు 102 ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌ల్లో 7750 పరుగులు చేశాడు. ఈ కాలంలో, అతను 27 సెంచరీలు సాధించగా, 30 హాఫ్ సెంచరీలు కూడా అతని బ్యాట్ నుండి వచ్చాయి. భారత ఎ జట్టు ప్రాక్టీస్ మ్యాచ్‌లో కరుణ్ నాయర్ అద్భుతంగా రాణించాడు. డబుల్ సెంచరీ సాధించాడు. అంతకుముందు, కరుణ్ ఐపిఎల్, దేశీయ క్రికెట్‌లో కూడా చారిత్రాత్మక పని చేశాడు. కాబట్టి, కరుణ్ నాయర్ ఓపెనర్‌గా ఎంపిక కావచ్చు. మరోవైపు, కెఎల్ రాహుల్ కూడా సెంచరీ చేసి రోజును కాపాడుకున్నాడు. కాబట్టి ఇప్పుడు ఈశ్వరన్‌కు అవకాశం లభిస్తుందో లేదో చూడాలి. యశస్వి జైస్వాల్ ఓపెనర్ గా బరిలోకి దిగనున్నాడు. అయితే మరో ఓపెనింగ్ స్లాట్ కోసం ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొని ఉంది. రేసులో కేఎల్ రాహుల్, అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్ లు ఉన్నారు.

**టీమిండియా:** శుబ్‌మాన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్/వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), అభిమన్యు ఈశ్వరన్, మహ్మద్ జయస్వర్, మహ్మద్ జయస్వర్, బి.ఎస్. ప్రసిద్ కృష్ణ, కరుణ్ నాయర్, వాషింగ్టన్ సుందర్, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్.

# శ్రేయస్ ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై గంగూలీ తీవ్ర విమర్శలు



శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో టీమిండియా ఇంగ్లాండ్‌తో 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం సన్నాహాలు చేస్తోంది. యువ ఆటగాళ్లతో నిండిన ఈ జట్టుకు ఇంగ్లాండ్‌లో గెలవడం కష్టమే కానీ అసాధ్యం కాదు. ఇటువంటి సమయంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై తీవ్ర విమర్శలు గుప్పించారు.జూన్ 20 నుంచి భారత జట్టు తొలి టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. దీని కోసం జూన్ 7 నుంచి ఆటగాళ్లు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు. జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్, కరుణ్ నాయర్ వంటి ఆటగాళ్ల అనుభవం ఈ పర్యటనలో తప్పకుండా ఉపయోగపడుతుంది. అయితే చాలా మంది యువ ఆటగాళ్లకు ఇంగ్లాండ్ పరిస్థితులు సవాలుగా మారనున్నాయి. ఓ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. " ఆస్ట్రేలియాలో మన యువ జట్టు అద్భుతంగా రాణించింది. అప్పుడు రోహిత్-విరాట్ లేరు. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్, అభిమన్యు, యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్ తిరిగి వచ్చారు. నా దృష్టిలో ఇది వీరందరికీ ఒక అవకాశం.. ఎటువంటి ఒత్తిడి లేదు. ఈ పరిస్థితులు మీకు సవాలు విసురుతాయి కానీ మిమ్మల్ని తీర్చిదిద్దుతాయి కూడా."అని అన్నారు.ఈ ఇంటర్వ్యూలో సౌరవ్ గంగూలీ శ్రేయస్ అయ్యర్‌ను జట్టులో చేర్చకపోవడంపై సెలెక్టర్లపై సౌరవ్ గంగూలీ విమర్శలు గుప్పించారు. సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. " శ్రేయస్ అయ్యర్ ఒక సంవత్సరంగా తన అత్యుత్తమ ప్రదర్శన ఇస్తున్నాడు. శ్రేయస్ అయ్యర్ జట్టులో ఉండాల్సింది. శ్రేయస్ అయ్యర్ జట్టు నుంచి బయట ఉండాల్సిన ఆటగాడు కాదు. అయ్యర్ ఇప్పుడు ఒత్తిడిలో కూడా మంచి ఇన్నింగ్స్ లు ఆడుతున్నాడు. బాధ్యతలను అర్థం చేసుకుంటున్నాడు. షార్ట్ బంతులను కూడా ఆడుతున్నాడు. టెస్ట్ క్రికెట్ భిన్నంగా ఉన్నప్పటికీ శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌లో చేరితే అతని సామర్థ్యాన్ని చూడాలని కోరుకుంటున్నాను." అని గంగూలీ పేర్కొన్నారు.శ్రేయస్ అయ్యర్ టెస్ట్ కెరీర్‌ను పరిశీలిస్తే.. 14 మ్యాచ్‌లలో 24 ఇన్నింగ్స్‌లలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. అందులో ఒక సెంచరీ, 5 అర్థ సెంచరీలు ఉన్నాయి. శ్రేయస్ అయ్యర్ తన చివరి టెస్ట్ మ్యాచ్‌ను ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్ జట్టుతో ఆడాడు.

# మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో స్మృతి మంధాన



తాజా ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్ విడుదలలో భారత్‌కు చెందిన స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన తన స్థానం నిలుపుకోవడంలో విజయవంతమైంది. ఆమె ఇప్పటికీ రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇదే సమయంలో, ఇంగ్లాండ్‌కు చెందిన వికెట్ కీపర్-బ్యాటర్ అమీ జోన్స్ అత్యుత్తమ ఫామ్‌లో ఉండటంతో తన ర్యాంకింగ్స్‌ను క్షణాల్లో మార్చేసింది. వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుత సెంచరీలతో మెరిసిన జోన్స్, %×జజ% మహిళల %ాణ×% బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు ఎగబాకి ఏడవ స్థానానికి చేరుకుంది. అయితే ఇది తాత్కాలికం కాకుండా, రెండవ వన్డేలో 98 బంతుల్లో 129 పరుగులు చేసిన ఆమె, తన స్థిరతతో ప్రస్తుతం నాలుగో స్థానానికి చేరి 689 రేటింగ్ పాయింట్లను సొంతం చేసుకుంది. ఈ స్థాయికి చేరుకోవడం ద్వారా జోన్స్, లారా వోల్వార్ట్, స్మృతి మంధాన, నాట్ స్కైవర్-బ్రంట్‌లుగా పేరొందిన అగ్ర శ్రేణి త్రయానికి సమీప పోటీదారిగా నిలిచింది.ఇంగ్లాండ్ జట్టు వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌ను అజేయంగా ముగించడంలో అమీ జోన్స్ కీలక పాత్ర పోషించింది. అదే జోష్‌ను టీ20 సిరీస్‌కి కూడా తీసుకెళ్లి, ఆ సిరీస్‌ను 3-0 తేడాతో గెలుచుకోవడంలో వారు సమర్థత చూపారు. జోన్స్ ఫామ్‌తో పాటు బౌలింగ్ విభాగంలో కేట్ క్రాస్ కూడా అదరగొట్టింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆమె మొత్తం మూడు వికెట్లు తీసింది. ముఖ్యంగా చివరి వన్డేలో 1/15తో అద్భుత ఆర్థికంగా బౌలింగ్ చేసి టీమ్ విజయంలో తనవంతు పాత్ర పోషించింది. ఈ ప్రదర్శన వల్ల ఆమె %×జజ% మహిళల %ాణ×% బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో ఎనిమిదో స్థానానికి చేరుకుంది.ఇప్పుడు రాబోయే భారత పర్యటన నేపథ్యంలో, అమీ జోన్స్, కేట్ క్రాస్‌లు తమ మెరుగైన ప్రదర్శనలతో ర్యాంకింగ్స్‌లో మరింత ఎత్తుకు చేరే అవకాశాలు ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తంగా, ప్రస్తుతం మహిళల వన్డే క్రికెట్‌లో ర్యాంకింగ్స్ పోటీ అత్యంత ఉత్కంఠభరితంగా మారింది. లారా వోల్వార్ట్, మంధాన, నాట్ స్కైవర్‌లు టాప్‌లో కొనసాగుతుండగా, అమీ జోన్స్ తమ దూకుడు ప్రదర్శనతో అదే స్థాయికి చేరేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# ప్రాక్టీస్ సెషన్‌లో స్టేడియం పైకప్పునే బద్దలు కొట్టేశాడు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025)లో సూపర్ ఫ్లాప్ అయిన తర్వాత, భారత వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఇప్పుడు ఫామ్‌లోకి తిరిగి వస్తున్నట్లు కనిపిస్తోంది. జూన్ 20న ప్రారంభమయ్యే టెస్ట్ సిరీస్‌కు ముందు భారత సీనియర్ జట్టు ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేస్తోంది. ఈ సమయంలో, పంత్ సిక్స్ కొట్టడంతో స్టేడియం పైకప్పు దెబ్బతింది. ఈఎస్‌పీఎన్ క్రిక్ ఇన్ఫో ఖాతా నుండి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో, వాషింగ్టన్ సుందర్ బంతిని నెట్స్‌లో రిషబ్ పంత్ భారీ షాట్ ఆడగా.. అది కాస్తా స్టేడియం పైకప్పును తాకింది. దాంతో స్టేడియం పైకప్పు విరిగిపోయినట్లు చూడవచ్చు.

ఐపీఎల్ 2025లో లక్నో సూపర్‌జెయింట్స్ రికార్డు స్థాయిలో రూ. 27 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత, పంత్ సీజన్ అంతా ఫామ్‌లో లేడు, చివరికి ఎటువంటి ప్రాముఖ్యత లేని మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. అతని జట్టు ఆ మ్యాచ్‌లో కూడా ఓడిపోయింది. అయినప్పటికీ, %దీజజ×% అతనికి భారత టెస్ట్ జట్టు వైస్ కెప్టెన్‌గా పదోన్నతి కల్పించింది. భారత క్రికెట్ జట్టు ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో ఒక వీడియో పోస్ట్ చేయబడింది. దీనిలో కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, రిషబ్ పంత్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజాతో సహా చాలా మంది ఆటగాళ్ళు యాక్షన్‌లో కనిపిస్తున్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సహా కోచింగ్ సిబ్బంది కూడా ఆటగాళ్లతో మాట్లాడుతూ నెట్స్‌లో చెమటలు పడుతూ వారికి మార్గనిర్దేశం చేస్తున్నారు. గిల్, పంత్ బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయగా, సిరాజ్ మరియు బుమ్రా బౌలింగ్ చేస్తున్నారు. ఫీల్డింగ్ కోచ్ టి దిలీప్ నాయకత్వంలో జట్టు ఫీల్డింగ్ కూడా ప్రాక్టీస్ చేసింది. ఒక వీడియో ప్రకారం, ఈ ప్రాక్టీస్ సెషన్‌లో ప్రధాన భాగం బుమ్రా మరియు కెప్టెన్ గిల్ మధ్య జరిగిన ముఖాముఖి పోరాటం. గిల్ బుమ్రా బంతులను వదిలేయడం లేదా ఇబ్బంది పడటం కనిపించింది.

# ఆర్సీబీ గెలుపు వీడియోను ఎందుకు తొలగించారు?

## విజయ్ మాల్యా కొడుకు ఆగ్రహం



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 18 ఏళ్ల తర్వాత తమ తొలి ఐపీఎల్ ట్రోఫీని గెలుచుకుంది. రజత్ పాటిదార్ కెప్టెన్సీలో ఆర్సీబీ జట్టు ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి టైటిల్ సాధించింది. తొలి సీజన్ నుంచి ఆర్సీబీ తరపున ఆడుతున్న విరాట్ కోహ్లీకి కూడా ఇది తొలి ఐపీఎల్ ట్రోఫీ. ఈ కారణంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి. ఆర్సీబీ జట్టు మాజీ యజమాని విజయ్ మాల్యా కుమారుడు సిద్ధార్థ్ మాల్యా కూడా ఈ వేడుకలకు సంబంధించిన ఒక వీడియోను షేర్ చేశారు. అయితే ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ తొలగించింది. ఆర్సీబీ విజయం తర్వాత సిద్ధార్థ్ మాల్యా మ్యాచ్ చివరి క్షణాలకు సంబంధించిన కొన్ని వీడియోలను షేర్ చేశారు. ఆ వీడియోలో ఆయన టీవీ చూస్తున్నాడు. చివరి బంతి తర్వాత ఆర్సీబీ జట్టు గెలిచిన వెంటనే విజయ్ మాల్యా ఆనందంతో ఏడవడం ప్రారంభించారు. ఆయన కన్నీళ్లు ఆగడం లేదు. అయితే ఇన్‌స్టాగ్రామ్ ఆ వీడియోను తొలగించడమే కాకుండా.. సిద్ధార్థ్ మాల్యా ఖాతాపై కొన్ని రోజుల పాటు తన ఫాలోవర్లతో మాట్లాడకుండా నిషేధం విధించింది.సిద్ధార్థ్ మాల్యా ఇన్‌స్టాగ్రామ్ ఖాతాపై నిషేధం తొలగిపోగానే.. ఆయన ఒక వీడియో షేర్ చేస్తూ తన ఆగ్రహాన్ని వెళ్లగక్కారు. "ఆర్సీబీ విజయం తర్వాత నేను ఒక భావోద్వేగ వీడియోను షేర్ చేశాను. చాలా మంది దానిని ఇష్టపడ్డారు. కానీ ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ తొలగించింది. నన్ను ఫాలోవర్లతో మాట్లాడకుండా నిషేధించింది. అందులో కాపీరైట్ విధానాన్ని ఉల్లంఘించారని ఆరోపించింది. అయితే అందులో కేవలం బ్యాక్‌గ్రౌండ్‌లో మ్యాచ్ దృశ్యాలు మాత్రమే ఉన్నాయి. ఇది పూర్తిగా అసంబద్ధం." అని సిద్ధార్థ్ మాల్యా అన్నారు.బీసీసీఐ, ఐపీఎల్ ఈ చారిత్రక క్షణాన్ని తన నుంచి లాగేసుకున్నాయని సిద్ధార్థ్ మాల్యా ఆరోపించారు. సిద్ధార్థ్ తొలి సీజన్‌లలో ఆర్సీబీకి మద్దతుగా ప్రతి మ్యాచ్‌కీ స్టేడియానికి వచ్చేవారు. కానీ బ్యాంక్ కుంభకోణం ఆరోపణల తర్వాత విజయ్ మాల్యా తన కుటుంబంతో సహా భారతదేశం విడిచి పారిపోయారు. 2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పుడు విజయ్ మాల్యా ఆర్సీబీ జట్టు యజమానిగా ఉండేవారు. కానీ ఇప్పుడు ఈ జట్టు యజమాన్యంలో ఆయనకు ఎటువంటి వాటా లేదు. 18 ఏళ్ల తర్వాత ఐపీఎల్ 2025లో ఆర్సీబీ తమ తొలి టైటిల్‌ను గెలుచుకుంది. నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించారు.

# ఆర్సీబీ ఫ్రాంచైజీలో వాటాను అమ్ముతారని జోరుగా ప్రచారం

## వార్తలపై బీఎస్సీ స్టాక్ ఎక్స్ చేంజీ ఆరా..

తమ ఫ్రాంచైజీని అమ్మేస్తురంటూ వస్తున్న ఊహాగానాలపై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మేనేజ్మెంట్ స్పందించింది. తాజాగా బీఎస్సీ స్టాక్ ఎక్సచేంజీకి రాసిన లేఖలో దీనిపై స్పష్టత నిచ్చింది. నిజానికి ఇటీవల ఆర్సీబీ ఫ్రాంచైజీ టాక్ ఆఫ్ ద టౌన్ అయింది. ఈనెల 3న తొలి టైటిల్ గెలిచి, 18 ఏళ్ల కలను సాకరం చేసుకున్న ఈ జట్టుకు ఆ తర్వాత రోజే షాక్ ఎదురైంది.బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం పరిసరాలలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, పదుల సంఖ్యలో అభిమానులు గాయపడ్డారు. అలాగే ఈ దుర్ఘటనపై కన్నెర్ర చేసిన కర్ణాటక ప్రభుత్వం ఫ్రాంచైజీ అధికారులు, ఈవెంట్ మేనేజ్మెంట్ కంపెనీ డీఎన్ఏపై కూడా కేసులు నమోదు చేసి పలు అరెస్టులు చేసింది. ఈ నేపథ్యలో ఫ్రాంచైజీలో వాటాను అమ్మడానికి మేనేజ్మెంట్ సిద్ధమైందనే వార్తలు హల్చల్ చేశాయి. ఇన్నాళ్లు అందని ద్రాక్షలా ఉన్న టైటిల్ దక్కడంతోపాటు వివాదాల నుంచి బయట పడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో చర్చ జరిగింది. తాజాగా ఆర్సీబీ మేనేజ్మెంట్ దీనికి ఫుల్ స్టాప్ పెట్టింది. ఇక ఆర్సీబీ అమ్మకం వార్తలతో ఆర్సీబీ యాజమాన్యానికి చెందని కంపెనీల షేరు మూడు శాతం ఎగబాకింది. దీంతో రంగంలోకి దిగిన బీఎస్సీ స్టాక్ ఎక్స్ చేంజీ అమ్మకానిపై వివరణ కోరింది. దీనికి జవాబిచ్చిన యాజమాన్యం.. తమకు ఇప్పట్లో ఆర్సీబీని అమ్మే ఉద్దేశం లేదని, ఇవన్నీ పుకార్లేనని స్పష్టం చేసింది. దీంతో ఆర్సీబీ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ఐపీఎల్‌ను ప్రారంభ ఎనిమిది జట్లలో ఆర్సీబీ ఒకటి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆర్సీబీ యాజమాని అయిన యునైటెడ్ స్పిరిట్స్‌ను విజయ్ మాల్యా సొంతం చేసుకున్నారు. యునైటెడ్ స్పిరిట్స్‌ను బ్రిటిష్‌కు చెందిన డియాజియో కొనుగోలు చేసింది. ఆ తర్వాత ఆర్సీబీ యాజమాన్యం డియాజియోకు వెళ్లింది. 2008 నుంచి ఐపీఎల్ ఆడుతున్న రాయల్ ఛాలెంజర్స్ ఈ ఏడాది తొలిసారి టైటిల్‌ను గెలుచుకుంది. దీంతో ఆ జట్టు అభిమానుల సంబరాలు అంబరాన్ని అంటాయి. అయితే అంతలోనే అనేక మలుపులు చోటు చేసుకున్నాయి. ఇక బెంగళూరు తొక్కిసలాటాపై ఐపీఎల్ మాజీ కమిషనర్ లలిత్ మోదీ విచారం వ్యక్తం చేశాడు. అలాంటి దుర్ఘటన జరిగి ఉండకుండా చర్యలు తీసుకునే ఉంటే బాగుండేనని వ్యాఖ్యానించాడు. బెంగళూరు తొక్కిసలాటలో అన్ని రంగాల వైఫల్యం కనిపిస్తోందని మోదీ వ్యాఖ్యానించాడు. ప్రభుత్వ అధికారులతోపాటు టీమ్ మేనేజ్మెంట్ సరిగ్గా ఏర్పాట్లు చేయకుండానే ఇంత భారీ ప్రొగ్రామ్ ఏర్పాటు చేయడం సరికాదని తెలిపాడు. ఇలాంటివి అవాయిడ్ చేస్తే బాగుండేనని పేర్కొన్నాడు. నిజానికి ఉత్సవ వేడుకలను ఆదివారానికి షిఫ్ట్ చేయాలని పోలీసులు సూచించినా, విదేశీ ప్లేయర్లు అందుబాటులో ఉండరంటూ హడావిడిగా ఫ్రాంచైజీ యాజమాన్యం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..







## మత్తెక్కించేస్తున్న శాలిని పాండే

శాలిని పాండే తరవాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదు. బాలీవుడ్‌లో మాత్రం అవకాశాలు దక్కించుకుంటోంది. ఈ మధ్య ఈ అమ్మడు తన ఎక్స్‌పోజింగ్‌తో కుర్రకారును మత్తెక్కిస్తోంది. తాజాగా శాలిని ఫోటోలు హాట్‌హాట్‌గా మారాయి.



## న్యూ ఏజ్ లవ్ స్టోరీ సయారా

యష్ రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ మీద మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'. ఈ మూవీతో అహాన్ పాండే తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో అనీత్ పద్దా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన 'సయారా' టీజర్, టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ అని, నేటి ట్రెండ్‌కి, యూత్‌ని అద్దం పట్టేలా ఉందని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. తాజాగా సయారా నుంచి రెండో పాటను రిలీజ్ చేశారు. 'బర్బాద్' అంటూ సాగే ఈ పాటను యంగ్ సెన్సేషన్ జుబి న్ ఆలపించారు. ఈ పాటకు ది రిష్ సాహిత్యాన్ని అందించడమే కాకుండా బాణీని సమకూర్చారు. ఇక ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ కోసం జుబిన్‌ను ఎంచుకోవ డానికి ప్రత్యేక కారణం ఉందని దర్శకుడు మోహిత్ తెలిపారు. ఈ మేరకు మోహిత్ మాట్లాడుతూ.. 'ప్రేమ పాటల్ని పాడేందుకు ప్రతీ తరంలో ఓ గాయకుడు పుట్టుకొస్తారు. ఈ తరానికి జుబిన్ అలాంటి ఓ గ్రేట్ సింగర్. సయారా టైటిల్ ట్రాక్‌కి మాకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత మళ్లీ ఇలా 'బర్బాద్'ను తీసుకు వస్తున్నాం. ఈ మూవీని జూలై 18న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.





## రిలీజ్‌కు రెడీ అయిన నిశ్శబ్ద

మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నిశ్శబ్ద చిత్రాన్ని శ్రీరిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమ–ణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న నిశ్శబ్ద సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్‌ను హైదరాబాద్‌లో ఘనం గా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ 'నిశ్శబ్ద టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా.సినిమా కూడా అంతే బాగుంటు–ంది. త్వరలోనే మా మూవీని థియేటర్స్ లోకి తీసుకొస్తాం. ఇంకా నాలుగైదు ఆసక్తికరమైన మూవీస్ మా ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. ప్రస్తుతం ఆ చిత్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి'అని అన్నారు. డైరెక్టర్ రమణమూర్తి తంగెళ్లపల్లి మాట్లాడుతూ 'నిశ్శబ్ద చిత్రాన్ని హారర్‌గా థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నాను. ఈ సినిమా చేసే క్రమంలో ప్రొడ్యూసర్ శ్రీనివాస్ ఎంతో సపోర్ట్ అందించారు. అందరి ఆదరణతో 'నిశ్శబ్ద' సినిమా త్వరలోనే థి యేటర్స్‌లోకి వచ్చి మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నా'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ని ర్మాత ఎం. సంధ్యారాణి, హీరో మనోజ్ కుమార్, హీరోయిన్ ఆశితరెడ్డి, సూర్య, నాగలక్ష్మిపాల్గొన్నారు.




## కుబేర నుంచి డుండుం పాట

నాగార్జున, ధనుష్, రష్మిక మందన్న కాంబినేషన్‌లో టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'కుబేర'. సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మాతలు. జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచిన మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన పాటలు, గ్లిమ్స్ టీ-జర్ మూవీపై అంచనాలను రెట్టింపు చేశాయి. ఈనేపథ్యంలో ఈ చిత్రం నుంచి పీపీ డుండుండుం అంటూ కథానాయిక రష్మికపై చిత్రీకరించిన వీడియో సాంగ్‌ను మేకర్స్ బుధవారం ఉదయం విడుదల చేశారు. చైతన్య పింగళి సాహిత్యం అందించిన ఈ పాటను మంగ్లీ సోదరి ఇంద్రావతి చౌహాన్ ఆలపించగా రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చాడు. ఈ పాట వింటుంటే మరో హిట్ అవడమే గాక సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటుందని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## లేడీ డాన్‌గా అనుష్క

కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉ ంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు–ంది. పాత్ర రగ్గడ్‌గా..రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటుంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.




Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR.** **RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## రైతు నీటిగోస తీర్చిన మహానేతపై విచారణలా.!

- రాజకీయ కక్ష సాధింపు, వేధింపుల కోసమే కమిషన్ విచారణ
- కెసిఆర్ పై అవినీతి కుట్రలు చేస్తున్న రేవంత్ సర్కార్ కు కాలం చెల్లింది
- బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నేటి సాక్షి, నర్సంపేట,జూన్ 11:** రైతుల నీటీ గోస తీర్చిన మహానేతపై రాజకీయ కక్ష సాధింపు వేధింపుల కోసమే కమిషన్ విచారణ కెసిఆర్ పై అవినీతి కుట్రలు చేస్తున్న రేవంత్ సర్కారుకు కాలం చెల్లిందని బిఆర్ఎస్ సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు బుధవారం పత్రికా విలేకరులతో వారు మాట్లాడుతూ తెలంగాణ కరువును తీర్చిన జీవధార కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ జాతిపిత ఉద్యమ నేత కేసిఆర్ ని విచారణకు పిలవటం అంటే ఇది తెలంగాణకు చీకటి రోజు కాళేశ్వరం తో కరువు నేలను సస్యశ్యామలం చేసిన గొప్ప నేత కేసిఆర్ పై విచారణ చేపట్టడం అంటే రేవంత్ రెడ్డి కక్ష సాధింపు వైఖరి స్పష్టంగా కనబడుతుంది. కాళేశ్వరం గురించి అవగాహన లేని దద్దమ్మలు కాంగ్రెస్ నేతలు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు త్రాగునీరు అందుతుంది తెలంగాణను పచ్చని మాగాణంగా గా మార్చిన భగీరథుడు కేసీఆర్.దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను నిలిపింది కేసీఆర్. కెసిఆర్ పేరును మసకబార్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు. కానీ అది కుదరదని ఆయన తెలుసుకుంటే మంచిది. రాజకీయ కక్ష సాధింపులు వేధింపులు లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నాడు. తెలంగాణ ఉద్యమాన్ని, తర్వాత ప్రభుత్వాన్ని గొప్పగా నడిపిన వ్యక్తి కేసీఆర్. స్వరాష్ట్ర సాధన, సాధించిన తెలంగాణలో ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందించి తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్ గా నిలిపిన నేత కేసిఆర్. 60 ఏళ్లలో తెలంగాణను అరిగోసలు పెట్టిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బతుకు మార్చిన కేసీఆర్ పై విచారణ కు పిలవడం అంటే ఇది నిజంగా హేయమైన చర్య. ముమ్మాటికి కాళేశ్వరం తెలంగాణ జీవధారనే. యావత్ తెలంగాణ సమాజం రైతన్నలు నేడు కేసీఆర్ కి మద్దతుగా నిలుస్తున్నారు. తెలంగాణ దిశా దశను మార్చిన కేసీఆర్ ని, వారి స్థాయిని



తగ్గించే కుట్ర జరుగుతుంది. మీరు ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ స్థాయి మరింత పెరుగుతుంది తప్ప తగ్గదుగాక తగ్గదు.కమిషన్ ముందు వాస్తవాలను కేసీఆర్ హరీష్ రావు స్పష్టంగా తెలియజేశారు.రేవంత్ సర్కార్కు కాలం చెల్లింది. ఆరు గ్యారంటీ లు అమలు చేయకుండా కక్షసాదింపు రాజకీయాలకు పాల్పడుతున్నాడు. ప్రజాక్షేత్రంలో రేవంత్ కు ప్రజలు బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా వారు తెలిపారు

## అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం

### తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా గోవిందు నాగరాజు.



**నేటి సాక్షి,నర్సంపేట, జూన్ 11:** అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన గోవిందు నాగరాజు ఎన్నికైనట్టు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం సౌత్ చైర్మన్ సయ్యద్ కాజిమ్ అలీ హష్మీ తెలిపారు ఈ సందర్భంగా గోవింద్ నాగరాజు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని నా మీద నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా గోవిందు నాగరాజు కి స్నేహితులతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

## పాఠశాల పారిశుధ్య సహాయకులకు శిక్షణ



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కోరుట్ల మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ప్రధానోపాధ్యాయులకు మరియు పాఠశాల పారిశుధ్య సహాయకులకు (స్కావేంజర్) బుధవారం శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలు, బాల, బాలికల మూత్రశాలలు,తరగతి గదులు, చెట్లు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అల్లమయ్య గుట్ట ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ అనిల్ మాట్లాడుతూ వర్ష కాలం కాబట్టి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి, నీటి నిల్వలు పాఠశాల ఆవరణలో ఉండకుండా చూడాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనందరావు,ఎ. శ్రీనివాస్,నల్ల భూమయ్య, కృష్ణ మోహన్ రావు, ఆర్.పి శ్రావణ్ , సి.ఆర్.పి లు పి.గంగాధర్, జ్యోతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగిత్యాల రూరల్ సిఐ గా సుధాకర్




**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల రూరల్ ఇన్స్పెక్టర్ గా సుధాకర్ బుధవారం రోజు బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు ప్రతిష్టాపన



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 11 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని ఎలిగండ్ల గ్రామంలో బుధవారం భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం లో భాగంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కార్యకర్తలు మరియు ఎలిగండ్ల గ్రామస్తులు మరియు యువకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హనుమంతు రాములు,రాజు, ఓబులేష్, వెంకటేష్,అనిల్ కుమార్, ఆనంద్ కుమార్,ఎల్ల గౌడ్, శ్రీరాములు, నరేష్ గౌడ్, మోనిష్ రాజు అంజయ్య ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి ఘనంగా సన్మానం



**నేటి సాక్షి,నారాయణపేట,, జూన్ 11 :** మంత్రిగా ఎన్నికబడిన ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి గారినీ మరికల్ మత్స్యశాఖ సహకార సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ కలిసి శాలువను పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కానుగంటి కృష్ణయ్య , పటేల్ శివ రాములు , పటేల్ శ్రీను తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం

- బడి గంటలు..మోగే వేళ.
- ఇక 'ఆటాపాట'లకు స్వస్తి.. 'పుస్తకాల'తో దోస్తీ



**నేటి సాక్షి - కోరుట్ల రాధారపు నర్సయ్య :** దాదాపు రెండు నెలలుగా మూగబోయిన బడిగంటలు నేటి నుంచి మోగనున్నాయి. తెలంగాణాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ విద్యాసంస్థలకు నిన్నటితో (జూన్ 11) తో వేసవి సెలవులు ముగిశాయి..నేటి నుంచి (జూన్ 12) స్కూళ్ళన్నీ తెరుచుకోనున్నాయి. ఇన్నిరోజులు వేసవి సెలవులను ఎంజాయ్ చేసిన విద్యార్థులను ఒక్కసారిగా స్కూల్ కి వెళ్లమంటే బాధ కలుగుతుంది. కానీ వేసవితోనే సెలవులు ముగియలేదు... ఈ అకడమిక్ ఇయర్ లో ఇంకా చాలా హాలిడేస్ ఉన్నాయని విద్యార్థులు గుర్తించాలి. ఇదీ 2025-26 అకాడమిక్ ఇయర్

**తెలంగాణ అకడమిక్ క్యాలెండర్ ఇదే.**

తెలంగాణలో జూన్ 12 నుండి స్కూళ్లు పున:ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఈ అకడమిక్ ఇయర్ (2025-26) కి సంబంధించిన ప్రణాళికలను విద్యాశాఖ రూపొందించింది. ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నుండి ముగింపు వరకు విద్యాబోధన, సిలబస్, పరీక్షలు, సెలవులు, ఇతర ముఖ్యమైన అంశాలతో కూడిన వివరాలతో అకడమిక్ క్యాలెండర్ ను విడుదల చేసింది విద్యాశాఖ. ఈ విద్యా సంవత్సరం 2025, జూన్ 12 నుండి 2026, ఏప్రిల్ 24 వరకు కొనసాగుతుంది. అంటే ఏప్రిల్ 23, 2026 లాస్ట్ వర్కింగ్ డే.. ఆ తర్వాత దాదాపు రెండునెలలు వేసవి సెలవులుంటాయి. 2026 లో వేసవి సెలవులు ఏప్రిల్ 24 నుండి జూన్ 12 వరకు కొనసాగుతాయని విద్యాశాఖ ప్రకటించింది. ఈ అకడమిక్ ఇయర్ లో మొత్తం 230 వర్కింగ్ డేస్ ఉంటాయి. ఈ మేరకు విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణా అకడమిక్ క్యాలెండర్ 2025-26 కు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసారు.

**ఈ ఇయర్ లో సెలవులెన్నంటే..!**

తెలంగాణలో ఈ విద్యాసంవత్సరంలో వచ్చే సెలవులెన్నో తెలుసా? వేసవి సెలవులు ముగిసి స్కూళు ప్రారంభం అవుతున్నాయని విద్యార్థులకు బాధ వద్దు... ఎందుకంటే ఈ అకడమిక్ ఇయర్ భారీ సెలవులు వస్తున్నాయి. పండగలు, జాతీయ పర్వదినాలు, ఇతర వేడుకలతో పాటు వచ్చేఏడాది వేసవి సెలవులు కలుపుకుని మొత్తం విద్యాసంవత్సరంలో 135 రోజుల సెలవులు వస్తున్నాయి. సంవత్సరంలో 365 డేస్ అయితే అకడమిక్ క్యాలెండర్ ప్రకారం స్కూల్స్ నడిచేది కేవలం 230 రోజులు మాత్రమే.

**పండగలే పండుగలు.!**

తెలంగాణలో పెద్ద పండగ దసరా... బతుకమ్మ వేడుకలను కూడా ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంటుంది. ఈ నేపథ్యంలోనే ఈ పండక్కి స్కూల్ విద్యార్థులకు భారీగా సెలవులు వస్తాయి. ఈ విద్యాసంవత్సరంలో కూడా సెప్టెంబర్ 21 నుండి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు ఇవ్వనున్నట్లు అకడమిక్ క్యాలెండర్ లో పేర్కొన్నారు.ఇక క్రిస్టియన్లు ఎంతో పవిత్రంగా జరుపుకునే క్రిస్మస్ కు డిసెంబర్ 23 నుండి డిసెంబర్ 27 వరకు సెలవులు ఇవ్వనున్నారు... కానీ ఈ సెలవులు మిషనరీ స్కూళ్లలో చదివే విద్యార్థులకు మాత్రమే వర్తించనున్నాయి... మిగతా విద్యార్థులకు రెండు రోజులే సెలవు.వచ్చేఏడాది ఆరంభంలో అంటే జనవరి 2026 లో సంక్రాంతి సెలవులు వస్తున్నాయి. ఈ అకడమిక్ ఇయర్ లో జనవరి 11 నుండి జనవరి 15 వరకు అంటే ఐదురోజులు సంక్రాంతి సెలవులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇలా కీలకమైన పండగలకు భారీ సెలవులు రాగా మిగతా పండగలు, ప్రత్యేక రోజుల్లో సెలవులు రానున్నారు.

**అన్నీ కలుపుకుని 135 రోజుల సెలవులు.!**

అకడమిక్ క్యాలెండర్ లో పేర్కొనకున్నా మరిన్ని సెలవులు తెలంగాణ అకడమిక్ క్యాలెండర్ పేర్కొన్నట్లు 230 రోజులు వర్కింగ్ డేస్ చాలా కష్టం. ఎందుకంటే వాతావరణ పరిస్థితులు, బంద్ లు వంటి వివిధ కారణాలతో స్కూళ్లు మూతపడవచ్చు. అంటే స్కూళ్ళకు 135 రోజులకంటే ఎక్కువగానే సెలవులు వచ్చే అవకాశం ఉంది.గతేడాది భారీ వర్షాలు, వరదల కారణంగా స్కూళ్లకు సెలవులు ఇచ్చారు. ఈసారి కూడా ఇలా వర్షాలు దంచికొడితే ముందుగా స్కూళ్లకు సెలవులు ఇస్తారు. ఇలా వాతావరణ పరిస్థితుల కారణంగా స్కూళ్లకు సెలవులు పెరిగే అవకాశాలుంటాయి. ఇక విద్యార్థి సంఘాలు, ఇతర యూనియన్స్, రాజకీయ పక్షాల బంద్ ల కారణంగా కూడా స్కూళ్లకు సెలవులు వస్తాయి. ఇక స్థానిక వేడుకలు, ఇతర పరిస్థితుల కారణంగా కొన్ని స్కూళ్ళకు ప్రత్యేక సెలవులు వస్తాయి. ఇలా మొత్తంగా అకడమిక్ క్యాలెండర్ లో పేర్కొన్నట్లు కేవలం 135 రోజులే కాదు... విద్యార్థులకు మరిన్ని సెలవులు వచ్చే అవకాశాలుంటాయి.

**ఇక అసలు విషయానికొస్తే..**

వేసవి మొత్తం..ఐస్ లా కరిగిపోయినా.. విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం 'ఖర్చులు' తడిసి మోపెడవుతున్నాయని గుండెలు బాదు కుంటున్నారు .ప్రైవేటు పాఠశాలలలో అడ్మిషన్ ఫీజులు.. ట్యూషన్ ఫీజులు.. బుక్స్.. బ్యాగులు.. టైలు..బెల్టులు.. బూట్లు. .యూనిఫాంలు.. స్టేషనరీ.. బస్సు.. వ్యాన్..ఆటో ఫీజులు వెరసి మోయలేని బరువే అవుతోంది.!

**సర్కారు వారి పాఠశాలలూ అంతే.!**

ప్రైవేటే కాదు.. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఒక్క ఫీజులు మినహా మొత్తం 'సేమ్ టు సేమ్'.! ప్రభుత్వ ఉపాధ్యాయులు.. కొందరు ప్రధానోపాధ్యాయులు కూడా ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నడిపేందుకు..తామూ ర్యాంకులు సాధించేందుకు 'తగ్గేదేల్యా'..అంటూ ప్రణాళికలు రచించుకుంటుండడంతో ఆ పిల్లల తల్లిదండ్రులకు ఖర్చులు తప్పేలా లేవు.

**అడ్డగోలుగా దోపిడీలు**

ఇదే అదనుగా ఆటోలు..వ్యానుల వాళ్లు పెట్రోల్ డీజిల్ రేట్లు పెరిగాయని..మాకూ కుటుంబ ఖర్చులు పెరిగాయని .. ఫీజులు పెంచకతప్పట్లేదంటూ పేర్కొంటుండడం గమనార్హం.

**దొరకని అప్పులు..తప్పని తిప్పలు**

తమకు సరిగా చదువులు లేకపోయినా..తామ పిల్లలైనా బాగా చదువుకోవాలన్న ఆశతో తల్లిదండ్రులు 'ఖరీదైన కార్పొరేట్ స్కూల్లో' చేర్పిస్తూ 'జేబులు ఖాళీ' చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇటు స్కూల్ ఫీజులు యేడాదికి ఒక్కసారే కట్టేవాళ్లకు 5% డిస్కౌంట్ ఇస్తుంటే..6 నెలలకోసారి కడతామని కొందరు పేరెంట్స్ చెప్పుకుంటున్నారు.అటు పుస్తకాలు.. ఇతరత్రా స్టేషనరీ.. షాపింగ్ లకోసం నగదు రూపంలో నే చెల్లించాల్సి వస్తుంది.దీంతో తప్పనిసరిగా పేరెంట్స్ అప్పుల వేటలో పడ్డారు.కానీ..ఎక్కడా రూ.10.వేల అప్పు పుట్టట్లేదు.దీంతో గత్యంతరం లేక మెడలో చైన్ లు..చెవి కమ్మలను 'గోల్డ్ లోన్'లు తీసుకుంటూ పిల్లలకు 'బడికి అవసరమైన సామగ్రి' కొనడంలో తలమునకలై ఉన్నారు.దీన్నే అంటారేమో..ఒకప్పుడు బడులకు పిల్లలు 'చదువు'కునేందుకు వెళితే.. ఇప్పుడు చదువు-'కొనుక్కు'నేందుకు వెళుతున్నారని నాటి పెద్దలు విచారం వ్యక్తం చేస్తున్నారు.!!

## స్కూల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి, కమిషనర్ మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఒకటవ డివిజన్ పరిధిలోని పద్మావతినగర్ లో నిర్మించిన ఎంపిపి స్కూల్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ నారపురెడ్డి మౌర్య ప్రారంభించారు. స్కూల్ ఆవరణను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్డీఏ కూటమి వచ్చిన వెంటనే స్కూల్ పనులు ప్రారంభించి ఏడాది లోపే ప్రారంభించుకోవడం విద్యకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. విద్యారంగాన్ని అభివృద్ధిపరిచి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పథకం కింద ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యాసామాగ్రిని విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన తెలిపారు. పేదరికం చదవుకు అడ్డు రాకూడదని తల్లికి వందనం పథకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రశేపెట్టిందని ఆయన చెప్పారు. ఈ పథకం నిధులను నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతలకు గురువారం స్కూల్స్ ప్రారంభం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం జమ చేస్తుందని ఆయన తెలిపారు. అలాగే విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని అమలు చేస్తూ డ్రాప్ అవుట్స్ ను పూర్తిగా నియంత్రించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ తిమ్మినాయుడుపాలెం మాస్టర్ ప్లాన్ రోడ్డు వేయడంతో స్కూల్ భవనం తొలగించారని అన్నారు. అందుకు ప్రత్యామ్నాయంగా చింతలచేను వద్ద స్కూల్ నిర్మించాలని అన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మండల పరిషత్ స్కూల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేసి ప్రారంభించామని అన్నారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు 60 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వీరందరి ఒక్కో క్లాస్ కు ప్రత్యేకంగా ఒక్కో గది ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ అన్నా అనిత, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ.రమణ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పోషణతో కూడిన విద్య అందించడమే లక్ష్యం

## 'అమ్మ మాట %-% అంగన్ వాడి బాట' కార్యక్రమములో - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :**జగిత్యాల జిల్లా "మహిళా అబివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో 'అమ్మ మాట %-% అంగన్ వాడి బాట' కార్యక్రమన్ని ధర్మపురి మండలం దొంతాపూర్ గ్రామములో నిర్వహించారు. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పోషణతో కూడిన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యమని మరియు ఈ అంగన్వాడి కేంద్రంలో మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల నమోదులు పెంచడం మరియు పిల్లల యొక్క ప్రీస్కూల్ హాజరును పెంచడమే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.

**ప్రైవేటు బడులకు ధీటుగా..**

అంగన్వాడీ కేంద్రంలో ప్రైవైట్ బడులకు ధీటుగా.. పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కోసం ప్రత్యేకమైన సిలబసును రూపొందించి ఆటపాటలతో కూడుకున్న విద్యను పిల్లలకు అందజేసి పిల్లల్లో సృజనాత్మకను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి కేంద్రంలోని పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా యూనిఫాములు..ఆట వస్తువులు,ఫర్నిచరు,మ్యాట్లు , ప్రియదర్శిని పుస్తకాలు పిల్లల కోసం అందజేయడం జరుగుతుందని చెప్పారు. అలాగే అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలతో పాటు మౌలిక సదుపాయాలు – త్రాగు నీరు,మరుగుదొడ్లు,విద్యుత్ కూడా అందిచాడనికి ప్రభుత్వం ప్రత్యక శ్రద్ధ చూపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విధంగా పిల్లలకు అమ్మ ఒడి తరువాత ,అంగన్ వాడి బడి తర్వాతి ఒడి గా ఉంటుందని అన్నారు. ఇలాంటి మెరుగైన సేవలను అంగన్వాడీ కేంద్రం ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. అందుకని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమకు దగ్గరగా ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించి అంగడి వాడి సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అందరిని కోరారు. చివరగా అంగన్ వాడి కేంద్రములో ఏర్పరిచిన బడి గంటను జిల్లా కలెక్టర్ గారు ప్రారంభించి గంట కొట్టారు . ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీఓ మధు సుధన్, జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ ,మరియు సిడిపిఓ వాణిశ్రీ, సూపర్వైజర్లు పవిత్ర, లత మరియు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నిరంతర యజ్ఞంగా టిటిడి అన్నప్రసాద వితరణ

- దాత రూ. 44 లక్షలతో రోజంతా అన్నప్రసాద వితరణ
- రోజుకు 2.5 లక్షల మందికి అన్నప్రసాద వితరణ

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు టిటిడి నిరంతర యజ్ఞంగా అన్నప్రసాద వితరణ ఉచితంగా చేస్తోంది. 1985, ఏప్రిల్ 6న శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం పథకాన్ని అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చేతులమీదుగా టిటిడి ప్రారంభించింది. తదుపరి 1994, ఏప్రిల్ 1న శ్రీవేంకటేశ్వర నిత్యాన్నదానం ట్రస్టుగా, తర్వాత దీనిని శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుగా నామకరణం చేశారు. మొదటగా తిరుమలలో కల్యాణకట్ట ఎదురుగా గల పాత అన్నదానం కాంప్లెక్స్‌లో అన్నదానం జరిగేది. ఇప్పటి వరకు శ్రీ వైంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్ట్ కు దాతలు దాదాపు రూ. 2,190 కోట్ల విరాళాలను అందించారు. ఎందరో దాతలు ఇచ్చిన నిధులతో నిర్విరామంగా అన్నప్రసాద వితరణ సాగుతోంది. వ్యక్తిగతంగా దాతల పుట్టిన రోజు, దాతల కుటుంబ సభ్యుల పేర్లతో, దాతల ట్రస్ట్ లు, కంపెనీల పేరుతో రూ.44 లక్షలు అందించవచ్చు. శ్రీవారి పుట్టిన రోజు అయిన శ్రవణా నక్షత్రం, శ్రీ పద్మావతీ అమ్మవారి పుట్టిన రోజు అయిన ఉత్తరషాడ నక్షత్రం, పంచమితీర్థం, వైకుంఠ ఏకాదశి, శ్రీవారి, శ్రీపద్మావతీ అమ్మవారి ప్రత్యేక రోజులలో కూడా దాతలు విరాళంగా అందించవచ్చు. రూ. 44 లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులు ప్రత్యేకంగా అన్నప్రసాదాలు వడ్డించే అవకాశాన్ని టిటిడి కల్పించింది. విరాళం అందించే దాతల పేరును తిరుమల వెంగమాంబ అన్నప్రసాద భవనంలోని డిస్ ప్లే బోర్డులో ప్రదర్శిస్తారు. అదేవిధంగా ఒకరోజు అన్నప్రసాదాలను వడ్డిస్తారు. ఒక రోజు పూర్తిగా అన్నప్రసాద వితరణ రూ.44 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా ఉదయం అల్పాహారం కోసం రూ.10 లక్షలు, మధ్యాహ్నం భోజనం కోసం రూ.17 లక్షలు, రాత్రి భోజనం కోసం రూ.17 లక్షలు అందించి దాతలు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తారు. తిరుమల, తిరుపతి, ఒంటిమిట్టలోని టిటిడి అన్నప్రసాదాలు వితరణ కేంద్రాల నుండి రోజుకు ఉదయం, మధ్యాహ్నం, రాత్రికి సుమారు 2.5 లక్షల మంది భక్తులు అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. దాతలు రూ.44 లక్షలు అన్నప్రసాద వితరణకు విరాళం అందిస్తే, ఆ రోజంతా తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -1లోని 20, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ - 2లోని 31 కంపార్ట్‌మెంట్లు, నారాయణగిరిలోని 9 కంపార్ట్ మెంట్లు, ఏటీసీ, ఎంబీసీ, టిబీసీ, పీఏసీ - 2, పీఏసీ - 4 కేంద్రాలు, శిలాతోరణం, కృష్ణతేజ వరకు బయటి క్యూలైన్లు, తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం కాంప్లెక్సులు, శ్రీగోవిందరాజ స్వామి ఆలయ అన్నప్రసాదరణ వితరణ కేంద్రం, రుయా ఆస్పత్రి, స్విమ్స్, మెటర్నిటి ఆస్పత్రి, బర్డ్, ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రి, తిరుచానూరులోని అన్నప్రసాద భవనం, ఒంటిమిట్టలో భక్తులకు ఉచితంగా అన్నప్రసాద వితరణ చేస్తారు. ప్రతి రోజూ టిటిడిలో అన్నప్రసాదాల తయారీ, పంపిణీకి సుమారు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పనిచేస్తున్నారు. అన్నప్రసాదాలు విభాగంలో పలువురు శ్రీవారి సేవకులు సేవలు అందిస్తున్నారు. తద్వారా భక్తులు నుండి టిటిడి అన్నప్రసాదం విభాగం విశేష ఆదరణ పొందుతోంది.

# నూతనంగా నిర్మించిన తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం

## శ్రీ సరస్వతి శిశు మందిరం,కోరుట్ల



**నేటి సాక్షి, కోరుట్ల అర్బన్ (వీఆర్ ధర్మేంద్ర ):**మన శ్రీ సరస్వతీ శిశు మందిరం, కోరుట్ల పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం ఈ రోజు అనగా 11-06-2025, బుధవారం రోజున మాన్య శ్రీ లింగం సుధాకర్ రెడ్డి, విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి గారి చేతుల మీదుగా జరిగింది. ముందుగా ఉదయం పాఠశాలలో గాయత్రి యజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి సందర్భంగా డాక్టర్ వేముల ప్రభాకర్ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన వక్త గా వచ్చిన శ్రీ లింగం సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలతో పాటు దేశభక్తి మిళితం చేసి విద్యాబోధన జరుగుతుందని ఇలాంటి శిశు మందిరం పాఠశాల లను ఎక్కడ ఉన్నా సమాజంలో అందరూ ఆదరించాలని, వాటి అభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న శ్రీ బూరుగు సత్యనారాయణ గౌడ్, ఆదర్శ ఆటో మోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గారు మాట్లాడుతూ తను కూడా గతంలో కోరుట్ల శిశు మందిరం పాఠశాల లో చదివానని,పూర్వ విద్యార్థి గా తనవంతుగా సామాజిక బాధ్యతగా తను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి గాను భవన నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించడం జరిగింది. అలాగే శ్రీ పతాకమూరి శ్రీనివాస్ రావ్ ,శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి గారు మాట్లాడుతూ ఇట్టి శిశు మందిరం పాఠశాల దిన దినాభివృద్ధి చెందడంలో పూర్వ విద్యార్థుల మరియు సమాజంలో ఎంతో మంది కృషి ఉందని వీటిని మరింత అభివృద్ధి చేయాలని, పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని చెప్పడం జరిగింది. అలాగే ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న శ్రేయోభిలాషులు నూతన భవన నిర్మాణం కొరకు కొత్త సురేష్ గారు ఒక లక్ష రూపాయలు,వనతడుపుల రవికుమార్ గారు ఒక లక్ష రూపాయలు, బండారు రాజేశ్వర్ గారు ఒక లక్ష రూపాయలు, రేగుంట రాజేంద్ర ప్రసాద్ గారు ఒక లక్ష రూపాయలు, ఇందూరి సత్యం గారు 50 వేల రూపాయలు తమ వంతుగా నూతన భవన నిర్మాణం కొరకు ఆర్థిక విరాళాలు అందివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది బొడ్ల శ్రీనివాస్ గారు, పూర్వ ప్రధానాచార్యులు బండారి కమలాకర్ గారు, పాఠశాల ప్రబంధ కారిణి మరియు సమితి సభ్యులు డాక్టర్ వేముల రవికిరణ్, వడ్లకొండ రాజగంగాధర్, చెట్పల్లి శంకర్, వనపర్తి చంద్ర మోహన్,ఎలిమిల్ల మనోజ్ కుమార్, అందె శివ ప్రసాద్,నీలి శ్రీనివాస్ ,ముదిగొండ రాజేశం, బీమనాతి రాజ గంగారాం, పిస్క రమేష్, కొండ బత్తిని అమర్ నాథ్, కొత్త సందీప్, తాటికొండ విశాల్ మరియు పుర ప్రముఖులు,పూర్వ ఆచార్యులు, విద్యార్థులు, పోషకులు మరియు ప్రధానాచార్యులు గోపు వెంకటేష్ మరియు ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన

**నేటి సాక్షి రామడుగు (పురాణం సంపత్) :** రామడుగు మండలం వీధిర గ్రామంలోని ఆల్ ఫోర్స్ పాఠశాలలో నిర్వహిస్తున్నటువంటి ఎన్ సీసీ శిక్షణ శిబిరంలో బుధవారం కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనరేట్, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయుధాలపై, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావితరాలకు ఉపయోగపడే ఎన్సిసి భారత ప్రభుత్వం యొక్క ప్రత్యేక చొరవతో అనేక కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడంలో సఫలీకృతం అవుతుందని తెలిపారు. అనంతరం ఆయుధాల అవసరం నిమిత్తం వాడాలని అత్యవసర పరిస్థితుల్లో వాటిని ఉపయోగించే విధానాలను సైతం విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా ఆయుధాల నిర్వహణలో భాగంగా ఉపయోగపడే పలు రికార్డులను విద్యార్థులకు స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కల్వల భాగ్యశ్రీ, ఏం రజినీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 11 :** గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని ప్రాజెక్టు అధికారిని సరోజినీ కోరారు. బుధవారం నారాయణపేట జిల్లాలోని అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించారు. అంగన్వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో పలు వార్డులలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంద్ర గాంధీ చౌరస్తా వద్ద మక్తల్ ప్రాజెక్టు అధికారిని సరోజిని మాట్లాడుతూ ప్రాంతాల్లో మూడు సంవత్సరాల్లోపు ఉన్న పిల్లలను కార్యకర్తలు తిరిగి గుర్తించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో అడ్మిషన్లు ప్రారంభించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లల సంఖ్యను అన్నారు. కార్యక్రమంలో మరికల్ మండల అంగన్వాడి సూపర్వైజర్ మహేశ్వరి, కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# ఔనత్యం చాటుకున్న గున్ముక్ల గౌడ సంఘం నేతలు



**నేటి సాక్షి నారాయణపేట, జూన్ 11:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గున్ముక్ల గ్రామంలో స్వయంభూ శ్రీ కడపరాయ స్వామి క్షేత్రంలో శివాలయ పునఃనిర్మాణ భాగంలో గౌడ సంఘం నేతలు మూడు లక్షల రూపాయల విరాళాన్నీ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలయ్య గౌడ్, నర్సింహా రెడ్డి, సుతారి నర్సిములు, తిమ్మయ్య, గౌడ సంఘం అధ్యక్షులు గణేష్ గౌడ్, ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, కృష్ణయ్య గౌడ్, రాజేందర్ గౌడ్, నాగేశ్వర్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, నాగరాజు గౌడ్, కాశీమన్న గౌడ్, నర్సిములు, బాబు, గోపాల్ గౌడ్, రఘు గౌడ్, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఉపాధ్యాయ పోస్టులకు నియామకాలు




**నేటి సాక్షి రామడుగు ( పురాణం సంపత్ ) :**రామడుగు మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్ పాఠశాలలో పలు సబ్జెక్టులకు సంబంధించి నియమకాలు చేపడుతున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు ఎకనామిక్స్ -1, టీజిటి తెలుగు-1, టీజీటీ హిందీ -2 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హులు తప్పనిసరిగా పీజీ తో పాటుగా బీఈడీ, టెట్ అర్హత ఉన్నవారు ఈనెల 16వ తేదీలోపు దరఖాస్తు చేసుకొని ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 11:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలో షాదీ ముబారక్, లబ్ధిదారులకు పేట నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వా హయాంలోనే నిరుపేదలకు మంజూరు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో ఉన్న నిరుపేదలను గుర్తించి సంక్షేమ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా హౌసింగ్ శాఖ అధికారి శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామచంద్రయ్య, మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, శేఖర్ రెడ్డి లక్ష్మయ్య గౌడ్, తన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి, మండలాధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం..

**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ )** : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లు పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో అరిసిన పెల్లి రాజేశ్వరి మల్లేశం ముగ్గు పోయడం జరిగింది ఎలక్షన్ కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత మాది అని ఆరోజు మాట ఇచ్చినం ఇచ్చిన మాట నెరవేర్చుకున్నాము అని కాంగ్రెస్ నాయకులు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర భూమన్న గౌడ్ ఏయంసి డైరెక్టర్ కొక్కుల జలంధర్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు గండ రామారావు సీనియర్ నాయకులు నక్క గంగ రాజం మారంపల్లి అర్జున్ గడుగు విజయ్ కొక్కుల రాజు కడ మండ రాజేశం కోడిపెల్లి రాజయ్య డాన్ సూరి మాదాసు వెంకటేష్ నల్ల



మాణిక్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది

# పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు

## కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ సోషల్ మీడియా అధ్యక్షునిగా ఎర్ర నవీన్ కుమార్

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామానికి చెందిన ఎర్ర నవీన్ కుమార్ కి మహేశ్వరం మండల్ సోషల్ మీడియా అధ్యక్ష పదవి. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అమీర్పేట్ గ్రామానికి చెందిన ఎర్ర నవీన్ కుమార్ కి మహేశ్వరం మండల్ సోషల్ మీడియా అధ్యక్షునిగా నియమిస్తూ.. నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుంది పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడకుల శివ, మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ కార్యగరి శ్రీధర్ మహేశ్వర్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లూర్ రాజు, డబిల్గూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్, మాణిక్యమగుడా ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు వడ్డే మోని దావీద్, ఎర్ర నవీన్ కుమార్ మాట్లాడుతూ... ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడి పని చేసినందుకు నన్ను నమ్మి సోషల్ మీడియా మండల అధ్యక్ష పదవి



ఇచ్చినందుకుగాను కేఎల్ఆర్ కి మరియు దేప భాస్కర్ రెడ్డికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తానని తెలియజేయడం జరిగింది

# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

పెండింగ్ కేసులపై సమీక్ష

## నూతన కానిస్టేబుల్ లకు పలు సూచనలు

**నేటి సాక్షి రామడుగు (పురాణం సంపత్) :** రామడుగు మండలం పోలీస్ స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ గౌస్ సలాం తనకి చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ లోని పలు రికార్డులను,పెండింగ్ కేసులను పరిశీలించారు.ఈ సందర్భంగా పోలీసులను ఉద్దేశించి మాట్లాడుతూ సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ నమోదైన కేసుల వివరాలు సి సి టి ఎన్ఎస్ లో పొందుపరచాలని సూచించారు. అనంతరం పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి వాటికి గల కారణాలను తెలుసుకొని త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు.అలాగే నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుల్ లకు పలు సూచనలు,స్టేషన్లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలని,రికార్డు నిర్వహణ,కోర్టు డ్యూటీ,డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్,పెట్రోలింగ్ మొదలగు వాటి గురించి సీనియర్లను అడిగి తెలుసుకోవాలని సూచించారు.అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలోనీ అన్ని గ్రామాలను సెక్టార్లుగా,సబ్ సెక్టార్లుగా విభజించి వాటికి గ్రామ పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు.అలాగే రౌడీషీటర్లు,హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వారి



కదలికలను గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసిపి శుభం ప్రకాష్,చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్,రామడుగు ఎస్సై రాజు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తుందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు బుధవారం మండలంలోని సి రామాపురం పంచాయతీ కోదండరామాపురం లో నూతనంగా నిర్మించిన సి సి రోడ్డును ప్రారంభించారు ముందుగా కోదండ రామాపురానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని కి కూటమి ప్రభుత్వం నాయకులు సాదరంగా ఆహ్వానించిన అనంతరం గ్రామ దేవత నాగాలమ్మ దేవాలయంలో అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గ్రామంలోని ప్రతి ఒక్కరుతో అప్యాయంగా పలకరించిన ఆయన సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రియతమ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్, యువనేత ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పరిపాలనలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆంధ్ర రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు సూపర్ సిక్స్ లో భాగంగా ఫించన్లు పంపిణీ సక్రమంగా అమలు చేయడం, అదేవిధంగా పాఠశాల ప్రారంభం రోజున తల్లికి వందనం కార్యక్రమంలో ప్రతి ఇంటిలో ఎంత మంది ఉన్నా విద్యార్థుల తల్లుల అకౌంట్ లో డబ్బులు



జమ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి,సీనియర్ నాయకులు చిన్నబాబు, కొట్టే నరసింహా రెడ్డి, ఉమాపతి నాయుడు,తానికొండ కేశవులు నాయుడు,నీలకంఠ చౌదరి, మండల ప్రధాన కార్యదర్శి రావిళ్ళ గిరిబాబు, మండల ఉపాధ్యక్షులు కొట్టే గిరిధర్ రెడ్డి, మండల పరిశీలకులు ఊరిబిండి మునిశేఖర్, మండల నాయకులు కొల్లం గుంట ముని రామిరెడ్డి, కొట్టే ధనుంజయ రెడ్డి, రేకులచేను మోహన్ రెడ్డి,డి. హరిప్రసాద్,కె మధుసూదన్ రెడ్డి,లెక్కల మహేష్ నాయుడు, చేకూరి వెంకట ప్రసాద్, రవి ప్రసాద్, పాకాల కుమార్, సుబ్రహ్మణ్యం రెడ్డి , రంజిత్ కుమార్ రెడ్డి, జిల్లా అధికారులు, తాసిల్దార్ వెంకటరమణ,ఎంపిడిఓ ఇందిరా, మండల అధికారులు పాల్గొన్నారు

## గన్నేరువరం లో ఘనంగా పోచమ్మ బోనాలు



**నేటిసాక్షి,గన్నేరువరం,( బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలంకేంద్రంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. డబ్బు చప్పుల మధ్య మహిళలు బోనం ఎత్తుకొని శివసత్తుల పూనకాలతో నృత్యాలు చేసుకుంటూ పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించారు. పిల్ల పాపలతో పాడిపంటలతో చల్లగా చూడాలని అమ్మవార్లను వేడుకున్నారు. అనంతరం అమ్మవారికి ఓడి బియ్యం కల్లు శాఖ నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు బాలయ్య, బొడ్డు సునీల్, గొల్లపెల్లి రవి, దొగ్గలి ప్రదీప్, అరిగెల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రిని కలిసిన బిజెపి నాయకులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ను బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కాయం హరినాథ్ రెడ్డి బుధవారం తిరుపతిలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలవతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ తీసుకుంటున్న నిర్ణయాలు చాలా అభినందనీయం అన్నారు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని వారికి మంత్రి సూచించారు ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎస్సై నరేశ్ రెడ్డి కి సన్మానం




**నేటి సాక్షి, గన్నేరవరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలానికి నూతనంగా వచ్చిన ఎస్సై జి. నరేందర్ రెడ్డిని బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మైసంపల్లి తిరుపతి ఆధ్వర్యంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగిపల్లి శంకర్, వడ్లకొండ రాజు, కూన ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏరువాక పండుగ వేడుకలు



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 11:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో ఏరువాక పండుగ వేడుకలను రైతులు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఏరువాక పండుగను చూసేందుకు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఎద్దులకు రంగురంగులతో ముస్తాబులు చేసి ఏరువాక వేడుకలలో ర్యాలీలను నిర్వహించారు. ధన్వాడ, ఊట్కూరు, మక్తల్, కన్మనూరు,, ఏరువాక వేడుకలను రైతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## మంత్రికి సన్మానం చేసిన మెట్ పల్లి కాంగ్రెస్ నాయకులు



**నేటి సాక్షి, మెట్ పల్లి :** మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన పిదప మొదటి సారి జగిత్యాల జిల్లా కు వచ్చిన అడ్లురి లక్ష్మన్ కుమార్ కు మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానం చేశారు.కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఆత్మీయ సన్మానంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ కన్వీనర్ మైనారిటీ డిపార్ట్మెంట్ అడ్వకెట్ అబ్దుల్ హాఫిజ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
గురువారం
12 జూన్ 2025


# ఇందిరమ్మ రాజ్యంలో నెరవేరిన సొంత ఇంటి కల

- ఒకేరోజు 1913 ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ.
- గత పదివేల పాలనలో దగాపడ్డ నిరుపేదలు
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి వనపర్తి జిల్లా :** ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణలోని నిరుపేద కుటుంబాలకు నేడు సొంత ఇంటి కల నెరవేరిందని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారికి వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తుందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బుధవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని అడ్డాకుల మండలంలోని కన్మనూర్, బలీద్ పల్లి, చిన్న మునగాల్చేడ్, పెద్ద మునగాల్చేడ్, గ్రామాలతో పాటు పెద్దమందడి మండల పరిధిలోని వెల్టూర్, చిలక టోన్ పల్లి గ్రామ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు, వనపర్తి మునిసిపాలిటీ, వనపర్తి మండలం, గోపాల్పేట మండలం, రేవల్లి మండలం, ఏదుల మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయా మండలాలలో ఏర్పాటుచేసిన సమావేశాల్లో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఇల్లు లేని నిరుపేదలు దగాపడ్డారని డబల్ బెడ్రూంలు కట్టిస్తామని నీటిమీద రాతలాంటి మాయ మాటలు చెప్పి మోసపుచ్చారని ఎమ్మెల్యే విమర్శించారు.పదేళ్ల పాలనలో సంవత్సరానికి గ్రామానికి ఒక 5 ఇల్లు ఇచ్చుకుంటూ పోయిన నేటికీ గ్రామాలలో ఇంత మంది ఇల్లు లేని లబ్ధిదారులు ఉండేవారు కాదని ఆయన పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని ఇందుకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 173 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. బుధవారం ఒకేరోజు 1913 ఇండ్లకు గాను దాదాపు 96 కోట్ల 65 లక్షల రూపాయలు పిలువగల ఇందిరమ్మ ప్రొసీడింగ్స్ ను లబ్ధిదారులకు అందజేశామని ఎమ్మెల్యే చెప్పారు.అడ్డాకల్ మండలం నాలుగు గ్రామాలు, పెద్దమందడి,మండలం రెండు గ్రామాలకు,సంబంధించి 99 మంది,వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి 575 మంది,వనపర్తి మండలానికి సంబంధించి 453 మంది,గోపాల్పేట మండలానికి సంబంధించి 419 మందికి,రేవల్లి మండలానికి సంబంధించి 205 మందికి,ఏదుల మండలానికి సంబంధించి 162 మందికి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ 5 లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచామని,మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామని,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని,రూ 500 కే గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తున్నామని,రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని,సన్న వడ్లు పండించే రైతులకు బోనస్,రైతు భరోసా ఇస్తున్నామని,రేషన్ కార్డులు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని,రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి శ్రీమంతులు తినే సన్నబియ్యం ని ప్రతి ఒక్కరికి అందజేస్తున్నామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని,అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన చేస్తుందని,మండలానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మించి ఉన్నత విద్యను అందించేందుకు చర్యలు చేపట్టిందని. కస్తూర్బా బాలికల విద్యాలయం లాగే బాలురకు సైతం మూడు కోట్ల 50 లక్షలతో అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాల ద్వారా నేడు గ్రామీణ స్థాయిలోని నిరుపేదలకు సైతం లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్లు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తదితరాలకు పనులు చేసి పెడతామని ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే నేరుగా తనకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని ఎమ్మెల్యే ఎమ్మెల్యే ఆ గ్రామాల ప్రజలకు సూచించారు.రానున్న సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడే వ్యక్తులను గెలిపించాలని అప్పుడే అభివృద్ధి కుంటు పడకుండా జరుగుతుందని,ఇతరులకు ఓటు వేస్తే వారు అభివృద్ధికి ఆటంకాలుగా మారుతారని వాళ్లు గెలిచిన మూడేళ్ల వరకు నేనే ఎమ్మెల్యేగా, రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉంటారని వారు గెలవడం ద్వారా ఒరిగేదేమీ లేదని ఎమ్మెల్యే అన్నారు.గ్రామాలలోని ప్రతి ఒక్కరూ సర్పంచ్లను ఎంపీటీసీలను జడ్పీటీసీలను ఎంపీపీ లను కాంగ్రెస్ పార్టీ వారిని గెలిపించుకునేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు గోపాల్పేట, రేవల్లి, ఏదుల గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా ముహూర్తం చేశారు.కార్యక్రమంలో ఆయా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారులు మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు..

# సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరం..!

## మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి ( కోక్కుల వంశీ ) :**ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిదని మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి అన్నారు. రుద్రంగి మండలకేంద్రంలో బుధవారం గడ్డం నారాయణ అనారోగ్యంతో బాధపడగా ఆయన మెరుగైన ఆరోగ్యానికి ప్రభుత్వం నుండి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు మంజూరు కాగా అట్టి చెక్కును స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతిస్తున్నారని, ప్రతి పేదవారి ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అందులో భాగంగానే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పెద్దలు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, నాయకులు తర్రే మనోహర్,తర్రే లింగం, ఎర్రం గంగ నరసయ్య, గండి నారాయణ, పల్లి గంగాధర్, దయ్యాల, శ్రీను,అభిలాష్,స్వర్గం పరంధాం, కట్కూరి దాసు, దాసరి గంగారాజంలైఫ్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు.
- హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు.
- కలెక్టర్,డీఈఓ లకు ధన్యవాదాలు:ఎండి సలీమ్ పాషా,సత్యనారాయణ.



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం తీసుకెళ్లటంతో ఈ మేరకు ఆయన ఉత్తర్వులు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డికి,డి ఈ ఓ సుశీందర్ రావకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణలు,ఎలోక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీశైలం, శ్రీనివాస్ లు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.

# తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## మంద శ్రీనివాస్ మాదిగ



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తుంగతుర్తి శాసనసభ్యులు మాదిగబిడ్డ, మందుల సామేలు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ మాదిగ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంద శ్రీనివాస్ మాదిగ అన్నారు. పట్టణంలో తెలంగాణ మాదిగ హక్కుల పోరాట సమితి కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దళిత జాతి మరియు మాదిగ బిడ్డ, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుపై నిరాధారమైన ఆరోపణలతో అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వెంటనే తీన్మార్ మల్లన్న మందుల సామెల్ పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పెదమాం వీరన్న, శ్యామ్, శంకర్. జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం డిపోని సందర్శించిన రీజినల్ మేనేజర్



**నేటిసాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజినల్ మేనేజర్ సుధా పర్మిల మరియు రీజినల్ డిప్యూటీ మేనేజర్ మాధవి లతలను నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి రీజినల్ మేనేజర్ మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ కి మహేశ్వరం డిపో మేనేజర్ లక్ష్మీసుధాతో పాటు టీఎంయూ నాయకులు శంకర్ నాయక్, అక్తార్ పాషా, జితేందర్, కృష్ణ గౌడ్, రమేష్ రూప్ సింగ్, ప్రసాద్, శీను, శ్రీశైలం, ఎంఎస్ రెడ్డి కుమార్, సన్మానించడం జరిగింది

# పాపయ్యపల్లిలో బడిబాట

## ప్రైవేట్ బడి వద్దు పభుత్వ బడి ముద్దు - వడ్లకొండ శ్రీనివాస్



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలానికి చెందిన అనుబంధ గ్రామమైన పాపయ్యపల్లిలో బడిబాట కార్యక్రమం ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ శ్రీనివాస్ స్థానిక విద్యా సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రైవేట్ బడి వద్దు %-% ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో గ్రామస్థాయిలో విద్యా చైతన్యం కలిగించేందుకు బడిబాట కార్యక్రమం కీలకమని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, ప్రతీనెలలో మూడు గుడ్లు, రాగి జావ, లైబ్రరీ సదుపాయం, కంప్యూటర్ పరిజ్ఞానం, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వంటి ఎన్నో సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఎన్. జమున, ఆశావర్కర్లు బి. భాగ్యలక్ష్మి, బి. వెంకటలక్ష్మి, కె. రజిత, టి. రజని, వి. రేణుక, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# పీహెచ్‌డీ ఫలితాల్లో 6వ ర్యాంక్

## బొల్లి శివప్రసాద్‌కు ఘన సన్మానం



**నేటి సాక్షి, బెజ్జంకి :**బెజ్జంకి మండలంలోని గుండారం గ్రామానికి చెందిన పద్మశాలి యువకుడు బొల్లి శివప్రసాద్ ఉస్మానియా యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో ఫిలాసఫీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు సాధించిన సందర్భంగా బెజ్జంకి మండల పద్మశాలి సంఘం సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన సంఘ ప్రతినిధులు, శివప్రసాద్ విద్యార్థులందరికీ ఆదర్శంగా నిలిచారంటూ అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో చదివి ఉన్నత విద్యలో అద్భుత ప్రతిభ చూపడం ఆనందదాయకమని, యువకులు ఇతనిని చూసి స్ఫూర్తి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు మచ్చ శేఖర్, కార్యదర్శి మామిడాల జయరాములు, చేనేత ఐక్యవేదిక మండల అధ్యక్షుడు బూట్ల సూర్య ప్రకాష్, పట్టణ అధ్యక్షులు చేర్యాల రవీందర్, వెల్ది సత్యం, హనుమాన్లు, బచ్చు శ్రీనివాస్, ఆడెపు సత్తయ్య, బొల్లి లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కిచ్చెన్నకు యాదవ సంఘాల సన్మానం



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** నాదర్ గుల్ శ్రీ లింగస్వామి గుట్ట ఆలయ కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని సన్మానించారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి యాదవ సంఘాల నాయకులు మెమోంటోను అందజేశారు.లింగమయ్య గుట్టపై వెలిసిన శ్రీ లింగస్వామి కల్యాణ మహోత్సవానికి సహకారంతో పాటు అధికార యంత్రాంగం సహకరించేలా కేఎల్ఆర్ మాట్లాడి యాదవ సంఘం నిర్వహించిన బోనాలు, కల్యాణ మహోత్సవానికి పూర్తి సహకారం అందించారని నాదర్ గుల్ యాదవ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మాఫియా పాలన

- రాజకీయ కుట్రలో భాగమే కెసిఆర్ పై విచారణ
- ప్రాజెక్టులపై రేవంత్ సర్కారుకు సోయిలేదు
- మా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ఎప్పుడో బాగుపడేది
- యువనేత వై రవీందర్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు




**నేటిసాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రాష్ట్రంలో అభివృద్ధిని పక్కన పెట్టి రియల్ ఎస్టేట్ మాఫియా అంతటా పాలన సాగిస్తుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బిఆర్ఎస్ యువనాయకుడు, కేశంపేట మాజీ ఎంపీపీ, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ తనయుడు వై రవీందర్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాజకీయ కుట్రలో భాగంగానే కాళేశ్వరం విచారణ చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన జాతిపిత కెసిఆర్ ను విచారణకు తీసుకువచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని తెచ్చినందుక లేక ఇన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలు తీసుకువచ్చినందుకు కెసిఆర్ ను విచారణ పేరిట వేధించడం అని ప్రశ్నించారు. మా పాలమూరు ఉమ్మడి జిల్లాలో లేబర్ ఎక్కడో ముంబాయి ఇతర రాష్ట్రాలకు వెళ్లి పనులు చేసుకునేవారని తెలంగాణ రాష్ట్రం వచ్చాక బీహార్ జార౦ండ్ ఉత్తరప్రదేశ్ ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది లేబర్లు ఇప్పుడు తెలంగాణలో పనులు చేసుకుంటున్నారని ఇదంతా కెసిఆర్ పుణ్యం కాదా అని ప్రశ్నించారు. అలాంటి మహోన్నత వ్యక్తిని విచారణల పేరిట ఇలా పిలిపించడం ఎంతో బాధాకరమని రవీందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం నడిచినన్ని రోజులే అభివృద్ధి పథకాలు, పాలమూరు ప్రాజెక్టు పనులు జరిగాయని ఎప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందో ఇక పనులు సాగలేదని యంత్రాలు కూడా తుప్పు పట్టి పోతున్నాయని విమర్శించారు.రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మాఫియా పాలన కొనసాగుతుందని పాలమూరు ప్రాజెక్టు పనులు రేవంత్ రెడ్డి చేపట్టినట్టయితే తమ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పనులు ఎప్పుడు జరిగి ఉండేదని అన్నారు. సాగునీటి వనరుల కోసం ఈ ప్రభుత్వం ఏం చేయడం లేదని వీటిని వదిలేసి లకచర్ల భూములు లాక్కోవడం, అక్రమంగా విత్తనాల కంపెనీల కోసం ప్రభుత్వం కృషి చేయడం లాంటి సంఘటనలు రాష్ట్రంలో ప్రజలను ఆందోళన గురిచేస్తున్నాయని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులే కాదు మామూలు ప్రజలు కూడా బతకలేని పరిస్థితికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎంతమంది రేవంత్ రెడ్డిలు వచ్చిన కెసిఆర్ ను ఏమి చేయలేరని రవీందర్ యాదవ్ హెచ్చరించారు..


# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దామాషా పద్ధతిలోనే టికెట్లు

### బీసీలకు 42శాతం, ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేస్తాం: కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం పాటించేందుకు కసరత్తు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ సాయంత్రం బ్లాక్ కాంగ్రెస్ - 2 (ఆర్కేపురం, సరూర్నగర్ డివిజన్లు - బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లు) సమావేశం.. సరూర్నగర్ అశోక ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి మాట్లాడుతూ... కులగణన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు.మీ నాయకుడిని మీరే ఎన్నుకోండి అనే రాహుల్ గాంధీ గారి సిద్ధాంతంతో... రాష్ట్ర నాయకులను అబ్జర్వర్స్ గా పెట్టి గ్రామస్థాయికి పంపుతున్నారని కేఎల్ఆర్ చెప్పారు.అబ్జర్వర్స్ శివ సేనారెడ్డి, ధారసింగ్ మాట్లాడుతూ... పార్టీలో కష్టపడి పని చేసే నాయకుల కు తప్పకుండా గుర్తింపు ఉంటుందని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నేతల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అనంతరం డివిజన్ల వారీగా విడివిడిగా భేటీ అయ్యారు. ఈకార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులుగా బోయిని శంకర్ యాదవ్, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులుగా పున్నా గణేష్ నేతలు ఏకగ్రీవం కావటం వారిని కేఎల్ఆర్ అభినందించారు.మీ నాయకుడిని మీరే ఎన్నుకోండి బడుగు బలహీన వర్గాలను బలోపేతం చేసేందుకే కులగణన, రిజర్వేషన్లు

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్యాంసుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ప్రభుత్వం తరపున మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్,జిల్లా ఆర్డీవో గారితో కలిసి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అందజేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదింటి వారి సొంత ఇంటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టి దాన్ని అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని, ఇప్పటికే నియోజక వర్గంలో ని ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందని, ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఆరువందల స్క్వేర్ ఫీట్స్లో ఇంటి నిర్మాణం చేపట్టాలని దానికి అనుగుణంగా నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లో కొంత మంది లబ్ధిదారులు ఇంటి నిర్మానాణాలు ప్రారంభించడం లేదని,వారు కూడా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని,ఇంకా ఎవరైనా అర్హత ఉండి ఇల్లు రాని వారు ఉంటే నన్ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆర్డీవో మధుసూదన్ గౌడ్ ఎస్సీ కార్పొరేషన్ కిషోర్ ఎమ్మార్వో వరంధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి ఎంపీడీవో రాంరెడ్డి సంబంధిత అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి.జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలి

### విద్యాలయాలలో ఏర్పాట్ల పై సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్స్ తో సమీక్ష నిర్వహించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** 2025-26 విద్యా సంవత్సరం గురువారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యాలయాల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గురుకుల డిగ్రీ కళాశాలల్లోని వివిధ కోర్సులు, ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. గురుకుల డిగ్రీ కళాశాలలో అందిస్తున్న కోర్సులలో విద్యార్థులు చేరే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల విద్యాలయాల్లో ప్రభుత్వం నాణ్యమైన విద్యా బోధనతోపాటు కల్పిస్తున్న వసతులు, అత్యున్నత ప్రమాణాలు కలిగిన అధ్యాపకులతో విద్యా బోధన, క్రీడలు, కెరీర్ గైడెన్స్, ప్రాంగణ ఎంపికలతో పాటు జాతీయ, అంతర్జాతీయ విశ్వ విద్యాలయాలతో అనుసంధానం ఉన్న వివరాలను తెలియజేస్తూ గురుకులాల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. గురుకులాల్లో వసతులను కల్పించేందుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు.

**మడికొండ విద్యార్థినికి ఐఐటీ ఎంట్రన్స్ లో అత్యుత్తమ ర్యాంక్**

మడికొండలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని జి. సిందుజ జేఈఈ అడ్వాన్స్ లో అత్యుత్తమ ర్యాంకును సాధించినట్లు ప్రిన్సిపల్, జిల్లా సమన్వయ అధికారిణి ఉమా మహేశ్వరి జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఐఐటీలో ప్రవేశాలకు సంబంధించి 336 వ ర్యాంకును సింధుజ సాధించినట్లు తెలిపారు. విద్యార్థిని సాధించిన ప్రతిభను తెలియజేస్తూ రూపొందించిన గోడ పత్రికను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థినికి ఐఐటి ప్రవేశాలలో 336వ ర్యాంకు సాధించి స్ఫూర్తిగా నిలవడం పట్ల కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## వంగర పోలీసులను అభినందిస్తూ ట్విట్టర్లో పోస్ట్ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వంగర పోలీస్ స్టేషన్ ఎస్ఐ దివ్య ఆధ్వర్యంలో పోలీసులు నిన్నటి రోజు సైకిల్ పై గ్రామ సందర్శన సంబంధించి వివిధ పత్రికలో వచ్చిన కథనాలపై స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాంఘిక దురాచారాలపై ప్రజలకు చైతన్యం కలిగిస్తూ ఇతర పోలీసులకు ఆదర్శంగా నిలిచిన వంగర పోలీసులను అభినందనలు తెలుపుతూ పోస్ట్ చేయడం జరిగింది.

## తులసమ్మ చిత్రపటం కు పూలమాల వేశి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** రాచపల్లి గ్రామంలోని బీదవాండ్ల పల్లె కు చెందిన దుగ్గన పల్లె తులసమ్మ దశ దిన కర్మ కార్యమక్రమంలో పాల్గొని తులసమ్మ చిత్రపటం కు పూలమాల వేశి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు.సుబ్బారెడ్డి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గారు అలాగే ఇటీవల కంటికి ఆపరేషన్ చేయించు కున్న కొవ్వూరు సుబ్బారెడ్డిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచపల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆదినారాయణరెడ్డి,గడ్డం వెంకటసివారెడ్డి,ప్రకాష్ రెడ్డి,రామంజులు రెడ్డి,గడ్డం సోమిరెడ్డి,పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## దశావతార విగ్రహాలను దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు



**నేటి సాక్షి,వేమనపల్లి:** రాజారం గ్రామ దేవతలు దశావతార విగ్రహాలను బుధవారం బీరయ్య దేవర కల్యాణ వేడుకలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోళి వేణుమాధవ్ రావు పాల్గొని దర్శించుకున్నారు.అలాగే బీరయ్య దేవర కల్యాణానికి తక్షణ సాయం కింద కోళి వేణుమాధవ్ రావు 10వేలు,సహకార సంఘం చైర్మన్ కుబిడే వెంకటేష్ 10వేలు,ఉప్పులపు సాయి 10వేలు,సుంపుటం మాజీ సర్పంచ్ కొండగొర్ల బాపు 5వేలు,శేఖర్ రెడ్డి 5వేలు మొత్తంగా రూ.40వేలు గుడి నిర్వహులకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పురాణం లక్ష్మీ కాంత్,గొర్లపల్లి మాజీ సర్పంచ్ మోర్ల మొండి,కోళి ప్రణీత్,లక్ష్మణ్,గ్రామ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం

### మల్యాల ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సిడిపిఓ. వీరలక్ష్మి.



**నేటి సాక్షి కొడిమ్యాల జూన్6 :**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నల్లగొండ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు అధికారి వీర లక్ష్మి ఆధ్వర్యంలో సూపర్వైజర్ సుధారాణి , అంగన్వాడి టీచర్లచే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం లో భాగంగా ప్రాజెక్టు అధికారి వీరలక్ష్మి మాట్లాడుతూ పిల్లల్ని ప్రైవేట్ స్కూల్ లోకి పంపకుండా అంగన్వాడి స్కూల్ కు పంపాలని అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటల ద్వారా విద్యను అందిస్తారని తద్వారా పిల్లల్లో సమగ్రాభివృద్ధి జరుగుతుందని ప్రతి తల్లిదండ్రులు పిల్లల్ని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపాలన్నారు తదనంతరం భోజనమేనులో భాగంగా ఎగ్ బిర్యానీ పౌష్టికాహార పంపిణీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కోలపురం సంఘశీల, నాగేంద్ర గర్భిణీ స్త్రీలు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాకు పౌర్ణమి సందర్భంగా రైతులకు ధన్యవాదములు




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం బీదవాళ్ల పల్లెలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ఈరోజు సీజన్ కు ఆసన్నమైనటువంటి ఏరువాక పౌర్ణమి శుభ సందర్భంగా అనే రైతుకు ఎద్దుల బండి తో శంకరయ్యకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంలో రైతులతో ముఖాముఖి సమావేశం ఆయన మాట్లాడుతూ ఆసన్నమైంది ఈ ఖరీఫ్ సీజన్ కు కావలసినటువంటి రైతులకు విత్తనము కాని అదే విధంగా దానికి సంబంధించిన ఎరువులు గాని రైతులకు ఇబ్బంది లేకుండా 90%తో సబ్సిడీలు మంజూరు చేసి ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా కాపాడే బాధ్యత అధికారులైన నాయకులైన కాపాడాలని ఆయన అన్నారు ఇదే సమయంలో కరువుతో ఒకవైపున మరి ఒక వైపున అకాల వర్షాలతో అరాకురా కాశి నటువంటి మామిడి తోటలు కూడా కేవలం పది రూపాయలు రైతుకు దక్కకుండా పోవడం అనేది రైతు దురదృష్టమని కూటమి ప్రభుత్వం రైతుల పైన దయాదాక్షిణలోంచి రైతుకు సంబంధించిన అన్ని రకాల సదుపాయాలు కల్పించి రైతుకు ఇన్సూరెన్స్ గానీ ఇంకుడు సబ్సిడీ గానీ అన్నదాత సుఖీభవ కానీ అన్నీ కూడా టయానికి అనుకూలపడి విధంగా రైతులకు సహరించాలని ఆయన ప్రభుత్వాలకు తెలియజేశారు జిల్లాలో ఉండబడినటువంటి కొన్ని బ్యాంకులు మాత్రమే పావలా వడ్డీ జమచేసి రినీవోలు చేస్తున్నారు మరి కొన్ని బ్యాంకులు పావలా వడ్డీ పక్కన పెట్టి వడ్డీలు కట్టేసుకుంటూ ఇష్టానుసారంగా జరుగుతున్నాయి ఇటువంటి కూడా జిల్లాలో ఉండబడినటువంటి లీడ్ మేనేజర్ గారు ఎక్కడెక్కడ ఏం జరుగుతా ఉంది అని పరిశీలన చేసి రైతులకు ఇబ్బంది లేకుండా బ్యాంకుల్లో సదుపాయం కల్పించి సకాలమైన టయానికి వారిని కాపాడే బాధ్యత అధికారుల పైన ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రైతులు రాజు చిన్న రాయుడు నాగమణి నాగేంద్ర వెంకటరమణ రాజు శంకర్ మరి కొంతమంది రైతులు పాల్గొనడం జరిగింది

# అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతో పాటు పోషణ

### హనుమకొండ జిల్లా ములుకనూరు లో అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**ఐదేళ్ల లోపు ఉన్న చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూర్ లోని ఐదో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట -అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న చిన్నారుల తల్లులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చిన్నారులు పాటాలు, నేర్చుకున్న పాఠ్యాంశాలను చెప్పారు. అంగన్వాడీ టీచర్ శోభారాణి అంగన్వాడీ పాఠశాలలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామని, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల నమోదు శాతాన్ని పెంచేందుకు అమ్మ మాట-అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 0-5 సంవత్సరాల చిన్నారులు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చదివే చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు చదువుతో పాటు సరైన పోషణ ఆహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. పాఠ్య పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్నారులు ఇష్టపడే పౌష్టికా హారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి టీచర్లకు వివిధ అంశాల్లో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నారుల అసలైన బరువును అంగన్వాడీ టీచర్లు తెలియ జేయాలన్నారు. అసలైన బరువు తెలిస్తే వాళ్లకు పౌష్టికాహారం ఎంత అందించవచ్చు అనేది తెలుస్తుందన్నారు. పిల్లల బరువు, ఎత్తు గురించి అంగన్వాడి టీచర్లు, చిన్నారుల తల్లిదండ్రులు దృష్టి పెట్టాలన్నారు. సమావేశం అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. అంగన్వాడి కేంద్రం ఆవరణలో కలెక్టర్ మొక్క నాటి నీళ్లు పోశారు. ఇదే ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు స్కూల్ యూనిఫామ్స్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఇతర అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# పద్మవల్లిపురంలో గంగమ్మ అమ్మవారికి వేడుక

### భక్తి శ్రద్ధలతో మహిళలు ఊరేగింపుగా కుంభాలు

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) రామచంద్రాపురం :** మండలంలోని పద్మవల్లీపురం లో గంగమ్మకు గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో వేడుకగా కుంభాలు నిర్వహించారు ముందుగా మహిళలు భక్తిశ్రద్ధలతో అంబళ్ళు తో గ్రామ పురవీధుల్లో అమ్మవారి నామ స్మరణలతో మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకుని నడి వీధిలో ఉన్న గంగమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన నంతరం అమ్మవారిని అలంకరించి అంబళ్ళు నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి బంధుమిత్రులు, అధికారులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లోనిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో గంటాల జీవరత్నం, గంటాల రఘు, పాలపర్తి బాబూ యాదవ్, సుబ్బరాయులు, పాలపర్తి సునీల్, మోహన్ యాదవ్, ఫీలం నారయ్య, కువైట్ సుబ్బయ్య,పీలం హరి, పాలపర్తి హరి, వెంకటయ్య, గొబ్బిళ్ళ మునేంద్రబాబు, గొబ్బిళ్ళ చెంగయ్య, దోనెల భాను ప్రకాష్,దోనెల భాస్కరయ్య గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు



# ఎర్రచందనం ముద్దాయిపై పీడీ యాక్ట్

### ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న టాస్క్ ఫోర్స్

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడుకు చెందిన అజిత్ బాబు ఎలియాస్ అజిత్ పై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణ అములులో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ శ్రీనివాస్ గారి అధ్వర్యంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, నమోదైన కేసులను నిరూపించే విధంగా దర్యాప్తు చేపడుతున్నారు. ఇందులొ భాగంగా గత ఐదేళ్లుగా 10కంటే ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న అజిత్ బాబు ఎలియాస్ అజిత్ (22)పై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు గారు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, అతనిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వ్యక్తి ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితుడిని కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీ పీ.శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.



# ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో చోటు కల్పించాలి

### ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి..



**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి ( కోక్కుల వంశీ ) :** రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి మీడియాతో మాట్లాడుతూ... వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో వెంటనే చోటు కల్పించి 49 లక్షల మున్నూరు కాపు లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనాదిగా వస్తున్న ఆచారాన్ని నేడు వమ్ము చేశారని, ఎప్పుడైనా మున్నూరు కాపులకు సముచిత స్థానం ఉండేదని కానీ నేటి ప్రజా ప్రభుత్వంలో మున్నూరు కాపులకు అన్యాయం జరుగుతుందని తక్షణమే ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గంలో చోటు కల్పించి మున్నూరు కాపుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నంటి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ పెద్దలు రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే లు నిరూపించుకొని అనునిత్యం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మున్నూరు కాపు ముద్దుబిడ్డకు మిగిలిన మూడు మంత్రి పదవులలో ఒకటి శీనన్నకు కేటాయించి మంత్రివర్గంలో చోటు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**హనుమకొండ జిల్లా కాజిపేట్ మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45 వ డివిజన్ కుమ్మరిగూడెం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ముగ్గు పోసి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ ఇల్లు నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో45 వ డివిజన్ ఆఫీసర్ విద్యాసాగర్, డివిజన్ అధ్యక్షులు సట్ల సదానందం, నాయకులు మాతాగి రవి, బత్తిని బాబు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నర్మెట్ట రవీందర్, మహిళా అధ్యక్షురాలు నర్మెట్ట కృష్ణవేణి, ప్రణయ్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

# వాకిటి శ్రీహరి కి మర్యాద పూర్వకంగా కలిసిన...

### జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య.



నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో నూతనంగా రాష్ట్ర మంత్రివర్యులుగా బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మక్తల్ లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య.. మర్యాద పూర్వకంగా కలిసి నోటు పుస్తకాలు బహుకరించి సన్మానించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, భాస్కర్ యాదవ్, వెంకటస్వామి గౌడ్,ఎల్లప్ప, పులిపాటి వెంకటేష్, డి.ఆర్.శ్రీధర్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సద్దనోముపల్లి గోపాల్, జమ్మిచేడు ఆనంద్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్, పటేల్ శ్రీనివాసులు, బాలకృష్ణ నాయుడు, దడవాయి నర్సింహులు, అయ్యప్ప, సిక్కిల మల్దకల్ తదితరులు ఉన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




## ఆటోనగర్ ను పరిశుభ్రంగా ఉంచండి-కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** ఆటోనగర్ లోని వాహనాలు మరమ్మత్తులు చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య దుకాణదారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఆటోనగర్ లోని వాహనాలు మరమ్మత్తులు నిర్వహించే ప్రాంతాలను నగరపాలక సంస్థ, ఐలా అధికారులతో కమిషనర్ పరిశీలించారు. పలు చోట్ల ఎక్కడపడితే టైర్లు, వాహనాల విడి భాగాలు పడేసి అపరిశుభ్రంగా ఉ ండడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధాన ప్రాంతం అయిన ఆటో నగర్ అపరిశుభ్రంగా ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేసినా, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లోని దుకాణదారులకు అపరాధ రుసుము విధించాలని అధికారులను ఆదేశించారు. చెత్త కాల్చడం వంటివి చేయకుండా చూడాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. స్థానికులు, దుకాణదారుల కోరిక మేరకు డ్రైనేజీ కాలువలు నిర్మాణం, రోడ్ల ఏర్పాటుకు పరిశీలన చేస్తామని అన్నారు. కమిషనర్ వెంట ఐలా కమిషనర్ రాంబాబు, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, ఏసీపీ బాలాజీ, డి.ఈ.లు రమణ,శిల్ప తదితరులు ఉన్నారు.

## మాల కమ్యూనిటీ హాల్ కి భూమి పూజ



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :**66 వ డివిజన్ హసన్ పర్తి లో మాల కులస్తులు కమ్యూనిటీ హాల్ భవనానికి భూమి పూజా చేశారు. 66వ డివిజన్ హసన్ పర్తిలో 12 వ వార్డు గణేష్ నగర్ హాసన్ పర్తి మాల కులస్తుల అధ్యక్షుడు పోతరాజు ప్రభాకర్ మాల కమ్యూనిటీ హాల్ భవనానికి భూమి కొబ్బరి కాయ కొట్టి పూజ చేశారు. ఈ సందర్భంగా పోతరాజు ప్రభాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రకారం మాలల హక్కుల కోరకు పూర్తి స్థాయిలో పోరాడుతానని, మాల కమ్యూనిటీ భవనం పూర్తి అయ్యేలా అన్నివిధాల సహకరిస్తానని, మాల కులస్తుల భవనానికి సహకరించిన బీసీ, ఎస్సీ కులస్తుల పెద్ద మనుషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాల కులస్తులు గరిగె రాజేష్, గరిగె రాజు కుమార్, గరిగె రాజు, సురేందర్, పోతరాజు సత్య నారాయణ, మల్లికార్జున్, వీరస్వామి, ప్రభాకర్, రమేష్, జ్ఞానేశ్వర్, పప్పుల బిక్షపతి, గణపతి, కుమారస్వామి పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మర్రెమ్మ అవ్వ జాతర మహెూత్సవంలో పాల్గొన్న సరితమ్మ



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో శ్రీశ్రీ మర్రెమ్మ అవ్వ మరియు ఏరువాక పూర్ణమి మహెూత్సవంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... హాజరై అమ్మవారి దర్శనం చేసుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్థులు సరితమ్మ కు డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా స్వాగతం పలికారు...ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.. రైతులు సిరి సంపదలతో సంతోషంగా ఉండాలని,ఈ ఏడాది అనుకూలమైన వర్షాలు కురిసి,పంటలు సుభిక్షంగా పండాలని సరితమ్మ ఆకాంక్షించారు....కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, కొండాపురం మహానంది రెడ్డి,పాతపాలెం ఆనంద్ గౌడ్, పద్మరెడ్డి, పటేల్ శ్రీనివాసులు, పెదొడ్డి రామకృష్ణ, సి.నరేష్, స్వామి, వెంకట్రాములు, నరం రంగారెడ్డి, అయ్యప్ప, మల్లికార్జున్ ,రమేష్, రవి,ఎం.పద్మరెడ్డి తదితరులు ఉన్నారు

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషకహారం



**నేటి సాక్షి, మెట్ పల్లి రూరల్ :**అంగన్వాడీ కేంద్రాల్లోనే పోషకహారం అందుతుందని సూపర్ వైజర్ షమీం సుల్తానా అన్నారు.మెట్ పల్లి మండలం లో బుధవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా మండలం లోని మెట్ల చిట్టాపూర్, తండా గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యం లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. మూడు సంవత్సరాల లోపు పిల్లల గృహ సందర్శనలు చేసి పిల్లలను అంగన్వాడికి ఆహ్వా నించడం జరిగింది. తల్లుల సమక్షంలో పిల్లలతో ఆక్టివిటీస్ చేయించి పిల్లలకు, తల్లులకు ఎగ్ బిర్యానీ మెనూ ప్రారంభించడం జరిగింది. పోషణతో కూడిన విద్యను అందించడం ఐసిడిఎస్ ముఖ్య ఉద్దేశం అని తల్లులకు వివరించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడీ టీచర్స్, సూపర్ వైజర్ షమీం సుల్తానా ఆయాలు పాల్గొన్నారు.

## వివాహిత మహిళ అదృశ్యం



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ జూన్ 11:** నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామానికి చెందిన కొండ కృష్ణ తండ్రి వెంకటయ్య కు యాదగిరిపల్లి గ్రామానికి చెందిన నాగయ్య కూతురు ధనలక్ష్మితో గత 15 సంవత్సరాల క్రితం వివాహం కాగా వారికి ఇద్దరు ఆడపిల్లలు కలరు కొండా కృష్ణ మరియు తన భార్య ధనలక్ష్మి లు హైదరాబాదులో నివాసం ఉంటూ మసాలాలు అమ్ముకొని జీవిస్తుంటారని ఈ నెల 9వ, తేది నాడు రాత్రి 7 గంటల సమయంలో కొండా ధనలక్ష్మి హైదరాబాదు నుండి తన తల్లి వద్దకు రాగా ధనలక్ష్మి అమ్మ అయిన పార్వతమ్మ పాత విషయాలు మనసులో పెట్టుకుని తిట్టగా ధనలక్ష్మి అక్కడి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయి హైదరాబాద్ కూడా రాలేదని ధనలక్ష్మి భర్త కొండా కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నట్లు మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు

## రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి

### సిపిఎం ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ మరియు ఏఈఓ కి వినతి పత్రం



**నేటిసాక్షి, మిర్యాలగూడ :**రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అందించి, నకిలీ విత్తనాలు అరికట్టాలని నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దామరచర్ల మండల డిప్యూటీ తహసిల్దార్ మరియు వ్యవసాయ శాఖ ఏఈఓ కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో దామరచర్ల మండలంలోని రైతాంగం నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులు వాడడం వల్ల సరైన దిగుబడి రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకు పై ఉ న్నారని, ప్రస్తుతం ఈ సీజను ప్రారంభ దశలోనే రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్ అధికారుల పర్యవేక్షణలో నకిలీ విత్తనాల వ్యాపారస్తుల గుర్తించి, వారిపై చట్టపరమైన తగు చర్యలు తీసుకొని, ఈ మండల రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగుల మందులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ ప్రాంతంలోని రైతు సంఘం మరియు ఇతర ప్రజా సంఘాలతో, రైతులకు న్యాయం చేకూరింత వరకు సమరశిల పోరాటాలకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వినోద్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్, దయానంద్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడాలని వినతి పత్రం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లో భూభారతి రెవెన్యూ సదస్సు పైలట్ ప్రాజెక్టులో అధికారులకు వివిధ భూ సమస్యలపై దరఖాస్తులు వచ్చాయి. ఇందులో సాదా బైనమా, కొనుగోలు, వారసత్వం, పట్టా ఒకరిది కానీ కబ్జా పై వేరొకరు ఉండటం, భూమి ఉండి రికార్డుల్లో పేరు లేకుండా ఉండటం, ఇలా పలు సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నారు. మరియు ప్రభుత్వ భూములను కాపాడాలని సర్వే నెం 246 గ్రామ పంచాయతీ చేపల ఉత్పత్తి కేంద్రం 316 గ్రామ పంచాయతీ అంగడి 312 సాంబ చెరువు సాయిని చెరువు 341 పెద్ద చెరువు తదితర ప్రభుత్వ భూములను కాపాడాలని నాయబ్ తహసిల్దార్ కు గ్రామ ప్రజలు దరఖాస్తులు అందించారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్, గ్రామ మాజీ సర్పంచ్ లు దీవెనబోయిన కుమార్, స్వామి, పాడి రామకృష్ణారెడ్డి, గ్రామ కారోబార్ దాది కుమారస్వామి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు రేణు కుంట్ల చిరంజీవి, వీరబోయిన తిరుపతి, జన్ను ప్రవీణ్, గోపరాజు కుమారస్వామి, భాషబోయిన కుమారస్వామి, బన్నీ నేదునూరి శ్రీనివాస్, నాగం పైడి, ఓడపెల్లి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ విద్యను చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలి

### అర్బన్ సిడిపిఓ మమత



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించబడే ప్రీ స్కూల్ విద్యను చిన్నారులు సద్వినియోగం చేసుకోనేలా తల్లిదండ్రులకు ముందుకు రావాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. ఐసిడిఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో తేది ఈనెల 10 నుండి 17 వరకు నిర్వహించబడే "అమ్మ మాట-అంగన్వాడీ బాట" కార్యక్రమంలో భాగంగా, బుధవారం అర్బన్ మమత మేడమ్ ఆధ్వర్యంలో గాంధీనగర్ సెక్టార్, పాపోసుల దిబ్బ-3 అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మమత మాట్లాడుతూ, చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల్లో నిర్మించబడే ప్రీస్కూల్ విద్య ప్రాధాన్యతను తల్లిదండ్రులకు వివరించారు అంగన్వాడీ కేంద్రాలను చక్కగా మామిడి తోరణాలతో, పువ్వులతో అలంకరించబడి, అదేవిధంగా స్కూల్ ఓపెనింగ్ కార్యక్రమాన్ని"బడి గంట" ద్వారా ప్రారంభించి, పిల్లలను పుష్ప గుచ్చాల ద్వారా, పండుగ వాతావరణంలో సంతోషకారంగా ఆహ్వానించారు. బడిబాటకు సంబంధించిన స్లొగన్స్ తో "అమ్మ మాట- అంగన్వాడీ బాట"ర్యాలీ ను నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులను అంగన్వాడీ కేంద్రాలకు ఆహ్వానించి, పిల్లలు మరియు తల్లిదండ్రులు తదితరులతో సెల్ఫీ ఫోటో దిగారు. అనంతరం చిన్నారులకు ఎగ్ బిర్యానీ భోజనంను అందించారు. ఈ విధంగా అదరికీ ప్రీ స్కూల్ పిల్లల యొక్క నమోదు మరియు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ సెక్టార్ సూపర్వైజర్ ఎండి. నజీమా బేగం మొహ్మద్, బిసి కవిత,అంగన్వాడీ టీచర్స్ అరుణ, ధనలక్ష్మి, ఉమారాణి, నాగమణి, నిర్మల, ప్రమీల, ఆశవర్కర్లు రజిత, హెల్పర్ లక్ష్మి కాంతం, లబ్ధిదారులు, తల్లిదండ్రులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ కు మద్దతుగా బెజ్జంకి మండల నాయకులు



**నేటి సాక్షి, బెజ్జంకి:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకుడైన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు (కేసీఆర్) మద్దతుగా, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేపట్టిన సందర్భంగా బుధవారం బెజ్జంకి మండల బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలుపడం కోసం తరలి వెళ్లారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు మాట్లాడుతూ కాలేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని ఇది కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనమని ప్రస్తుతం ఈ ప్రాజెక్టును రాజకీయం చేయడం రాష్ట్ర ప్రజల హితానికి విరుద్ధం" అని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ కోసం పోరాడిన నేత అని, ఆయన చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులపై తప్పుడు ప్రచారాలు, కుట్రలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉ ందని పేర్కొన్నారు. ఈ సంఘీభావంగా వెళ్లిన వారిలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, లింగాల లక్ష్మణ్, దుంబాల రాజమహేందర్ రెడ్డి, ముక్కిస తిరుపతిరెడ్డి, చింతకింది శ్రీనివాస్ గుప్తా, హనుమండ్ల లక్ష్మారెడ్డి, ముక్కిస రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇన్-హౌస్ ఆఫ్‌లైన్ స్టూడెంట్ సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్

## కిట్స్ వరంగల్ క్యాంపస్ లో మూడు వారాల ఇన్-హౌస్ ఆఫ్‌లైన్ స్టూడెంట్ సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహణ



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం (నెట్‌వర్క్-సి ఎస్ ఎన్), "ఇండస్ట్రీ-ఓరియెంటెడ్ జావా ప్రోగ్రామింగ్: ఫ్రమ్ బేసిక్స్ టు అడ్వాన్స్‌డ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్ విత్ క్యాప్‌స్టోన్ ప్రాజెక్ట్" అనే శీర్షికతో మూడు వారాల ఇన్-హౌస్ ఆఫ్‌లైన్ స్టూడెంట్ సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ (యస్ ఎస్ ఐ పి)ను జూన్ 9 నుండి 28 వరకు డిపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తోంది. ఇది కిట్స్ వరంగల్‌లోని ఇండస్ట్రీ ఇన్‌స్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ (ఐ క్యూబ్ సి) సహకారంతో నిర్వహించ బడుతుందని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. దీనిని ముఖ్య అతిథి, బెంగళూరు లోని ఎఆర్ కె ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి జావా డెవలపర్ ఎం. సుహాన్ ప్రారంభించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా, బెంగళూరు లోని ఎఆర్ కె ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి జావా డెవలపర్ ఎం. సుహాన్ ముఖ్య వనరుల వ్యక్తిగా హాజరయ్యారు. ఈ శిక్షణా కార్యక్రమం లక్ష్యం జావా ప్రోగ్రామింగ్ లో ఆచరణాత్మక అనుభవాన్ని అందించడం ద్వారా విద్యా అభ్యాసం మరియు పరిశ్రమ అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి రూపొందించ బడింది. ఈ మూడు వారాల ఇంటర్న్‌షిప్ స్పష్టమైన లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించ బడింది. పరిశ్రమకు సంబంధించిన జావా ప్రోగ్రామింగ్ నైపుణ్యాలతో మిమ్మల్ని సన్నద్ధం చేయడం, విద్యార్థులను ప్రాథమిక అంశాల నుండి అధునాతన అప్లికేషన్ అభివృద్ధి వరకు తీసుకెళ్లడం, ప్రతిదీ ఆచరణలో పెట్టే క్యాప్‌స్టోన్ ప్రాజెక్ట్‌తో ముగుస్తుంది. పరిశ్రమకు సంబంధించిన జావా ప్రోగ్రామింగ్ నైపుణ్యాలతో మిమ్మల్ని సన్నద్ధం చేయడం, ప్రాథమిక అంశాల నుండి అధునాతన అప్లికేషన్ అభివృద్ధి వరకు మిమ్మల్ని తీసుకెళ్లడం, ప్రతిదీ ఆచరణలో పెట్టే క్యాప్‌స్టోన్ ప్రాజెక్ట్ తో ముగుస్తుంది. ప్రిన్సిపాల్ విద్యార్థులకు మొదటి రోజు ఒక ప్రాజెక్ట్‌ను ప్లాన్ చేసి, రియల్ టైమ్‌లో అప్లికేషన్‌ను అభివృద్ధి చేసి, గిథబ్ అనే ప్రాజెక్ట్ ఆర్కైవ్‌కు అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ చొరవ కేవలం నేర్చుకోవడం, సహకరించడం కాదు, ముఖ్యంగా, ఒకరి బలాలు, ఆసక్తులు మరియు భవిష్యత్తు మార్గాన్ని కనుగొనడం కాదు. ఈ అవకాశాన్ని నిజాయితీగా మరియు ఉత్సాహంగా ఉపయోగించుకోవాలని నేను విద్యార్థు లందరినీ కోరుతున్నాను". ఇంటర్న్‌షిప్ అనేది మీ రెజ్యూమ్ లో ఒక లైన్ కంటే ఎక్కువ అని గుర్తుంచుకోండి. ఇది మీ కెరీర్ దిశను నిర్వచించగల, మీ ఆత్మ విశ్వాసాన్ని మెరుగు పరచగల మరియు మీ కెరీర్‌ను రూపొందిం చడం లో సహాయపడే అనుభవం అని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి. కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి మరియు అదనపు కార్యదర్శి హుస్నాబాద్ ఫార్మర్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ క్యాంపస్‌లో మూడు వారాల ఇన్-హౌస్ ఆఫ్‌లైన్ స్టూడెంట్ సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ నిర్వహించిందని కిట్స్ వరంగల్ ఐ3సి అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి (సి ఎస్ ఎన్) ప్రొఫెసర్ వి. శంకర్, ఇన్‌ఛార్జ్ హెడ్ డాక్టర్ వి. చంద్రశేఖర్ రావు, డాక్టర్ బి. వి. ప్రణయ్ కుమార్, ఎస్. రవి మరియు డాక్టర్ బి. శ్రీధర మూర్తితో కలిసి, ఐ3సి సెల్, ఇంటర్న్‌షిప్‌లు మరియు ఎంఓయూల ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ సునీల్ కుమార్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ అండ్ పిఆర్ఓ డాక్టర్ డి. ప్రభాకరాచారి, డీన్‌లు, అన్ని హెడ్‌లు, ఫ్యాకల్టీ విభాగం కోఆర్డినేటర్లు,40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలి

## విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** గద్వాల్ నియోజకవర్గం లో బుధవారం బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో గద్వాల్ లోని రాజీవ్ గాంధీ చౌక్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్య సంవత్సరం ప్రారంభం నుంచే అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు ఇటు నిరసన కార్యక్రమానికి గద్వాల్ నియోజకవర్గంలో అఖిలపక్ష పార్టీలు ఈ నిరసన కార్యక్రమానికి మద్దతు పలుకుతూ : గట్టు కేటి దొడ్డి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో విద్య సంవత్సరం ప్రారంభం నుంచే అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని అఖిలపక్ష పార్టీలు డిమాండ్ చేశారు అదేవిధంగా బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కానీ ఉన్నారు కన్వీనర్ వీరన్న మాట్లాడుతూ : గట్టు కేటి దొడ్డి మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత చాలా ఉన్నది అని ఆగ్రహం వ్యక్తం చేశారు రేవంత్ సర్కార్ చర్యలు తీసుకొని ఈ విద్య సంవత్సరం నుంచే అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు ఉపాధ్యాయుల కొరత వల్ల చాలా మంది విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని అని అన్నారు అదే విదంగా కొన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న దగ్గర ఉపాధ్యాయుల కొరత ఇంకా తీవ్రంగా ఉన్నది అని అన్నారు ప్రభుత్వం అవసరమైన ఉపాధ్యాయులను నియమించేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు

# త్వరలో జిల్లా పోలీస్ శాఖలో బదిలీలు..!?

- **ఇద్దరు సీఐలు, 7గురు ఎస్సైల బదిలీలు...?**
- **స్థానిక ఎన్నికల ముందు తమ మార్కు కోసం ప్రజాప్రతినిధుల ఆరాటం...!**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లాలో త్వరలో పోలీస్ శాఖలో బదిలీలు భారీగా జరుగనున్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలకు జూన్ నెలాఖరు లేదా జులైలో నోటిఫికేషన్ వస్తుందని ప్రచారం జరుగుతున్న దృష్ట్యా చట్ట సభల ప్రజాప్రతినిధులు తమకు అనుకులురైనా అధికారులను నియమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. వీళ్లే..చాలా కీలకం తహసీల్దార్, ఎంపిడిఓ, ఎస్సై లు స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకంగా ఉండగా.. లా అండ్ ఆర్డర్ మెయింటేన్ చేసే పోలీస్ అధికారుల పాత్ర మరింత కీలకంగా ఉంటుంది. తొలుత పోలీస్ శాఖ నే ప్రక్షాళన అయితే ముందుగా పోలీస్ శాఖలో బదిలీలు చేపట్టి,అసెంబ్లీ ఎన్నికల ముందు చేపట్టిన తహసీల్దార్ల బదిలీలు చేపట్టానున్నట్టు వినికిడి. జగిత్యాల జిల్లా 3పూర్తి స్థాయి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా నాలుగు మండలాలతో 2 అసెంబ్లీ నియోజకవర్గాలతో విస్తరించి ఉన్నది. ధర్మపురి, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాలు పూర్తి స్థాయిలో ఉండగా కొడిమ్యాల, మల్యాల మండలాలు చొప్పదండి నియోజకవర్గం, మేడిపల్లి, కథలాపూర్ వేములవాడ నియోజకవర్గంలో ఉన్నాయి. జగిత్యాల జిల్లాకు నూతనంగా కేబినెట్ మంత్రి పదవి పొందిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ నుంచి గెలుపొంది అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరగా, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్. కల్వకుంట్ల సంజయ్ బిఆర్ఎస్ పార్టీకి, వేములవాడ, చొప్పదండి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. ఆశావాహుల ముమ్మర యత్నాలు సీఐ,ఎస్సైల బదిలీల నేపథ్యంలో ప్రజాప్రతినిధులు తమకు అనుకులురైన వారికోసం ప్రయత్నలు చేస్తున్నట్లు తెలిసింది. జగిత్యాల టౌన్, జగిత్యాల రూరల్ సీఐ ల బదిలీలు జరిగి కొత్తవారు జాయిన్ కాగ,జిల్లాలో ఇద్దరు సీఐ ల బదిలీలు జరిగే అవకాశాలున్నట్లు తెలిసింది. ఎస్బి, సిసిఎస్ సీఐ లు బదిలీల కోసం ప్రజాప్రతినిధుల వద్ద ఎవరి ప్రయత్నాలు వారు ముమ్మరం చేస్తున్నట్లు విశ్వానియసమాచారం. ఎస్బి కోరుట్ల కోసం, సీసీఎస్ సీఐ వేరే చోటు కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ఎస్సైల బదిలీలు పెద్ద మొత్తంలో జరుగనున్నట్లు జిల్లాలో టాక్ వినిపిస్తోంది. జగిత్యాల రూరల్ ఎస్సై సధాకర్ ను రాయికల్ బదిలీ చేసి, రాయికల్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై సుధీర్ రావు ను జగిత్యాల రూరల్ కు బదిలీ చేయాలని, ఒకవేళ రూరల్ ఎస్సై సధాకర్ రాయికల్ లో సర్దుబాటు కాకపోతే ధర్మపురి నియోజకవర్గంలోని ఒక ఎస్సైని తీసుకురావడానికి ప్రయత్నాలు ముమ్మరంగా నడు-స్తున్నట్లు తెలిసింది. జగిత్యాల టౌన్ లో పనిచేస్తున్న ఒక ఎస్సై పెగడపల్లికీ ట్రై చేస్తున్నట్లు,అయితే సస్పెండ్ అయి మళ్ళీ విధుల్లో జాయిన్ అయినా ఎస్సై పెగడపల్లి స్టేషన్ ఇవ్వాలని కోరుతున్నట్లు, బుగ్గారం ఎస్సై మేడిపల్లి కీ బదిలీ కోసం ఒక నాయకుడి ద్వారా వేములవాడ ఎమ్మెల్యే కాన్సెంట్ తీసుకున్నట్లు తెలిసింది. ఇవే కాకుండా మరి కొంతమంది ఎస్సైలు కోరుట్ల కు బదిలీలు అయ్యే అవకాశాలు లేకపోలేదన్నట్లు టాక్ వినిపిస్తోంది. అలాగే జిల్లాలో ప్రోహిబిషన్ ఎస్సైలకు పోస్టింగులు ఇవ్వాల్సిన అవసరం ఉన్నది. ఎవరెన్ని ప్రయత్నాలు చేసుకుంటున్న జిల్లా మంత్రి కాన్సెంట్ లేకుండా బదిలీలు జరిగే అవకాశాలు లేవనీ పోలీస్ శాఖలో చర్చ జోరుగా నడుస్తోంది.

# జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఆవిష్కరణ

## బ్యాంకర్ల సమీక్ష సమావేశం'



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాన్ని అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాం కుమార్, నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర, ఆర్బీఐ ఎల్డీఓ సాయి తేజ రెడ్డి మరియు జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బ్యాంకింగ్ రంగం చతుర్థ త్రైమాసిక ప్రగతి పై సమీక్ష జరిపారు. మొత్తం బ్యాంకింగ్ వ్యాపారం:₹14,823.17 కోట్లు మొత్తం రుణాలు (అడ్వాన్సులు): ₹8,774.95 కోట్లు క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి (%జణ% రేషియో): 145.08% ప్రాధాన్యతా రంగ రుణాలు: ₹5,684.13 కోట్లు వ్యవసాయ రంగ రుణాలు: ₹4,340.23 కోట్లు బలహీన వర్గాలకు రుణాలు: ₹3,196.57 కోట్లు మహిళా లబ్ధిదారులకు రుణాలు: ₹2,775.81 కోట్లు. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో ముఖ్యమైన విజయాలు: ఏసీపీ (వార్షిక రుణ ప్రణాళిక) ప్రగతి: 75.59% (లక్ష్యం ₹5,835.80 కోట్లు, సాధన ₹4,411.99 కోట్లు) పంట రుణాలు: 95.77% (లక్ష్యం ₹2,484.99 కోట్లు, సాధన ₹2,379.94 కోట్లు) వ్యవసాయ టెర్మ్ లోన్లు: 100.6% సాధన గ్రామీణ మహిళా /స్వశక్తి సంఘాల రుణాలు: 100.13% (లక్ష్యం ₹765.67 కోట్లు, సాధన ₹766.66 కోట్లు) పట్టణ మహిళా /స్వశక్తి సంఘాల రుణాలు: 184.45% (లక్ష్యం ₹74.10 కోట్లు, సాధన ₹136.67 కోట్లు) ముద్రా రుణాల మంజూరు: ₹210.06 కోట్లు PMFME స్కీం ద్వారా మంజూరు: ₹14 కోట్లు అయినట్టు తెలిపారు "2025%-% 26 ఆర్థిక సంవత్సరం జిల్లాకు సంబంధించి"మె-ఎత్తం ప్రాధాన్యతా రంగానికి ₹6,615.55 కోట్లు లక్ష్యంగా ఉంచబడింది. అందులో: వ్యవసాయ రంగానికి: ₹5,243.52 కోట్లు పంట రుణాలకే ప్రత్యేకంగా: ₹2,564.66 కోట్లు ఎంఎస్ఎంఇ రంగానికి: ₹996.28 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు, లక్ష్య సాధనలో బ్యాంకర్లు సహకరించాలని కోరారు. జిల్లాలో వ్యవసాయ, మహిళా అభివృద్ధి, స్వయం సహాయక సమితులు, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి బ్యాంకింగ్ రంగం చేస్తున్న కృషికి అడిషనల్ కలెక్టర్ గారు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ రీజనల్ మేనేజర్ రవీంద్ర కుమార్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, మైనార్టీ శాఖ అధికారి చిత్రు, హార్టికల్చర్ శాఖ అధికారి శ్యామ్ ప్రసాద్, మత్స్య శాఖ అధికారి సురేష్ బాబు, మెప్మా ఏఓ శ్రీనివాస్ మరియు వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు

# మామిడి కొనుగోలు వేగవంతం చేయండి

## టిడిపి నాయకులు



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :**మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందని జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి కృష్ణమ నాయుడు ,జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ అన్నారు. బుధవారం గంగాధర నెల్లూరు మండలం లో ఉన్న జైన్ ఫామ్ ఫ్రెష్ సందర్శించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక స్థానికంగా ఉన్న మామిడి రైతులకు కొనుగోలుకు అవకాశం కల్పించాలని అన్నారు. కూటమీ ప్రభుత్వం కిలోకు నాలుగు రూపాయలు రైతులకు అందిస్తుందని ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతుల నుండి మామిడిని కొనుగోలు చేయాలని అన్నారు. జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాల మేరకు రెండు రోజుల్లో రెండవ కర్మాగారాన్ని క్రషింగ్ తీసుకురావాలని యాజమాన్యాన్ని టిడిపి నేతలు కోరారు. దీంతో రైతులకు సులభంగా కొనుగోలుకు అవకాశం ఉంటుందని తెలిపారు .రైతులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మారెమ్మ అవ్వ జాతర ఉత్సవాలు



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో బుధవారం మారెమ్మ అవ్వ జాతర ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటి నుంచి బోనం తో పొట్టేలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు తీర్చుకున్నారు మారెమ్మ అవ్వ జాతర ఉత్సవాల సందర్భంగా గ్రామంలో వెలిసినటువంటి రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు స్వీట్ షాపులు లేడీస్ కార్నర్స్ చిన్నపిల్లలు ఆడుకునే ఆట బొమ్మలు లాంగ్ జంప్ వంటి షాప్ లు ఏర్పాటు చేయడంతో గ్రామమంతా కలలాడుతూ సందడిగా మారింది.. అదే విదంగా గురువారం రోజు సాయంత్రం సంధ్యారాల పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు....

# కొండాపురం మారెమ్మ అవ్వ ను దర్శించుకున్న డీకే సిగ్న రెడ్డి



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** కేటి దొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో మారెమ్మ అవ్వ జాతర మహోత్సవం సందర్భంగా బుధవారం మారెమ్మ అవ్వ ఆలయంలో బిజెపి గద్వాల్ నియోజకవర్గ ఇంచార్జ్ డీకే సిగ్న రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు అనంతరం కొండాపురం బిజెపి లీడర్ డీకే సిగ్న రెడ్డికి శాలువాతో సత్కరించారు అనంతరం ఆమె మాట్లాడుతూ : గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున బోనాలతో పోటెల్లతో మొక్కలు తీర్చుకుంటున్న వారందరి పైన అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్, బిజెపి సీనియర్ నాయకులు మీర్జాపురం రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీ పద రెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు హనిమి రెడ్డి, మండల నాయకులు ఎర్ర భీం రెడ్డి, వాచ్య నాయక్,కృష్ణ ,నాగిరెడ్డి, హంపి రెడ్డి,మంగ్లీ విరేశ్ మాజీ సర్పంచ్, రాజు తదితరులు ఉన్నారు..